@vaartanews @mvnewstv

మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

తెలుగు దిన పత్రిక

www.mivaartanews.com

TGBIL/25/A0512

శనివారం
21 నవంబర్ 2026

సూర్యపేట, హైదరాబాద్

MANA MI VARTA NEWS

సంపుటి : 02
సంచిక : 134
పేజీలు : 12 వెల : 5/-

వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తాస్పూర్ తెలుగు దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857

PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE

తెలంగాణలో బీజేపీ దూకుడు
మొదలైంది



- 'మా ఆట తెలంగాణలో మొదలుపెడుతున్నాం'
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ప్రజలే బుద్ధి చెబుతారు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుంది
- తెలంగాణతో పాటు మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఓటమి తప్పదు

దిల్లీ

తెలంగాణలో భారతీయ జనతా పార్టీ రాజకీయంగా మరింత దూకుడు పెంచబోతోందని కేంద్ర మంత్రి, బీజేపీ నేత కిషన్‌రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో తమ రాజకీయ ఆట మొదలుపెడుతున్నామని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలు ఆ రెండు పార్టీలను రాజకీయంగా నిలదీయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణతో పాటు కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌లలోనూ కాంగ్రెస్ ఘోర పరాజయం చవిచూడటం ఖాయమని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ పరిస్థితులపై సరైన అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. భారతదేశాన్ని పదేపదే విమర్శించడం ఆయనకు అలవాటుగా - మిగతా 10లో



యుద్ధాల వేళ భారత్ శాంతి సందేశం!

- సాంస్కృతిక బంధాలే ప్రపంచ శాంతికి భరోసా: ప్రధాని మోదీ
- పురానా ఖిలా వేదికగా తొలి ఎన్‌సీఓ నాగరికతల సంభాషణల వేదిక ప్రారంభం
- సభ్య దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాల బలోపేతానికి పిలుపు
- ప్రాచీన గ్రంథాల డిజిటలీకరణకు ఏఐ సాంకేతికత వినియోగించాలని సూచన
- ఉమ్మడి పరిశోధనలు, విశ్వవిద్యాలయాల మధ్య సహకారానికి ప్రతిపాదన
- బౌద్ధ వారసత్వం, సిల్క్ రూట్ ఆధారంగా హెరిటేజ్ సర్క్యూట్ల అభివృద్ధి
- సాంస్కృతిక ఉత్సవాలు, కళాకారుల మార్పిడితో దేశాల మధ్య సాన్నిహిత్యం

తెలంగాణ ఉద్యమంలో చుక్కా రామయ్య సేవలు
మరువలేనివి



- విద్యారంగంలో విశేష కృషి.. సామాజిక మార్పునకు బాటలు
- ఘనంగా పద్మశ్రీ చుక్కా రామయ్య శతజయంతి వేడుకలు
- 'మన చుక్కా రామయ్య వందేళ్ల పండుగ' పుస్తకం ఆవిష్కరణ
- చుక్కా రామయ్య ఎంతో స్వచ్ఛమైన వ్యక్తిత్వం కలిగిన విద్యావేత్త

హైదరాబాద్

ప్రముఖ విద్యావేత్త, పద్మశ్రీ పురస్కార గ్రహీత చుక్కా రామయ్య వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యావేత్తలు, మేధావులు, ఆయన శిష్యులు, రాజకీయ ప్రముఖులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా చుక్కా రామయ్య నివాసానికి చేరుకుని జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. చుక్కా రామయ్య తనదైన బోధనా శైలితో ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారని కొనియాడారు. ఐఐటీ ప్రవేశ పరీక్షలకు శిక్షణ అందిస్తూ విద్యారంగంలో ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో, - మిగతా 10లో

తెలంగాణలో భూముల రీసర్వేపై
కొత్త మార్గదర్శకాలు



- ఆరు దశల్లో భూ సర్వే ప్రక్రియ
- సర్వేకు నాలుగు రోజుల ముందే రైతులకు నోటీసులు
- అభ్యంతరాలు పరిష్కరించాకే తుది గెజిట్ నోటిఫికేషన్

హైదరాబాద్

తెలంగాణలో భూముల రీసర్వే నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. క్షేత్రస్థాయిలో సర్వే సిబ్బంది అనుసరించాల్సిన విధివిధానాలతో కూడిన ఉత్తర్వులను చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) లోకేశ్ కుమార్ విడుదల చేశారు. గ్రామాల వారీగా భూ రికార్డుల పరిశీలన, భూముల కొలతలు, అభ్యంతరాల పరిష్కారం, - మిగతా 10లో



భారత్‌తో వాణిజ్య ఒప్పందాలకు ప్రపంచ దేశాల ఆసక్తి

- మరో 8-9 ద్వైపాక్షిక ఒప్పందాలకు అవకాశం
- భారత్‌లో డిజైన్, పరిశోధన కేంద్రాల ఏర్పాటుపై అమెరికా సంస్థల దృష్టి
- కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్
- తాను ఏ దేశానికి వెళ్లినా భారత్‌తో ఎఫ్‌టీఏ కుదుర్చుకోవాలనే అభ్యర్థనలు వస్తున్నాయి

సొంత ఆదాయమే పంచాయతీల
అభివృద్ధికి కీలకం

- ప్రభుత్వ గ్రాంట్లపై ఆధారపడటం తగ్గించుకోవాలి
- తెలంగాణ పంచాయతీల సొంత ఆదాయంలో 53.6 శాతం స్థానిక పన్నుల వాటా
- ఏపీలో స్థానిక పన్నుల వాటా 60.4 శాతం



హైదరాబాద్

గ్రామ పంచాయతీలు ఆర్థికంగా బలోపేతమై, స్వయం సమృద్ధి సాధించినప్పుడే గ్రామీణ అభివృద్ధి వేగవంతమవుతుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) స్పష్టం చేసింది. ఇందుకోసం స్థానిక సంస్థలకు ఆర్థిక అధికారాలు, నిధులు, పరిపాలనా సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని సూచించింది. గ్రామీణ స్థానిక సంస్థల ఆర్థిక పరిస్థితులు, ఆదాయ వనరులు, నిధుల వినియోగంపై రూపొందించిన నివేదికలో పంచాయతీల పనితీరును విశ్లేషించింది. 2022-23 నుంచి 2024-25 వరకు దేశవ్యాప్తంగా 2.25 లక్షల గ్రామ పంచాయతీల ఆర్థిక గణాంకాలను ఆర్బీఐ పరిశీలించింది. ఇందులో తెలంగాణకు చెందిన 12,994 - మిగతా 10లో

ఎవరి ఆకలి తీరడం లేదో దేశానికి తెలుసు!



- మోదీ వ్యాఖ్యలకు రాహుల్ ఘాటు కౌంటర్.. ప్రభుత్వ ఆర్థిక విధానాలపై విమర్శలు
- పారిశ్రామికవేత్తలపై ప్రధాని వ్యాఖ్యలతో రాజకీయ దుమారం
- విమానాశ్రయాలు, ఓడరేవులు కొందరి చేతుల్లోనే: రాహుల్ ఆరోపణ
- నోట్ల రద్దు, జీఎస్టీతో చిన్న వ్యాపారాలకు నష్టం: కాంగ్రెస్ విమర్శ



సీఈసీ, ఈసీ నియామక చట్టంపై రీకాల్ పిటిషన్ తిరస్కరణ!

- ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనమే విచారిస్తుంది: సీజేఐ సూర్యకాంత్
- ప్రశాంత్ భూషణ్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు నిర్ణయం
- గతంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన ద్విసభ్య ధర్మాసనం
- జస్టిస్ దత్తా, జస్టిస్ శర్మ మధ్య భిన్నాభిప్రాయాలు
- సీఈసీ, ఈసీల ఎంపిక కమిటీ కూర్పుపై న్యాయస్థానంలో విచారణ
- న్యాయమూర్తి పదవీ విరమణ చేసినా విచారణకు అడ్డంకి లేదన్న సీజేఐ

పట్టాలెక్కనున్న తొలి స్వదేశీ బుల్లెట్ ట్రైన్!

- 2027 చివర్లో తొలి సర్వీసుకు సన్నాహాలు.. సూరత్--వాపి మధ్య ప్రారంభం
- 2027 మధ్య నాటికి ట్రాక్ ట్రయల్స్ ప్రారంభించే లక్ష్యం
- గంటకు 280 కి.మీ. వేగంతో ప్రయాణం
- BEML, ICF సంయుక్తంగా దీ28 రైలు తయారీ
- 8 కోచ్‌లు.. ఒకేసారి 557 మంది ప్రయాణించే అవకాశం
- ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలు
- ముంబయి--అహ్మదాబాద్ మధ్య ప్రయాణ సమయం భారీగా తగ్గింపు



సంపాదకీయం

నగదు బదిలీ పథకాలకు
4 లక్షల కోట్లా

నగదు బదిలీ పథకాలపై 2026-27లో రాష్ట్రాలు రూ.4 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నాయి. ఇది స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో 1 శాతంతో సమానం. 2022-23లో ఇది 0.6 శాతంగా ఉంది. అదే సమయంలో రాయితీలపై కూడా రాష్ట్రాలు అధికంగా ఖర్చు చేస్తున్నాయి. ఈశాన్య రాష్ట్రాలు మినహా మిగిలిన రాష్ట్రాల్లో రాయితీలు పెరిగాయి. 2018-19లో రాష్ట్రాల రెవెన్యూ వసూళ్లలో 16% రాయితీలపై ఖర్చు చేసేవారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి వచ్చేసరికి ఇది 21 శాతానికి చేరింది' అని 'పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రిసెర్చ్' వెల్లడించింది. 2026-27కు సంబంధించి రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులపై ఆ సంస్థ వెల్లడించిన నివేదికలో ఈ విషయాలు ఉన్నాయి. అందులోని ముఖ్యాంశాలు ఇవి.. 2022-23లో ఆంధ్రప్రదేశ్ తన మొత్తం రెవెన్యూలో 20% నగదు బదిలీ పథకాలకే వెచ్చించింది. ఈ విషయంలో ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్ కూడా ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ముందున్నాయి. సబ్సిడీలు, నగదు బదిలీ పథకాలపై ఎక్కువ ఖర్చు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లు ముందున్నాయి. నగదు బదిలీ పథకాలను మహిళలు, రైతులు, యువత, దివ్యాంగులకు అమలు చేస్తున్నారు. సామాజిక భద్రత పెన్షన్ల రూపంలోనూ చెల్లిస్తున్నారు. పీఎం కిసాన్ నిధులతో పాటు రైతులకు అదనంగా నిధులు చెల్లిస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. నగదు బదిలీ పథకాలకు ఈ నివేదికలో చెప్పిన మొత్తం కన్నా ఇంకా ఎక్కువే ఖర్చు చేస్తున్నారని ఆ నివేదిక పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ సహా మరికొన్ని రాష్ట్రాలు నగదు బదిలీ పథకాలపై 2026-27లో రెవెన్యూ రాబడిలో 10 శాతానికి మించి ఖర్చు చేయనున్నాయి. దేశంలో 14 రాష్ట్రాలు నగదు బదిలీ పథకంపై ఖర్చు చేస్తున్న మొత్తంలో నాలుగింట మూడొంతులు సామాజిక భద్రత పెన్షన్లకే వెచ్చిస్తున్నాయిఈ ఆర్థిక ఏడాదిలో నగదు బదిలీ పథకాల కోసం రెవెన్యూ వ్యయంలో అత్యధిక వాటా కేటాయించిన రాష్ట్రాల జాబితాలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో నిలిచాయి. తెలంగాణ రెండో స్థానంలో, ఏపీ నాలుగో స్థానంలో ఉంది. రైతులు, పింఛనుదారుల కోసం కలిపి తెలంగాణ ప్రభుత్వం రూ.32,629 కోట్లు కేటాయించగా.. ఏపీ రూ.33,943 కోట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించింది. దేశవ్యాప్తంగా రాష్ట్రాలు ఈ తరహా పథకాల కోసం సుమారు రూ.4 లక్షల కోట్లు కేటాయించాయి. అయితే నగదు బదిలీలపై పెరుగుతున్న వ్యయం ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితిపై భారంగా మారుతోందని 16వ ఆర్థిక సంఘం ఆందోళన వ్యక్తం చేసింది.సంక్షేమ పథకాల కింద ప్రజలకు నేరుగా నగదు బదిలీ చేసే విషయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దేశంలోనే టాప్‌లో ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్రాలు తమ రెవెన్యూ వ్యయంలో నగదు బదిలీ పథకాల కోసం కేటాయించిన నిధుల వాటా ఆధారంగా రూపొందించిన నివేదికలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. 15 శాతం కేటాయింపులతో జార్ఖండ్ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉండగా.. 14 శాతంతో తెలంగాణ, పశ్చిమ బెంగాల్ ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇక 13 శాతం కేటాయింపులతో ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో నిలిచింది.2026-27 బడ్జెట్ అంచనాల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం గుర్తించిన 128 నగదు బదిలీ పథకాల కోసం రూ.32,629 కోట్లు కేటాయించింది. ఈ మొత్తం రాష్ట్ర రెవెన్యూ రాబడుల్లో 14 శాతానికి సమానం. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇదే తరహా పథకాల కోసం రూ.33,943 కోట్లు కేటాయించింది. ఇది ఆ రాష్ట్ర రెవెన్యూ రాబడుల్లో 13 శాతంగా ఉంది. తెలంగాణ కేటాయింపుల్లో రైతుల కోసం రూ.18 వేల కోట్లు.. సామాజిక భద్రతా పింఛన్ల కోసం రూ.14,629 కోట్లు ఉన్నాయి. ఏపీలో సామాజిక భద్రతా పింఛన్లకు రూ.27,343 కోట్లు.. రైతులకు ఆర్థిక సాయం అందించే పథకాల కోసం రూ.6,600 కోట్లు కేటాయించారు.నగదు బదిలీ పథకాల కోసం అత్యధికంగా పశ్చిమ బెంగాల్ రూ.47,542 కోట్లు కేటాయించింది. ఆ తర్వాత కర్ణాటక రూ.40,392 కోట్లు, మహారాష్ట్ర రూ.38,549 కోట్లతో ఉన్నాయి. మధ్యప్రదేశ్ రూ.32,059 కోట్లు, తమిళనాడు రూ.19,036 కోట్లు కేటాయించాయి. రెవెన్యూ వ్యయంలో నగదు బదిలీ పథకాలకు కేటాయించిన వాటా రాష్ట్రాలవారీగా చూస్తే.. జార్ఖండ్ 15 శాతం, తెలంగాణ 14 శాతం, పశ్చిమ బెంగాల్ 14 శాతం, ఆంధ్రప్రదేశ్ 13 శాతం, కర్ణాటక 12 శాతం, మధ్యప్రదేశ్ 10 శాతం, మహారాష్ట్ర 6 శాతంగా ఉన్నాయి.ఈ నగదు బదిలీ పథకాల పరిధిలో మహిళలు, రైతులు, యువతతోపాటు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు అందించే సామాజిక భద్రతా పింఛన్లు ఉన్నాయి. దేశవ్యాప్తంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఈ తరహా పథకాల కోసం రాష్ట్రాలు కలిపి సుమారు రూ.4 లక్షల కోట్లు కేటాయించడం గమనార్హం. ఇది దేశ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో దాదాపు ఒక శాతానికి సమానం. 2022-23లో ఈ పథకాల కేటాయింపులు జీడీపీలో 0.6 శాతంగా ఉండగా.. 2026-27 నాటికి ఒక శాతానికి చేరడం గమనార్హం.మొత్తం కేటాయింపుల్లో దాదాపు 90 శాతం మహిళలకు అందించే ఆర్థిక సాయం, సామాజిక భద్రతా పింఛన్లకే వెళ్తున్నాయి. మహిళలకు ఇచ్చే సాయంలో ఎక్కువ భాగం నెలవారీగా చెల్లించేలా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నారు. రైతులకు ఇచ్చే సాయం, ఇతర పథకాల మొత్తాలను మాత్రం ఏడాదిలో రెండు లేదా మూడు విడతలుగా అందించే విధానాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలు, నగదు బదిలీలపై చేస్తున్న ఖర్చు క్రమంగా పెరుగుతోందని ఈ రిపోర్ట్ వెల్లడించింది. ఈశాన్య రాష్ట్రాల్లో ఎక్కువ భాగాన్ని మినహాయించి చూస్తే.. 2018-19లో రాష్ట్రాల రెవెన్యూ రాబడుల్లో సబ్సిడీలు, నగదు బదిలీల వాటా 16 శాతంగా ఉండేది. 2023-24 నాటికి అది 21 శాతానికి పెరిగింది.ఈ కాలంలో నగదు బదిలీల వ్యయం ఏటా సగటున 24 శాతం వృద్ధి చెందింది. ఇదే సమయంలో సబ్సిడీల ఖర్చు వృద్ధి 12 శాతంగా నమోదైంది. అంటే సబ్సిడీలతో పోలిస్తే నగదు బదిలీలపై ప్రభుత్వాల వ్యయం రెండింతల వేగంతో పెరిగిందని నివేదిక విశ్లేషించింది. నగదు బదిలీ పథకాల ద్వారా ప్రజలకు నేరుగా ఆర్థిక సాయం అందుతున్నప్పటికీ.. వాటి అమలులో కొన్ని సమస్యలు ఉన్నాయని 16వ ఆర్థిక సంఘం అభిప్రాయపడింది. ఈ పథకాల్లో లబ్ధిదారుల సంఖ్య ఎక్కువగా ఉండటం, అర్హత ప్రమాణాలు విస్తృతంగా ఉండటంతో లక్ష్యిత వర్గాలకు మాత్రమే ప్రయోజనం చేరేలా చేయడం కష్టమవుతోందని పేర్కొంది.దీంతో ప్రభుత్వాలపై గణనీయమైన ఆర్థిక భారం పడుతోందని.. అనర్హులకూ ప్రయోజనాలు అందే అవకాశం ఉందని 16వ ఆర్థిక సంఘం అభిప్రాయం వ్యక్తం చేసింది. అందువల్ల లబ్ధిదారుల జాబితాలను హేతుబద్ధీకరించి.. నిజంగా అర్హులైన వారికే పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సిఫారసు చేసింది. ఈ నివేదికలో 128 నగదు బదిలీ పథకాలను మాత్రమే గుర్తించి విశ్లేషించారు. దేశవ్యాప్తంగా అమలు అవుతున్న పథకాలన్నింటినీ ఇది పూర్తిగా పరిగణనలోకి తీసుకోలేదని కూడా స్పష్టం చేసింది. అందువల్ల వాస్తవంగా రాష్ట్రాలు నగదు బదిలీ పథకాలపై చేస్తున్న ఖర్చు నివేదికలో పేర్కొన్న మొత్తాల కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.

25 రోజుల్లో 52 లక్షల పెళ్లిళ్లు



ముంబై : భారత్‌లో పెళ్లిళ్ల సీజన్ వ్యాపార రంగానికి భారీ ఊతం ఇవ్వనుంది. నవంబర్ 21 నుంచి డిసెంబర్ 15 వరకు కేవలం 25 రోజుల వ్యవధిలో దేశవ్యాప్తంగా సుమారు 52 లక్షల వివాహాలు జరగనున్నాయని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (అంఐ) అంచనా వేసింది. ఈ వివాహాల ద్వారా ఏకంగా రూ.7.5 లక్షల కోట్ల వ్యాపారం జరిగే అవకాశం ఉందని వెల్లడించింది. ఆభరణాలు, దుస్తులు, ఆహార పదార్థాలు, రిటైల్, హోటళ్లు, క్యాటరింగ్, రవాణా, ఈవెంట్ మేనేజ్‌మెంట్ వంటి అనేక రంగాల్లో భారీగా వ్యాపార కార్యకలాపాలు పెరగనున్నాయని తెలిపింది.25 రోజుల పాటు కొనసాగే ఈ వివాహాల సీజన్‌లో రోజుకు సగటున రెండు లక్షలకు పైగా పెళ్లిళ్లు జరగనున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా చిన్న వ్యాపారుల నుంచి పెద్ద వ్యాపార సంస్థల వరకు అందరికీ గణనీయమైన ఆదాయం లభించనుంది. ముఖ్యంగా పెళ్లిళ్లకు అవసరమైన వస్తువులు, సేవలకు డిమాండ్ పెరగడంతో మార్కెట్లలో కొనుగోళ్ల సందడి నెలకొననుంది.దేశ రాజధాని ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లోనూ వివాహాల సందడి భారీగా ఉండనుంది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో సుమారు ఐదు లక్షల వివాహాలు జరగవచ్చని అంచనా వేసింది. వీటి ద్వారా దాదాపు రూ.2.5 లక్షల కోట్ల వ్యాపారం జరిగే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ అంచనాలను రూపొందించేందుకు రీసెర్చ్ అండ్ ట్రేడ్ డెవలప్‌మెంట్ సొసైటీ దేశవ్యాప్తంగా అధ్యయనం నిర్వహించింది. ఇందులో భాగంగా 25 రాష్ట్రాలకు చెందిన 300 మందికి పైగా వాణిజ్య నాయకులు, 550 వాణిజ్య సంఘాలతో సంప్రదింపులు జరిపింది. ఆయా ప్రాంతాల్లోని వ్యాపార పరిస్థితులు, వివాహాల సంఖ్య, కొనుగోళ్ల ధోరణులు, సేవలపై ఉండే డిమాండ్‌ను పరిశీలించి ఈ అంచనాలను సిద్ధం చేసింది.వివాహాల సందర్భంగా జరిగే ఖర్చుల్లో బంగారు ఆభరణాలు, విలువైన లోహాలు, దుస్తులు ప్రధాన వాటాను ఆక్రమించనున్నాయి. అంచనాల ప్రకారం మొత్తం రూ.7.5 లక్షల కోట్ల వ్యాపారంలో వస్తువులు, రిటైల్ కొనుగోళ్ల వాటా రూ.4.05 లక్షల కోట్లు. అంటే మొత్తం వ్యాపారంలో 54 శాతం ఈ విభాగం నుంచే రానుంది. ఇక సేవల రంగం ద్వారా రూ.3.45 లక్షల కోట్ల వ్యాపారం జరగనుంది. ఇది మొత్తం వ్యాపారంలో 46 శాతంగా ఉంది. వస్తువుల విభాగంలో అత్యధికంగా ఆభరణాలు, విలువైన లోహాల ద్వారా రూ.1.20 లక్షల కోట్ల వ్యాపారం జరుగుతుందని అంచనా. ఆ తర్వాత దుస్తులు, వస్త్రాల రంగం రూ.90 వేల కోట్ల వ్యాపారంతో రెండో స్థానంలో నిలవనుంది.ఇక బహుమతులు, వివాహాలకు అవసరమైన ఉపకరణాల ద్వారా రూ.37,500 కోట్లు, కిరాణా సరుకులు, ఆహార సరఫరాల ద్వారా మరో రూ.37,500 కోట్ల వ్యాపారం జరిగే అవకాశం ఉంది. ఎలక్ట్రానిక్ వస్తువులు, డ్రై ఫ్రూట్స్, స్వీట్లు, ఫర్నిచర్, గృహోపకరణాల రంగాల్లో ఒక్కొక్కటి రూ.30 వేల కోట్ల చొప్పున వ్యాపారం జరుగుతుందని అంచనా వేసింది.వివాహాలకు సంబంధించిన సేవల రంగంలోనూ భారీగా ఆదాయం సమకూరనుంది. ముఖ్యంగా క్యాటరింగ్ రంగం రూ.75 వేల కోట్ల వ్యాపారంతో ముందంజలో ఉండనుంది. వివాహ వేదికలు, బాంక్వెట్ హాళ్లు, హోటళ్ల ద్వారా రూ.60 వేల కోట్ల వ్యాపారం జరుగుతుందని అంచనా. ఈవెంట్ మేనేజ్‌మెంట్, వెడ్డింగ్ ప్లానింగ్ సేవల ద్వారా రూ.37,500 కోట్లు, పూల అలంకరణ, వివాహ డెకరేషన్ ద్వారా మరో రూ.37,500 కోట్ల ఆదాయం రావచ్చని పేర్కొంది. అలాగే ప్రయాణం, రవాణా సేవల ద్వారా రూ.30 వేల కోట్లు, సంగీతం, వినోద కార్యక్రమాల ద్వారా మరో రూ.30 వేల కోట్ల వ్యాపారం జరగనుంది. ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ సేవలు రూ.22,500 కోట్లు, బ్యూటీ సర్వీసులు మరో రూ.22,500 కోట్ల ఆదాయాన్ని ఆర్జించవచ్చని అంచనా వేసింది.వివాహాల సీజన్ వ్యాపారాన్ని పెంచడమే కాకుండా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కూడా కల్పించనుంది. ఈ 25 రోజుల వ్యవధిలో దేశవ్యాప్తంగా సుమారు 1.25 కోట్ల తాత్కాలిక, సీజనల్, పార్ట్‌టైమ్ ఉద్యోగ అవకాశాలు ఏర్పడవచ్చని అంచనా వేసింది. క్యాటరింగ్, డెకరేషన్, ఫోటోగ్రఫీ, హోటల్ నిర్వహణ, రవాణా, ఈవెంట్ మేనేజ్‌మెంట్, బ్యూటీ సర్వీసులు వంటి రంగాల్లో పెద్ద సంఖ్యలో కార్మికులు, సిబ్బంది అవసరం ఏర్పడనుంది. వంటవాళ్లు, సర్వర్లు, డ్రైవర్లు, అలంకరణ నిపుణులు, ఫోటోగ్రాఫర్లు, మేకప్ ఆర్టిస్టులు, ఈవెంట్ నిర్వాహకులకు ఈ సీజన్‌లో మంచి అవకాశాలు లభించనున్నాయి. వివాహాల సీజన్ నేపథ్యంలో ఢిల్లీలోని ప్రధాన వాణిజ్య మార్కెట్లలో వ్యాపార కార్యకలాపాలు మరింత ఊపందుకోనున్నాయి. చాందినీ చౌక్, సదర్ బజార్, కరోల్ బాగ్, లజపత్ నగర్, గాంధీ నగర్, ఖారీ బౌలీ వంటి మార్కెట్లలో కొనుగోళ్లు పెరుగుతాయని వ్యాపార సంఘం అంచనా వేస్తోంది. ఈ మార్కెట్లకు ఢిల్లీతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో కొనుగోలుదారులు వస్తుంటారు. పెళ్లిళ్లకు అవసరమైన దుస్తులు, ఆభరణాలు, అలంకరణ వస్తువులు, బహుమతులు, ఆహార పదార్థాల కొనుగోళ్లతో హోల్‌సేల్, రిటైల్ వ్యాపారాలకు మంచి గిరాకీ ఏర్పడనుంది.భారత్‌లో వివాహాల నిర్వహణకు చేసే ఖర్చుల్లోనూ భారీ వ్యత్యాసాలు కనిపిస్తున్నాయని తెలిపింది. సాధారణంగా నిర్వహించే పెళ్లిళ్లకు సుమారు రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చవుతుండగా, అత్యంత విలాసవంతమైన వివాహాలకు రూ.4 కోట్ల నుంచి రూ.5 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు చేస్తున్నారని పేర్కొంది. వివాహాల నిర్వహణలో ఈ స్థాయి వ్యయాలు ఉండటం వల్ల పెద్ద సంస్థలతో పాటు చిన్న వ్యాపారులు, స్థానిక తయారీదారులు, చేతివృత్తులవారు, సేవా ప్రదాతలకు కూడా ఆదాయం సమకూరుతుందని వివరించింది.దేశంలో వివాహాలకు సంబంధించిన వ్యాపారం ప్రతి ఏడాది గణనీయంగా పెరుగుతున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. 2022లో దేశవ్యాప్తంగా సుమారు 32 లక్షల వివాహాలు జరగగా, వాటి ద్వారా రూ.3.75 లక్షల కోట్ల వ్యాపారం నమోదైంది. 2023లో వివాహాల సంఖ్య 38 లక్షలకు పెరగడంతో వ్యాపారం రూ.4.74 లక్షల కోట్లకు చేరింది. 2024లో సుమారు 48 లక్షల వివాహాల ద్వారా రూ.5.90 లక్షల కోట్ల వ్యాపారం జరిగినట్లు అంచనా వేసింది. 2025లో సుమారు 46 లక్షల వివాహాలు జరగ్గా, వివాహ సంబంధిత వ్యాపారం రూ.6.50 లక్షల కోట్లకు చేరినట్లు సంస్థ వెల్లడించింది. తాజాగా 2026 నవంబర్ 21 నుంచి డిసెంబర్ 15 మధ్య జరిగే వివాహాల ద్వారా రూ.7.5 లక్షల కోట్ల వ్యాపారం జరుగుతుందని అంచనా వేయడం ఈ రంగం విస్తృతిని తెలియజేస్తోంది.వివాహాలు కేవలం కుటుంబ వేడుకలు మాత్రమే కాదని, దేశ ఆర్థిక కార్యకలాపాలకు కూడా కీలకంగా మారుతున్నాయని సెక్రటరీ జనరల్ ప్రవీణ్ ఖండేల్వాల్ తెలిపారు. వ్యాపారులు, తయారీదారులు, చేతివృత్తులవారు, చిన్న వ్యాపార సంస్థలు, సేవా ప్రదాతలను ఒకే గొలుసులో అనుసంధానిస్తూ వివాహాలు పెద్ద ఎత్తున ఆర్థిక కార్యకలాపాలను సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు. వివాహాల సందర్భంగా చేసే ఖర్చులు దేశీయ తయారీ రంగానికి, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు మద్దతుగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. అందువల్ల వినియోగదారులు విదేశీ ఉత్పత్తుల కంటే భారతదేశంలో తయారైన వస్తువులకు, స్థానిక వ్యాపారులకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది.మారుతున్న కాలానికి అనుగుణంగా వివాహాల నిర్వహణలోనూ సాంకేతికత వినియోగం పెరుగుతోందని పేర్కొంది. డిజిటల్ ఆహ్వాన పత్రికలు, ఆన్‌లైన్ చెల్లింపులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత వివాహ ప్రణాళికలు, వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా రూపొందించే బహుమతులు, ఆన్‌లైన్ వెడ్డింగ్ సేవలు కొత్త వ్యాపార అవకాశాలను సృష్టిస్తున్నాయని తెలిపింది.మొత్తంగా చూస్తే, నవంబర్ 21 నుంచి డిసెంబర్ 15 వరకు జరగనున్న వివాహాల సీజన్ దేశంలోని వ్యాపార, వాణిజ్య రంగాలకు కీలకంగా మారనుంది. ఆభరణాల దుకాణాల నుంచి హోటళ్ల వరకు, దుస్తుల వ్యాపారుల నుంచి ఈవెంట్ నిర్వాహకుల వరకు అనేక రంగాలకు ఈ సీజన్ భారీ ఆదాయాన్ని అందించే అవకాశం ఉంది. 52 లక్షల వివాహాలు, రూ.7.5 లక్షల కోట్ల అంచనా వ్యాపారం, 1.25 కోట్ల ఉపాధి అవకాశాలతో భారత వివాహ రంగం మరోసారి దేశ ఆర్థిక వ్యవస్థలో తన ప్రాధాన్యతను చాటుకోనుంది.

స్టాండ్ విత్ జెన్సెన్‌కు భారీగా మద్దతు



న్యూయార్క్ : ఎన్విడియా సీఈఓగా జెన్సెన్ హువాంగ్‌ను తిరిగి నియమించాలంటూ సాగుతున్న ప్రచారానికి టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ మద్దతు తెలిపారు. 33 ఏళ్ల క్రితం తాను సహ వ్యవస్థాపకుడిగా మొదలైన సంస్థకు హువాంగ్ రాజీనామా చేసిన 2 రోజుల తర్వాత, ఆయనను తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ మద్దతు తెలిపింది. ఈ పిటిషన్‌పై తాను కూడా సంతకం చేస్తున్నట్లు మస్క్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. 'స్టాండ్ విత్ జెన్సెన్' అనే వాలంటీర్ల వెబ్‌సైట్ ద్వారా ఎన్విడియా బోర్డుకు రాసిన బహిరంగ లేఖపై ఇప్పటివరకు 43,000 మందికి పైగా సంతకాలు చేయడం విశేషం. ప్రతి 30 సెకన్లకు అప్‌డేట్ అయ్యే ఈ సైట్ వివరాల ప్రకారం, సంతకం చేసిన వారిలో 2,980 మంది ప్రస్తుత ఎన్విడియా ఉద్యోగులు, 454 మంది మాజీ ఉద్యోగులు, 24,097 మంది వాటాదారులు, 15,517 మంది ఇతర మద్దతుదారులు ఉన్నారు. అయితే ఈ ప్రచారానికి ఎన్విడియా గానీ, హువాంగ్ గానీ మద్దతు ఇవ్వలేదని, సంతకం చేసిన వారి హోదాలు సెల్ఫ్ అటెస్టెడ్ మాత్రమేనని నిర్వాహకులు తెలిపారు.ఎలాంటి సరైన విచారణ ప్రక్రియ లేకుండానే హువాంగ్‌ను తొలగించారని, వివాదంలో ఉన్న మహిళ గూఢచారి అనడానికి బోర్డు ఎలాంటి ఆధారాలు చూపలేదని ఈ లేఖలో పేర్కొన్నారు. కేవలం అనుమానాలు లేదా పరిచయాల ఆధారంగా జెన్సెన్ నాయకత్వం నుంచి తొలగించడం సరికాదని పేర్కొంటూ, స్వతంత్ర దర్యాప్తు పూర్తయ్యే వరకు ఆయనను తిరిగి ఎన్విడియా సీఈఓగా నియమించాలని లేదా ఆయన లేకపోవడం సంస్థకు ఎలా మేలు చేస్తుందో పూర్తి వివరాలతో వివరించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రచారంలో మస్క్‌తో పాటు ఎపిక్ గేమ్స్ సీఈఓ టిమ్ స్వీనీ, వై కాంబినేటర్‌కు చెందిన గ్యారీ టాన్, రెప్లిట్ సీఈఓ అమ్జాద్ మసాద్, కోహెరేకు చెందిన ఐడాన్ గోమెజ్, పెట్టుబడిదారుడు గావిన్ బేకర్, బైనాన్స్ సహ వ్యవస్థాపకురాలు యి హి వంటి టెక్ ప్రముఖులు సైతం సంతకాలు చేశారు.మరోవైపు ఎన్విడియా ఉద్యోగులు సైతం హువాంగ్‌కు మద్దతుగా నిలుస్తున్నారు. సీనియర్ ఇంజనీర్ ఎర్విన్ కూమన్స్ స్పందించారు. హువాంగ్ వ్యక్తిగత జీవితంతో తమకు సంబంధం లేదని, నిబంధనల ఉల్లంఘన జరిగితే మాత్రమే చర్యలు తీసుకోవాల్సిందే కానీ ఆయనకు న్యాయ విచారణ అవకాశం ఇవ్వాలని కోరారు. తప్పులు చేసిన వారిని ఉద్యోగం నుండి తొలగించకుండా నేర్చుకునే అవకాశం ఇవ్వాలని జెన్సెన్ ఎప్పుడూ చెప్పేవారని, ఇప్పుడు ఆయనకు అదేవిధంగా మర్యాద ఇవ్వాలని సొల్యూషన్స్ ఆర్కిటెక్ట్ ఎలియాస్ సేయుమ్ అభిప్రాయపడ్డారు. కాగా, హువాంగ్ పట్ల వ్యతిరేకత లేదా ఎగతాళి చేసే వ్యాఖ్యలున్న సంతకాలను నిర్వాహకులు తిరస్కరిస్తున్నారు. సంస్థ అంతర్గత సలహా వేదికపై కూడా 1,600 మందికి పైగా ఉద్యోగులు హువాంగ్ రీఎంట్రీకి మద్దతుగా కామెంట్లు పెట్టారని, ఆయన ఎగ్జిట్ అవ్వడాన్ని సమర్థిస్తూ ఒక్క పోస్ట్ కూడా కనిపించలేదని వైర్డ్ రిపోర్ట్ పేర్కొంది.చైనా కోసం గూఢచర్యం చేస్తోందని అమెరికా నిఘా సంస్థలు అనుమానిస్తున్న మెగాస్పీడ్ ఎగ్జిక్యూటివ్ ఆలిస్ హువాంగ్‌తో మాజీ సీఈవో జెన్సెన్‌కు సంబంధం ఉన్నట్లు వార్తలు వచ్చాయి. దీనిపై నవంబర్ 8న ఉద్యోగులకు పంపిన మెమోలో తాను తన భార్యకు నమ్మకద్రోహం చేశానని హువాంగ్ అంగీకరించారు. ఆ తర్వాత నేరుగా ఆయనకు రిపోర్ట్ చేసే ఎన్విడియా హెల్త్‌కేర్ వైస్ ప్రెసిడెంట్ కింబర్లీ పావెల్‌తో పాటు మరో ఉద్యోగినితో కూడా ఆయనకు వివాహేతర సంబంధాలు ఉన్నట్లు ప్రచారం చేయడంతో నవంబర్ 12న హువాంగ్ ఎన్విడియా ప్రెసిడెంట్, సీఈఓ, బోర్డు మెంబర్ పదవులకు తక్షణమే రాజీనామా చేశారు.

జేఎస్ పిఎస్ ప్రభుత్వ హోమియో కళాశాలలో
హెచ్ఐవీ విభాగాన్ని సందర్శించిన సీసీఆర్‌హెచ్ డైరెక్టర్ జనరల్

- బయో సేఫ్టీ ల్యాబ్ పనుల పురోగతిపై సమీక్ష.. ల్యాబ్, విభాగం నిర్వహణపై సంతృప్తి

రామంతపూర్, నవంబర్ 20 (మన మీ వార్త):

కేంద్ర హోమియోపతి పరిశోధనా మండలి (సీసీఆర్‌హెచ్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుభాష్ కౌశిక్ రామంతపూర్ లోని జే ఎస్ పి ఎస్ ప్రభుత్వ హోమియోపతి వైద్య కళాశాలలో నిర్వహిస్తున్న హెచ్ఐవీ విభాగాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విభాగంలో కొనసాగుతున్న బయో సేఫ్టీ ప్రయోగశాల పనుల పురోగతిని పరిశీలించి, సమీక్షించారు.

ప్రయోగశాలలో చేపడుతున్న పనులు, హెచ్ఐవీ విభాగం నిర్వహణ, పరిశోధనలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన ఆయన, ల్యాబ్ పనితీరు, విభాగం నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. బయో సేఫ్టీ ప్రయోగశాల అభివృద్ధి పనులు, పరిశోధనలకు





అవసరమైన సదుపాయాల కల్పనపై వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్శన కార్యక్రమంలో సీసీఆర్‌హెచ్ ఢిల్లీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దేబదత్త, సీసీఆర్‌హెచ్ ఇన్‌చార్జ్ డాక్టర్ హిమబిందు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లింగరాజు, హెచ్ఐవీ ప్రయోగశాల నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ దాసరి పార్థసారథి పాల్గొన్నారు.

భరత్ నగర్ భజరంగ్ వ్యాయామశాల ఆధునీకరణకు
రూ.90 లక్షలు.. భూమిపూజతో పనులు ప్రారంభం

- ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో అభివృద్ధి పనులకు శ్రీకారం.. సీఎం రేవంత్ రెడ్డికి, పరమేశ్వర్ రెడ్డికి కమిటీ కృతజ్ఞతలు

రామంతాపూర్, నవంబర్ 20 (మన మీ వార్త):

ఉప్పల్ నియోజకవర్గం రామంతాపూర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్ భజరంగ్ వ్యాయామశాల ఆధునీకరణ, అభివృద్ధి పనులకు రూ.90 లక్షల నిధులతో శ్రీకారం చుట్టారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో మంజూరైన నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భజరంగ్ వ్యాయామశాల కమిటీ సభ్యులు భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.వ్యాయామశాలను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి క్రీడాకారులకు, యువతకు మరింత మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులు





చేపడుతున్నారు. ఈ సందర్భంగా భజరంగ్ వ్యాయామశాల కమిటీ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది రాజు సందీప్ కుమార్, వెంకట్ రెడ్డి నగర్ అధ్యక్షుడు రాజిరెడ్డి, తాఫీక్, రఫీక్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, సురేష్, సత్యనారాయణ, గరిక సుధాకర్, శ్రీధర్, బుల్లెట్ అశోక్, బాబురావు, సచిన్, జంగయ్య, జి. భాస్కర్, విజయ్, అశోక్, రాజకుమార్, రాంరాజ్, కిరణ్, సంతూ, సాయి, చింటూ, విశాల్, నర్సింహా, విజ్జు, కిషోర్, సంజయ్, నగేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.భజరంగ్ వ్యాయామశాల కమిటీ సభ్యులు బుర్ర నర్సింహ, అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రసాద్, దయాకర్ రెడ్డి, రమేష్, అభిలాష్, శ్రీనివాస్, రవి, విజయ్ కుమార్, లకన్, మధు తదితరులు పాల్గొన్నారు.

వెంకట్ రెడ్డి నగర్‌లో 854 మందికి చేయూత పింఛన్ పత్రాల పంపిణీ

- అర్హులైన దివ్యాంగులు, వితంతువులకు కొత్త పింఛన్లు.. ఈ నెల 26న లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ

వెంకట్ రెడ్డి నగర్, నవంబర్ 20 (మన మీ వార్త):

ఉప్పల్ నియోజకవర్గంలోని వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌లో 854 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్ పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో అర్హులైన దివ్యాంగులు, వితంతువులకు కొత్త పింఛన్లు మంజూరు కావడం పట్ల కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు వెంకట్ రెడ్డి నగర్ కాలనీ బస్‌స్టాప్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకారపు అరుణ్ పటేల్ లబ్ధిదారులకు చేయూత పింఛన్ పత్రాలను అందజేశారు.





ఈ నెల 26వ తేదీన లబ్ధిదారులందరి ఖాతాల్లో పింఛన్ నగదు జమ అవుతుందని ఆయన తెలిపారు. ఇంకా అర్హులైన వారికి పింఛన్లు అందకపోతే, వారికి పింఛన్లు మంజూరు చేయించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నామ్ రాజ్ రెడ్డి, బాలయ్య, అరుణ్, సాయి, నరేష్, రఘు, భాను, మట్ట అంజయ్య, పాషా, నవీన్, చోటా లక్ష్మి, విజయ, ధనలక్ష్మి, పావని, సునీత, అనిత, శోభ, కిరణ్, మైయాకమ్మ, రాధిక తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమానికి హాజరైన కాలనీ వాసులు, పింఛన్ లబ్ధిదారులు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఆకారపు అరుణ్ పటేల్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఉప్పల్ భగాయత్‌లో తొలి రోజు
ఘనంగా లక్ష దీపోత్సవం ప్రారంభోత్సవ వేడుకలు

- శ్రీ సిద్ధి బుద్ధి వినాయక స్వామి కల్యాణోత్సవం, రుద్రాభిషేకం.. పదకొండు రకాల హారతులతో భక్తిమయంగా ఆధ్యాత్మిక వేడుకలు

ఉప్పల్, నవంబర్ 20 (మన మీ వార్త):



ఉప్పల్ బగాయత్‌లోని కమిటీ హాల్ ప్రాంగణంలో అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లక్ష దీపోత్సవం తొలి రోజు కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి. దీపాల వెలుగులు, వేద మంత్రోచ్ఛారణలు, భక్తుల సందడి మధ్య ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది.లక్ష దీపోత్సవం ప్రారంభ సందర్భంగా శ్రీ సిద్ధి బుద్ధి వినాయక స్వామి వారి కల్యాణోత్సవాన్ని





భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం జరిపి, ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం పదకొండు రకాల హారతులతో స్వామివారిని భక్తులు దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు. తొలి రోజు వేడుకలు అంగరంగ వైభవంగా ముగిశాయి.ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ సిద్ధి బుద్ధి వినాయక స్వామి వారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమానికి విచ్చేసి పూజల్లో పాల్గొన్న భక్తులందరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.మతపరమైన భక్తి, ఆధ్యాత్మిక చైతన్యం, సంప్రదాయాల పరిరక్షణకు లక్ష దీపోత్సవం వేదికగా నిలుస్తుండగా, రానున్న రోజుల్లోనూ ఉత్సవ కార్యక్రమాలు భక్తుల భాగస్వామ్యంతో కొనసాగనున్నాయి.

ముత్యంపల్లిలో ఇందిరమ్మ
కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

- 18 నుంచి 59 ఏళ్ల వయస్సు గల రేషన్ కార్డుదారులకు అర్హత: ఎంపీడీవో సత్యనారాయణ సింగ్

కాసిపేట, నవంబర్ 20:(మన మీ వార్త మండల ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని శుక్రవారం కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ చహకటి సుగుణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ ముఖ్యంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగి, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పథకానికి అర్హులని తెలిపారు. అర్హులైన గ్రామస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ షేక్ సర్దార్ అలీ, సీనియర్ సహాయకులు లక్ష్మీనారాయణ, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

యాసంగిలో ఆరుతడి పంటల సాగుపై గ్రామసభలో చర్చ

- నీటి ఎద్దడిని అధిగమించేలా రైతులకు అవగాహన



కాసిపేట, నవంబర్ 20:(మన మీ వార్త మండల ప్రతినిధి)

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో యాసంగి సీజన్‌లో ఆరుతడి పంటలు సాగు చేయాలని మల్కేపల్లి గ్రామసభలో రైతులకు సూచించారు. శుక్రవారం మల్కేపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ కొట్నాక రఘుపతి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా యాసంగిలో సాగు చేయాల్సిన ఆరుతడి పంటలు, నీటి లభ్యత, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి ఎద్దడి పరిస్థితులను ఎదుర్కొనే మార్గాలపై చర్చించారు. రైతులు నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో ఉపసర్పంచ్ జంజిరాల సందీప్, మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్, నీటిపారుదల శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ శంకర్, మాజీ ఎంపీటీసీ మడావి భీంరావు, పంచాయతీ కార్యదర్శి జగదీష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాళ్లవాగు కాలువ మరమ్మతు పనుల పరిశీలన

- సాగునీటి ఇబ్బందులు కలగకుండా చర్యలు



కాసిపేట, నవంబర్ 20:(మన మీ వార్త మండల ప్రతినిధి)

మల్కేపల్లి గ్రామంలోని రాళ్లవాగు చెరువు కుడి కాలువకు సంబంధించిన మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. కాలువలో పేరుకుపోయిన మట్టి, పిచ్చిమొక్కల తొలగింపుతో పాటు రహదారి మరమ్మతు పనులు చేపడుతున్నారు. ఈ పనులను నీటిపారుదల శాఖ సాంకేతిక సహాయకుడు దాసరి శంకర్ శుక్రవారం పరిశీలించి, సంబంధిత సూచనలు చేశారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా కాలువను శుభ్రంగా ఉంచేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొట్నాక రఘుపతి, ఉపసర్పంచ్ జంజిరాల సందీప్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు, కలాలు పంపిణీ

- చదువుతోనే ఉన్నత స్థానాలకు ఎదిగే అవకాశం: కొమ్ముల బాపు



కాసిపేట, నవంబర్ 20:(మన మీ వార్త మండల ప్రతినిధి)

ఆదివాసీ నాయక పోడు సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు జన్మదినం సందర్భంగా శుక్రవారం దేవాపూర్ పంచాయతీ పరిధిలోని పెద్దాపూర్ దిశా ఆదర్శ పాఠశాల, పెద్దగూడ గిరిజన ప్రాథమిక పాఠశాల, నాయకపూగూడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, కలాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాల పేదరికాన్ని దూరం చేసి, ఒక్క తరం విద్యావంతులైతే ఉన్నత స్థానాలకు చేరుకునే శక్తి చదువుకే ఉందన్నారు. తల్లిదండ్రులు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తమ పిల్లలను పాఠశాలలకు పంపించి విద్యను అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రెండో వార్డు సభ్యుడు ఎనగందుల సతీష్, ఉపాధ్యాయులు రమేష్, పెంద్రం చందు, ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య, వెడ్మ బాపు రావ్ , కొమ్ముల రజిత, గ్రామ పటేల్ ఆత్రం బుజ్జిరావు, కొమ్ముల సంజీవ్, సంద్ర సాయి, పెద్దల వెంకటేష్, అలిపిరెడ్డి లత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దీపక్ జాన్ కొక్కడన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ కాంగ్రెస్ నాయకుడు ఇర్షాద్ ఖాన్(ఉప్పల్ ఖాన్)

- క్రైస్తవ మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతి కోసం చేస్తున్న సేవలు మరింత విజయవంతం కావాలని ఆకాంక్ష

ఉప్పల్, నవంబర్ 20 (మన మీ వార్త):





తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కొక్కడన్‌కు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దీపక్ జాన్ కొక్కడన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.దీపక్ జాన్ కొక్కడన్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, దీర్ఘాయుష్షుతో జీవించాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఇర్షాద్ ఖాన్ ఆకాంక్షించారు.క్రైస్తవ మైనారిటీ సోదరుల సంక్షేమం, అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన, సామాజిక అభ్యున్నతి కోసం దీపక్ జాన్ కొక్కడన్ చేస్తున్న సేవలు మరింత విజయవంతం కావాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాలు కలగాలని ఆయన మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

తహసీల్దార్ కార్యాలయ అటెండర్ గుండెపోటుతో మృతి

ఖానాపురం, నవంబర్ 20(మీవార్త ప్రతినిధి) :



ఖానాపురం మండల కేంద్రానికి చెందిన మంద సారయ్య (60) శుక్రవారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన నర్సంపేట తహసీల్దార్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సారయ్య మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మృతుడికి భార్యతో పాటు ముగ్గురు కుమారులు ఉన్నారు.
విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ ,పలువురు గ్రామస్థులు ,వివిద పార్టీల నాయకులు మృతదేహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.
గ్రామంలో దసరా పండుగ సందర్భంగా పొట్టేలును బలి ఇచ్చే ఆచారంలో ముందుండే వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు. సారయ్య మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

నిధుల విడుదలలో రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలి : ఎమ్మెల్యే ధన్‌పాల్



(మన మీ వార్త) : నవంబర్ 20, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

నియోజకవర్గంలో అభివృద్ధి కోసం నిధులు విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ కోరారు. నగరంలోని 42వ డివిజన్‌లో ఉన్న చంద్రశేఖర్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు.

స్పెషల్ ఫండ్ విడుదల చేస్తే..

ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్పెషల్ ఫండ్ విడుదల చేస్తే మరింత అభివృద్ధి జరిగే అవకాశం ఉందన్నారు. రాజకీయాలను పక్కన పెట్టి అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలన్నారు. తన అంతిమ లక్ష్యం కూడా అదే అని స్పష్టం చేశారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించాలని, స్పెషల్ ఫండ్ విడుదల చేసేలా చూడాలన్నారు. ఇప్పటికే తాను అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, కార్పొరేటర్లు బెల్లాల్ శశాంక్, పసునూరి రాము, మఠం పవన్ బీజేపీ మండల అధ్యక్షుడు ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

కాళ్ళకల్ గ్రామంలోనే మొదట క్షవురశాల స్థాపించిన ప్రముఖుడు బంటు రాందాస్ కుమారుడు బంటు జంగయ్య అనారోగ్యంతో అకాల మరణం.

మనోహరాబాద్ నవంబర్ 20 మన మీ వార్త ప్రతినిధి.



మండలంలోని కాళ్ళకల్ గ్రామంలో బంటు రాందాస్ కాళ్ళకల్ గ్రామంలో కూకుంట్ల మల్లేష్ గుప్తా ఇంటి పక్కన బంటు రాందాస్ మొట్టమొదట ప్రారంభించిన బంటు రాందాస్ గ్రామంలో క్షవరాలు ప్రసిద్ధిగాంచిన వ్యక్తిగా గ్రామంలో పేరు సంపాదించారు. ఆయన అడుగుజాడల్లో తన కుమారుడు కులవృత్తి చేసుకుంటు ఉండేవారు.గత మూడు సంవత్సరాలుగా కిడ్నీ ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుచుండగా గత మూడు రోజుల క్రితం అవస్థ ఎక్కువ కావడంతో ముషీరాబాద్ లో గాంధీ హాస్పటల్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతు నిన్నటి రోజు ఉదయం ముషీరాబాద్ గాంధీ హాస్పిటల్ లో మరణించాడని కుటుంబీకులు తెలిపారు.ఆయనకు ఒక కుమారుడు నాగరాజు,ఇద్దరు కుమార్తెలు రేణుక, రాజేశ్వరి,అందరి వివాహాలు అయ్యాయి ఇంటిలో పెద్ద దిక్కును కోల్పోయిన వారి కుటుంబీకులు ఏడవడంతో గ్రామస్తులు వారిని ఓదార్చారు.ఆయన గత 55 సంవత్సరాలుగా కులవృత్తి చేస్తు జీవనం సాగించాడు ఆయనను కోల్పోవడం చాలా బాధాకరమని తోటి మిత్రులు గ్రామస్తులు మనోవేదనతో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

జేఈఈ విద్యార్థులకు సర్టిఫికెట్ల జారీలో జాప్యం లేకుండా చూడాలి





- విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తహసీల్దార్‌కు బీజేపీ నాయకుల విజ్ఞప్తి

ఉప్పల్, నవంబర్ 20 (మన మీ వార్త):

జేఈఈ ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఓబీసీ, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను సకాలంలో జారీ చేయాలని బీజేపీ నాయకులు అధికారులను కోరారు. విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం ఆందోళన చెందకుండా, వారి భవిష్యత్తుకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బీజేపీ మాజీ అధ్యక్షుడు రెడ్డిగారి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఉప్పల్ మండల తహసీల్దార్ ఫుల్ సింగ్ చౌహాన్‌ను కలిసి విద్యార్థుల సమస్యలను వివరించారు. జేఈఈ ప్రవేశ పరీక్షలకు అవసరమైన ఓబీసీ, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియలో అలసత్వం లేకుండా, అర్హులైన విద్యార్థులకు సత్వరమే సర్టిఫికెట్లు అందించాలని కోరారు.వారి విజ్ఞప్తిపై తక్షణమే స్పందించిన తహసీల్దార్ ఫుల్ సింగ్ చౌహాన్, ఆర్ఐలు అశ్విని, రాఘవ్, వీఆర్వో అలివేలుకు తగిన ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్, బీజేపీ సీనియర్ నాయకుడు రావుల బాలకృష్ణ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి వర్ధల రాజేందర్ గౌడ్, జన్నీ వెంకటేష్ కురుమ, యువ మోర్చా నాయకులు రావుల అఖిల్ గౌడ్, ఈదులకంటి నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వారసత్వ ఉద్యోగాలను వెంటనే కొనసాగించాలి

- ఓరియంట్ సిమెంట్ యాజమాన్యానికి కార్మిక సంఘం హెచ్చరిక.. లేకుంటే ఆందోళనలు

కాసిపేట, నవంబర్ 20:(మన మీ వార్త మండల ప్రతినిధి)



ఓరియంట్ సిమెంట్ కంపెనీలో గతంలో కొనసాగించిన వారసత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియను యాజమాన్యం తక్షణమే పునరుద్ధరించాలని లోకల్ ఓరియంట్ సిమెంట్ ఎంప్లాయ్‌మెంట్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.
1979లో ఓరియంట్ సిమెంట్ కంపెనీ నిర్మాణ సమయంలో స్థానిక గిరిజనులు, భూనిర్వాసితులు తమ భూములను త్యాగం చేయడంతో వారికి పర్మనెంట్, లోడింగ్ ఉద్యోగాలు కల్పించారని యూనియన్ నాయకులు తెలిపారు. అప్పటి నుంచి తరతరాలుగా కార్మిక కుటుంబాలకు వారసత్వ ఉద్యోగాలు కల్పించే ప్రక్రియ కొనసాగిందన్నారు. అయితే అదానీ గ్రూప్ కంపెనీని కొనుగోలు చేసిన అనంతరం గత రెండేళ్లుగా వారసత్వ ఉద్యోగాల నియామకాలను నిలిపివేయడంతో స్థానిక కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కుదిరిన ఒప్పందాల ప్రకారం అర్హులైన కార్మికుల వారసులకు ఎలాంటి షరతులు లేకుండా ఉద్యోగాలు కల్పించాలని, స్థానిక గిరిజనులు, భూనిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం వెంటనే స్పందించి వారసత్వ ఉద్యోగాల ప్రక్రియను పునఃప్రారంభించాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు ఆడ జంగు, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు తిరుపతిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మడావి అనంతరావు, కాంగ్రెస్ కాసిపేట మండల అధ్యక్షుడు పన్నాల మహేష్, యూనియన్ ఉపాధ్యక్షుడు ఆత్రం జంగు, నాయకులు కళావేనా శ్రవణ్, అట్టేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు శుభవార్త! బాలాజీనగర్‌లో 42 రోజులు నిత్య అన్నదానం!

- స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో మార్మోగిన బాలాజీనగర్ అయ్యప్ప ఆలయం

జవహర్‌నగర్, నవంబరు 20: (వార్త ప్రతినిధి)





మన బాలాజీనగర్‌లో గల హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం నుంచి నిత్య అన్నదాన కార్యక్రమం ఘనంగా మొదలైంది. ఈ నెల 20వ తేదీ నుంచి డిసెంబరు 31వ తేదీ వరకు 42 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగనుంది.
ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు.

అన్నదానమే మహాదానం...

ఈ సందర్భంగా చైర్మన్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ, “అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని” అన్నారు. అందులో అయ్యప్పలకు అన్నదానం చేయడం ఎంతో ఆనందంగా, పుణ్యప్రదంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అయ్యప్ప స్వామి కరుణతో ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా సాగాలని కోరుకున్నారు.
మండల దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములకు, ఆలయానికి వచ్చే భక్తులకు ప్రతిరోజూ అన్నప్రసాదం అందేలా కమిటీ ఏర్పాట్లు చేసింది.

పాల్గొన్న భక్తులు...

ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ జమాల్‌పూర్ నవీన్ కుమార్ స్వామి, క్యాషియర్ చెన్నారెడ్డి స్వామి, శ్రీమన్నారాయణ స్వామి, సిద్ధేశ్వర స్వామి, రెడ్డిశెట్టి మహేష్, భిక్షపతి, సేటు, కారింగుల వెంకటేష్, శ్రీనాథ్, ఏన్నం కిట్టు స్వామి, ప్రేమఖైదీ నరసింహస్వామి, రమణారెడ్డి స్వామి, కొండల స్వామి, సతీష్ స్వామి, వెంకటాచారి, బి. శ్రీనివాస్ స్వామి, కృష్ణ స్వామి, సంజయ్ స్వామి, సాయి స్వామి, అయ్యప్ప భక్తులు, సేవకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్సీ లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలు ఇవ్వండి!

- జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి వినతిపత్రం అందించిన కాంగ్రెస్ నేతలు

జవహర్‌నగర్ , నవంబర్ 20: (వార్త ప్రతినిధి)



జవహర్‌నగర్ డివిజన్‌లోని అర్హులైన ఎస్సీ లబ్ధిదారులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు జిల్లా కలెక్టర్ మిక్కినేని మను చౌదరిని కలిశారు.
మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో, జవహర్‌నగర్ డివిజన్ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ అధ్యక్షతన, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొలిపాక సాయికిరణ్ చౌరవతో కలెక్టరేట్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవసరం...

ఈ సందర్భంగా డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొలిపాక సాయికిరణ్ మాట్లాడుతూ, ఎస్సీ వర్గాల నిరుద్యోగ యువత, పేద కుటుంబాల స్వయం ఉపాధికి సబ్సిడీ రుణాలు ఎంతో అవసరమని, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు.
జవహర్‌నగర్ డివిజన్‌లో అనేక మంది అర్హులైన యువత ఉపాధి కోసం ఎదురుచూస్తున్నారని, వారికి రుణ సదుపాయం కల్పిస్తే సొంతంగా వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకుంటారని వివరించారు.

కలెక్టర్ సానుకూల స్పందన...

దీనిపై కలెక్టర్ మిక్కినేని మను చౌదరి సానుకూలంగా స్పందించి రుణాల అర్హతలు, దరఖాస్తు విధివిధానాలను వివరించారు. అర్హులైన లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం రుణాలు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు సత్యం వంశరాజ్, ప్రధాన కార్యదర్శి డి.ఎస్.ఎస్. వెంకటేశ్వర్, మాజీ కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ నాయకుడిని పరామర్శించిన చల్లా.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష..



21,11,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంకొండ జిల్లాపరకాల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దగ్గు రాజేశ్వర్ రావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ. డిసెంబర్ 1 2 3 తారీకులలో.



పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంకొండ జిల్లా పరకాల ఆయన మాట్లాడుతూ మడికొండ ప్రమోద్ కుమార్ సిఐటియు కార్మికుల అధ్యక్షులు పరకాల మున్సిపాలిటీ తరఫున ఈరోజు చలో ఢిల్లీ పార్లమెంటు ముట్టడికి పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది

మా కార్మికుల కనీస వేతనం మరియు కనీస పెన్షన్ పెంపు లేబర్ కోడ్లు రద్దు చేస్తూ కార్మికులను కార్మికులుగా గుర్తింపు. ఉద్యోగ భద్రత పర్మినెంట్. మరియు కార్మికుల సమస్యల. గురించి అదేవిధంగా 60 సంవత్సరాలు. పైబడిన వారిని వారి స్థానంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని. నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని మేమంతా చలో ఢిల్లీ పార్లమెంటును ముట్టడించడానికి పరకాల మున్సిపాలిటీ నుండి కార్మికుల అందరం అన్ని రాష్ట్రాల అన్ని మున్సిపాలిటీలు గ్రామపంచాయతీలు కార్మిక సోదరులందరూ పాల్గొంటున్న ఈ చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయడానికి కార్మిక లోకం కార్మికులు అనగా ఒక మున్సిపాలిటీ కార్మికులే కాదు అన్ని రంగంలో ఉన్న అన్ని పనులు చేస్తున్న అందరూ కార్మికులే. దీనికి అందరూ వారి హక్కుల గురించి రావడానికి వారి వారి సమస్యల గురించి కొట్లాడ్డానికి పోరాటం చేయడానికి ప్రతి ఒక్కరూ ..చలో ఢిల్లీ పార్లమెంటు ముట్టడిని విజయవంతం చేయాలి. అందరూ రావాలని సిఐటియు పిలుపునిస్తూ. కార్మికులందరినీ ఐక్యం చేస్తూ అందరూ. ఈ కార్మిక పోరాటానికి భాగస్వామ్యే అని గుర్తు చేస్తూ మరి డిసెంబర్ ఒకటి. రెండు. మూడు తారీకులలో అందరూ పాల్గొని మన మన చట్టాల గురించి మన స్వేచ్ఛ గురించి అందరూ ఢిల్లీ పార్లమెంట్లో గర్జించాలని ప్రతి ఒక్కరికి కోరుతూ ఈ కార్యక్రమంలో భాగంగా పరకాల మున్సిపాలిటీ కార్మికులు సిఐటియు కార్మికులు పసుల సారయ్య మంద మహేష్ సతీష్ సుధాకర్ వెంకటేష్ సాంబయ్య లింగయ్య వేణు భద్రయ్య గుర్రం సరోజన సుమలత కమల కోమల శుభకల సిబ్బంది అందరూ పాల్గొన్నారు

నాచారం హెచ్ఎంటీ డివిజన్‌లో అమేయ ఫిజియోథెరపీ ఆసుపత్రి ప్రారంభించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాం చందర్ రావు

- ప్రజలకు అందుబాటులో నాణ్యమైన ఫిజియోథెరపీ సేవలు అందించడం అభినందనీయం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు



నాచారం, నవంబర్ 20 (మన మీ వార్త):



నాచారం హెచ్ఎంటీ డివిజన్‌లో బీజేపీ సీనియర్ నాయకుడు సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'అమేయ (ఆమెయా) ఫిజియోథెరపీ ఆసుపత్రి' ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై ఆసుపత్రిని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ, నేటి మారుతున్న జీవనశైలిలో ప్రజలకు ఫిజియోథెరపీ వైద్య సేవలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండేలా నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఫిజియోథెరపీ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చిన సురేష్ గౌడ్‌ను ఆయన అభినందించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు ఎన్. రవి నాయక్, జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజుల వాణి, బీజేపీ సీనియర్ నాయకుడు రాజిరెడ్డితో పాటు స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గుంతలమయమైన భారత్ నగర్ రోడ్డుకు మోక్షం!





- సమాల లక్ష్మీ ఎన్‌క్లేవ్ ప్రవేశ మార్గంలో 40 మీటర్ల ప్యాచ్ వర్క్‌కు అధికారుల గ్రీన్ సిగ్నల్

కౌకూర్ , నవంబర్ 20: (వార్త ప్రతినిధి)

మైనంపల్లి హనుమంతరావు నాయకత్వంలో, సమాల లక్ష్మీ ఎన్‌క్లేవ్‌లోని భారత్ నగర్ ప్రవేశ మార్గంలో చాలా కాలంగా దెబ్బతిన్న రహదారి సమస్యకు పరిష్కారం దిశగా ఈరోజు అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టడం జరిగింది.

ఈ సందర్భంగా సుమారు 40 మీటర్లకు పైగా దెబ్బతిన్న రహదారికి ప్యాచ్ వర్క్ పనులు చేపట్టేందుకు సూపరింటెండింగ్ ఇంజనీర్ లక్ష్మణ్, డీఈ పద్మలత, ఏఈ సత్యలక్ష్మి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ కలిసి పరిశీలన నిర్వహించారు.

ట్యాంకర్లు, బస్సులకు నరకం...

ఈ సందర్భంగా తుడిమెళ్ల మల్లికార్జున్ మాట్లాడుతూ, ఈ రహదారి దెబ్బతినడంతో నిత్యం ప్రయాణించే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వాటర్ ట్యాంకర్లు, ఆర్టీసీ బస్సుల రాకపోకలకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే ప్యాచ్ వర్క్ పనులు చేపట్టి రహదారిని ప్రయాణానికి అనువుగా మార్చాలని అధికారులను కోరినట్లు పేర్కొన్నారు.

పనులకు సహకరించండి...

అదేవిధంగా, రహదారి మరమ్మతు పనులు సజావుగా పూర్తి చేసేందుకు స్థానిక ప్రజలు, వాహనదారులు కొంత సహకరించాలని, పనులు జరుగుతున్న సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని మల్లికార్జున్ విజ్ఞప్తి చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యకు పరిష్కారం చూపి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యమని తెలిపారు.

వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను
ఆశీర్వదించిన డా. పగడాల కాళీ ప్రసాద్ రావు

నవంబర్ 21,11,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంకొండ జిల్లా పరకాల నియోజకవర్గ బీజేపీ కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, గార్డియన్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పరకాల నియోజకవర్గ పరిధిలో జరిగిన రెండు వేర్వేరు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

పరకాలలోని జి ఎస్ ఆర్ గార్డెన్స్‌లో జరిగిన వివాహ వేడుకకు హాజరై.. పరకాల పట్టణ రూరల్ మండలం కామారెడ్డి పల్లె కు చెందిన చల్ల వారి వివాహ ఆహ్వానం మేరకు నూతన వధూవరులు చిరంజీవి భరత్ రెడ్డి సాయిప్రియ గార్లను ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

అనంతరం నడికూడ మండలం నరసప్ప పల్లి గ్రామంలో జరిగిన వివాహ వేడుకకు హాజరై.. నూతన వధూవరులు రఘున్ మరియు-అంజలి గార్లను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమాల్లో పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్, నడికూడ మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, పరకాల రూరల్ మండల అధ్యక్షులు కాసాగాని రాజ్ కుమార్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి తిప్పారపు సుధీర్, కిసాన్ మోర్చా హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగవేణ రవీందర్ యాదవ్, మండల కోశాధికారి కోడెపాక కుమారస్వామి, శక్తి కేంద్ర ఇన్‌చార్జి పెండ్లి రవి, 72వ బూత్ అధ్యక్షులు వేముల కృష్ణమూర్తి, ఉదయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



అమీన్‌పూర్‌లో సీసీ కెమెరాలను ప్రారంభించిన సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్

- నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలే కీలక ఆయుధాలు
- రూ.80 లక్షల వ్యయంతో పోలీస్ స్టేషన్ పరిధిలో 153 కెమెరాల ఏర్పాటు
- దాతలకు శాలువాలతో సత్కారం

పటాన్ చేరు నవంబర్ 20 మీ వార్త ప్రతినిధి

అమీన్‌పూర్: నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ అన్నారు.అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో టీజీఐఐసీ, పలువురు దాతల సహకారంతో సుమారు రూ.80 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 153 సీసీ కెమెరాలను గురువారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి పట్టుకోవడంలో సీసీ కెమెరాల ఫుటేజీ కీలక ఆధారంగానిలుస్తుందని తెలిపారు. నేరం జరిగిన వెంటనే నిందితుల కదలికలను గుర్తించి, వారి ఆచూకీ కనుగొనేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సీసీ కెమెరాల నిఘా వల్ల నేరాలకు పాల్పడే వారిలో భయం ఏర్పడి, నేరాల నివారణకు దోహదపడుతుందని పేర్కొన్నారు.ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని, పోలీసులకు ప్రజల సహకారం తోడైతే నేరాలను మరింత సమర్థవంతంగా అరికట్టవచ్చన్నారు. ప్రతి కాలనీ, అపార్ట్‌మెంట్, ప్రధాన కూడళ్లు, నివాస ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏర్పాటు చేసిన కెమెరాలు నిరంతరం పనిచేసేలా నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.



ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సహకారం అందించిన దాతలను సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ శాలువాలతో సత్కరించి అభినందించారు. ప్రజల భద్రత కోసం ముందుకు వచ్చి సహకారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.అమీన్‌పూర్ పరిధిలో 153 సీసీ కెమెరాల ఏర్పాటు పోలీసుల నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించనుంది.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, ఆర్‌సీపురం ఏసీపీ శ్రీనివాస్ కుమార్, అమీన్‌పూర్ సీఐ ప్రవీణ్ రెడ్డి, ఆర్‌సీ పురం సీఐ లాలూ నాయక్, పరిశోధన విభాగం ఇన్‌స్పెక్టర్ అంజయ్య, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ రూ.10 వేల ప్రోత్సాహకం

ఖానాపురం నవంబర్ 20(మల్లేష్ మీవార్త ప్రతినిధి) :

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తూ ప్రతిభ చాటుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా పదో తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వరంగల్ జిల్లా ఖానాపురం మండలానికి చెందిన సుమయ అంజుమ్‌కు రూ.10 వేల నగదు ప్రోత్సాహక చెక్కును అందజేశారు. ఖానాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అంజుమ్ . పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నర్సంపేట బ్రాంచ్ సీనియర్ మేనేజర్ యాదండ్ల రాజు విద్యార్థినికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యపై నమ్మకంతో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదివించడం వల్ల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించడంతోపాటు చదువుపై ఆసక్తిని కలిగించి, ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు కుమారస్వామి కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే కార్యక్రమాలను చేపడుతున్న శ్రీరామ్ గ్రూప్ సంస్థను ప్రత్యేకంగా అభినందించారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందంతోపాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ డివోలు ధర్మారెడ్డి, కామాని రవీందర్, బుడిగె మల్లేష్ గౌడ్ ,అమ్మ రమేష్, నర్సంపేట బ్రాంచ్ సీనియర్ మేనేజర్ రాజు, ఉద్యోగులు జాకీర్ హుస్సేన్, శివాజీ, శివ, ప్రవీణ్, గ్రామ 13వ వార్డు సభ్యుడు మహమ్మద్ అజహార్ తదితరులు పాల్గొన్నారు.

గుప్తనిధుల పేరుతో మోసం ప్రధాన నిందితుడి అరెస్ట్ పరారీలో మరోకరు

ఖానాపురం నవంబర్ 20(మల్లేష్ మీవార్త ప్రతినిధి) :

గుప్తనిధుల పేరుతో అమాయక ప్రజలను నమ్మించి నకిలీ బంగారం అంటగట్టి మోసం చేసిన ఘటన వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రంలో వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో ప్రధాన నిందితుడైన మహేష్‌ను అరెస్టు చేయగా, మరో నిందితుడు హబీబ్ పాషా పరారీలో ఉన్నట్లు ఖానాపురం ఎస్ ఐ గుగులోత్ రాంమోహన్ తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఖానాపురం మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ పాషా జరిగిన ఘటనపై ఫిర్యాదు చేశాడన్నారు. మహేష్ అనే వ్యక్తి గుప్తనిధులు బయటకు తీస్తానని నమ్మించి నలుగురి నుంచి రూ90 వేలు వసూలు చేసి మోసం చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. కొద్దిరోజుల క్రితం ఖానాపురంలో ఫిల్టర్ బెడ్ సమీపంలో మహమ్మద్ పాషా, కృష్ణ గౌడ్ వద్ద కల్లు తాగేందుకు వెళ్లిన సమయంలో హబీబ్ పాషా కూడా అక్కడికి వచ్చాడు. అదే సమయంలో మరో గీత కార్మికుడు రాజు తాటి చెట్టు వద్దకు వెళ్లి వస్తుండగా తన వెంట త్రాచుపాము పడిందని చెప్పాడు. దీంతో అక్కడ గుప్తనిధులు ఉండే అవకాశం ఉందని, తనకు తెలిసిన మంత్రగాడితో పూజలు చేయిస్తే నిధులు బయటపడతాయని హబీబ్ పాషా వారిని నమ్మించాడు. అనంతరం సీరోలు మండలం చిలక్కొయ్యలపాడుకు చెందిన మహేష్‌ను అక్కడికి తీసుకొచ్చాడు.గుప్తనిధుల



నుంచి బంగారం బయటకు తీస్తానని మహేష్ నమ్మించడంతో ఖానాపురంనకు చెందిన పాషా, రాజు, శ్రీను, కృష్ణ కలిసి తొలుత రూ.20 వేలు అతడికి ఇచ్చారు. అనంతరం మరో రూ.20 వేలు ఇచ్చారు. ఈ నెల 11వ తేదీన పూజల పేరుతో మరో రూ.50 వేలు ఇస్తేనే గుప్తనిధులు తీస్తాననడంతో మరల రూ 50వేలు ఇచ్చారు. ఇలా మొత్తం రూ.90 వేలు చెల్లించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ నెల 16వ తేదీన ఫిల్టర్ బెడ్ వెనుకాల, పేరాల సంపత్ పొలం పక్కన ఉన్న పుట్టగడ్డను తవ్వి పసుపు, కుంకుమ చల్లి పూజలు చేసినట్లు మహేష్ నమ్మించాడు. అక్కడి నుంచి ఒక పెట్టెను బయటకు తీసి అందులో బంగారం ఉందని, రహస్య ప్రదేశంలో పంచుకుందామని చెప్పడంతో ఖానాపురంలో బీఎస్ఎన్ఎల్ టవర్ కార్యాలయం వెనుక మాటలను దాచిపెట్టారు. రెండు రోజులుగా మూట తెరవాలని బాధితులు కోరగా, అందులో త్రాచుపాము ఉందని, అది బుసలు కొడుతోందని చెప్పి వారిని భయపెట్టాడు. ఈ నెల 19వ తేదీ రాత్రి 8.30 గంటల సమయంలో మూటను విప్పి చూడగా అందులో నకిలీ బంగారం ఉండటంతో తాము మోసపోయినట్లు బాధితులు గుర్తించారు. దీంతోబాధితులు కలిసి నిందితుడు మహేష్‌ను పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారు.

ఈమేరకు మహేష్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు. విచారణలో హబీబ్ పాషా సహకారంతో మహేష్ ఈ మోసానికి పాల్పడినట్లు ప్రాథమికంగా తేలిందని పోలీసులు తెలిపారు. పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి నిందితుడితో పాటు నకిలీ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరో నిందితుడు హబీబ్ పాషా పరారీలో ఉండటంతో అతడి కోసం గాలింపు చెపట్టినట్లు తెలిపారు.

ప్రజలకు పోలీసుల హెచ్చరిక :

గుప్తనిధులు ఉన్నాయని, పూజలు చేసి బంగారం బయటకు తీస్తామని చెప్పే మోసగాళ్ల మాటలు నమ్మవద్దని పోలీసులు ప్రజలకు సూచించారు. గ్రామాల్లో ఇలాంటి వ్యక్తులు సంచరిస్తూ అమాయక ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ ఐ కోరారు.

ప్రెస్ క్లబ్ భవిష్యత్తుకు బలమైన బైలా!

- రూపకల్పనలో ప్రతి సభ్యుడి భాగస్వామ్యం అవసరం..

నిర్మాణాత్మక సూచనలతో ముందుకు రావాలి!

మన మీ వార్త నవంబర్ 20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎన్నికలను జనవరిలో నిర్వహించేందుకు కమిటీ నిర్ణయించిన నేపథ్యంలో, క్లబ్ బైలాలో అవసరమైన సవరణలు చేపట్టేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం ఆహ్వానించదగిన పరిణామం. దశాబ్దాల తర్వాత క్లబ్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బైలా రూపకల్పనకు శ్రీకారం చుట్టిన ఈ ప్రక్రియ విజయవంతం కావాలంటే ప్రతి సభ్యుడి భాగస్వామ్యం, సహకారం ఎంతో అవసరం.

ప్రస్తుతం బైలా సవరణల కమిటీ నివేదిక రూపకల్పనలో నిమగ్నమై ఉంది. ఈ క్రమంలో సభ్యులందరి నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తోంది. మన ప్రెస్ క్లబ్ బైలా ఎలా ఉండాలి? క్లబ్ విధివిధానాలు, నియమ నిబంధనలు ఏ విధంగా ఉంటే భవిష్యత్తు తరాల జర్నలిస్టులకు మేలు జరుగుతుంది? క్లబ్ అభివృద్ధికి, సభ్యుల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణకు ఎలాంటి మార్పులు అవసరం? అనే అంశాలపై ప్రతి సభ్యుడు ఆలోచించి, తన విలువైన సూచనలు, సలహాలను కమిటీకి అందజేయాలి.

క్లబ్ పరిపాలన, కార్యవర్గ కూర్పు, ఎన్నికల నిర్వహణ, సభ్యత్వ విధానాలు, సభ్యుల హక్కులు, బాధ్యతలు, ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత తదితర అంశాలపై సమగ్రంగా చర్చించాలి. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు తావులేకుండా స్పష్టమైన నిబంధనలతో పటిష్ఠమైన బైలాను రూపొందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

విమర్శలు చేయడానికి, అభ్యంతరాలు వ్యక్తం చేయడానికి ఎప్పుడూ అవకాశం ఉంటుంది. అయితే ప్రస్తుతం బైలా రూపకల్పనకు కమిటీకి పరిమిత సమయం మాత్రమే ఉంది. కాబట్టి విమర్శలకే పరిమితం కాకుండా, సభ్యులు తాము కోరుకుంటున్న మార్పులు, చేర్పులు, సూచనలను సకాలంలో కమిటీ దృష్టికి తీసుకురావాలి. వాటిని పరిశీలించి కమిటీ నివేదిక రూపొందించిన తర్వాత కూడా ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే జనరల్ బాడీలో తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయవచ్చు. పదేపదే విమర్శలు చేసుకోవడం కంటే, ఆచరణ సాధ్యమైన నిర్మాణాత్మక సూచనలు అందించడం వల్ల మరింత ప్రయోజనం చేకూరుతుంది. ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ సంయమనం పాటిస్తూ, వ్యక్తిగత విమర్శలు, విభేదాలకు తావివ్వకుండా వ్యవహరించాలి. వ్యక్తుల ప్రయోజనాల కంటే సంస్థ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వాలి. ఎవరు అధికారంలో ఉన్నా, లేకున్నా సంస్థ పటిష్ఠంగా కొనసాగేందుకు వీలుగా నిబంధనలు ఉండాలి. ప్రెస్ క్లబ్ అనేది ఒకరిద్దరి సొంత వ్యవహారం కాదు.. సభ్యులందరి ఉమ్మడి వేదిక. అందుకే బైలా రూపకల్పనలోనూ అందరి భాగస్వామ్యం అవసరం.

భవిష్యత్తు తరాల జర్నలిస్టులకు ఉపయోగపడేలా, సభ్యుల హక్కులను కాపాడేలా, సంస్థ గౌరవ ప్రతిష్ఠలను పెంపొందించేలా ప్రజాస్వామ్యబద్ధమైన, పారదర్శకమైన బైలా రూపొందించుకోవాలి. ఇందుకోసం క్లబ్ సభ్యులతో పాటు జర్నలిస్టు సంఘాల జిల్లా, రాష్ట్ర, జాతీయ నాయకత్వాలు కూడా తమ వంతు సహకారం అందించాలి.

అందరి ఆలోచనలు.. అందరి సూచనలు.. అందరి భాగస్వామ్యంతో రూపొందే బైలానే ప్రెస్ క్లబ్‌కు భవిష్యత్తులో దిక్సూచి కావాలి. బైలా రూపకల్పన నుంచి జనరల్ బాడీ ఆమోదం వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వాములై, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. 2027 జనవరిలో ప్రెస్ క్లబ్ ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ విజయవంతానికి ప్రతి ఒక్కరు సహకరిస్తారని ఆశిస్తున్నాం.టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం కేశవమూర్తి
ఊటుకూరు సాయిరాం

ఉనికి కోసమే బిఆర్ఎస్ పార్టీ నాయకుల నాటకాలు..

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి..

టేకుమట్ల నవంబర్ 20 (మన మీ వార్త)

ఉనికి కోసమే బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాటకాలు ఆడుతున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన టేకుమట్ల మండల కేంద్రంలో మాట్లాడుతూ కేటిఆర్ సమక్షంలో 40 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరినారు అని ప్రకటించడం మీ నాయకుడు గంద్ర వెంకటరమణరెడ్డి దిగజారుడు తనానికి నిదర్శనం అని, ఇలాంటి ప్రకటనలు చేయడం సిగ్గు చేటని, వాస్తవానికి టేకుమట్ల మండలం నుండి చేరింది కేవలం ఇద్దరు వ్యక్తులు మాత్రమే, ఆ ఇద్దరు వ్యక్తులు ఐనా మీ బిఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తులె. వీరికి కాంగ్రెస్ సభ్యత్వం కానీ కాంగ్రెస్ పార్టీతో గాని ఎలాంటి సంబంధాలు కానీ ఎమ్మెల్యే గెలుపు లో ఎలాంటి భాగస్వామ్యం లేని వ్యక్తులు.చేరిన వ్యక్తులు మా



ఎమ్మెల్యే సత్యనారాయణ రావు సహకారం తీసుకున్నారు. కానీ వారు మా పార్టీ నాయకులు కాదు.మీ పార్టీ లోనే నియోజకవర్గంలోని అంతర్గత విబేధాలను కప్పిపుచ్చు కోవడానికి, మీ పార్టీ కార్యకర్తలను అయోమయానికి గురి చేయడం కోసం,కేటిఆర్ దగ్గర మెప్పు కోసం గంద్ర వెంకటరమణ రెడ్డి చేస్తున్నటువంటి నాటకం అని అన్నారు.విటన్నిటిని ప్రజలు గమనిస్తున్నారని,మిమ్మల్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని,మీ నాయకుని స్వార్థం కోసం ఇలాంటి దిగజారుడు ప్రకటనలు చేయడం సిగ్గు చేటు అని, ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణ రావు నియోజకవర్గ అభివృద్ధి కోసం రోజుకు 18 గంటలు కష్టపడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని,ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కి ప్రజల్లో వస్తున్న ఆదరణ ఓర్వలేక ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని, మీరు ఎన్ని వేషాలు వేసిన వచ్చే ఎన్నికల్లో మీకు ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కత్తి సంపత్,వెల్లంపల్లి సర్పంచ్ కూరవెంకటరాజిరెడ్డి,పెరుమాండ్ల మొగిలి, గునిగంటి మహేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనుమరుగుల సంపత్, వరికెల కిష్టరావు,వంగ నరేష్, అంబాల రమేష్,కనుమరుగుల సదయ్య, చెక్క ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ వరంగల్ ని స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యం

- హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో అభివృద్ధి పనులను పరిశీలించిన రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

- డిసెంబర్ 18 నుంచి 21 వరకు స్టేడియంలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ జరగనున్న నేపథ్యంలో అభివృద్ధి, ఏర్పాట్ల పరిశీలన

మన మీ వార్త నవంబర్ 20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో అభివృద్ధి పనులను రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శుక్రవారం పరిశీలించారు.

వచ్చే నెల 18 నుండి 21 తేదీ వరకూ 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ లో భాగంగా హనుమకొండ జేఎన్ఎస్ లో అథ్లెటిక్స్ విభాగంలో పోటీలు నిర్వహిస్తుండగా స్టేడియంలో చేస్తున్న క్రీడలు, క్రీడాకారుల కోసం కల్పిస్తున్న మౌలిక వసతుల ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి , స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనారెడ్డి,





వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కుడా చైర్ పర్సన్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, తదితరులు పరిశీలించారు.

జిమ్నాస్టిక్స్ ఇండోర్ హాలులో క్రీడాకారులు జిమ్నాస్టిక్స్ చేయగా మంత్రి వాకిటి శ్రీహరి, తదితరులు వీక్షించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని వారితో మాట్లాడారు.

ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న దృష్ట్యా అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు హాజరవుతున్న దృష్ట్యా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సందర్భంగా అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర ఛైర్మన్ ఎర్రబెల్లి వరదరాజేశ్వరరావు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, ఖేలో ఇండియా నోడల్ అధికారి పవన్, ఆర్ అండ్ బి ఈఈ దేవిక చౌహన్, జిల్లా యువజన, క్రీడల అధికారి ప్రశాంత్, ఇతర అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని

- ప్రజా సంక్షేమమే ధ్యేయం ప్రతి కుటుంబానికి భరోసానే లక్ష్యం....

నవంబర్ 21,11, 2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఒక చారిత్రాత్మక నిర్ణయం

ఈ సందర్భంగా మాట్లాడుతూ బొమ్మకంటి చంద్రమౌళి ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు పరకాల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రూ,, ఐదు లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని నిన్నటి రోజున ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా సిద్దిపేట భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం జరిగింది.

రాష్ట్రంలోని ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలవడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి పాటుపడే దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. అలాగే పరకాల నియోజవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల అందిస్తున్న క్రమంలో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సారధ్యంలో పేద, బడుగు బలహీన వర్గాలకు అందజేసే విధంగా కృషి చేస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.

మల్లాపూర్‌లో కాప్రి గోల్డ్ లోన్స్ నూతన శాఖ ను

ప్రారంభించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్

.. ప్రజలకు, చిరు వ్యాపారులకు ఆర్థిక సేవలు అందించడం అభినందనీయం: ప్రభాకర్





మల్లాపూర్, నవంబర్ 20 (మన మీ వార్త):

మల్లాపూర్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన 'కాప్రి గోల్డ్ లోన్స్' (కాప్రి గోల్డ్ లోన్స్) శాఖ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ రిబ్బన్ కట్ చేసి నూతన శాఖను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ మాట్లాడుతూ, మల్లాపూర్ ప్రాంత ప్రజలకు, చిరు వ్యాపారులకు అత్యవసర సమయాల్లో సులభతరమైన, నమ్మకమైన ఆర్థిక సేవలు అందించేందుకు కాప్రి గోల్డ్ లోన్స్ సంస్థ ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. నూతన శాఖ ద్వారా స్థానిక ప్రజలకు ఆర్థిక సేవలు మరింత చేరువ కావాలని ఆకాంక్షిస్తూ సంస్థ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, కుషాయిగూడ డివిజన్ అధ్యక్షుడు చల్ల ప్రభాకర్, యోగేశ్వర్ రెడ్డి, రాజి రెడ్డి, కేశవరం యాదగిరి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే కాప్రి గోల్డ్ లోన్స్ ఏరియా మేనేజర్ రామకృష్ణ, బ్రాంచ్ మేనేజర్ హరిప్రసాద్, సంస్థ సిబ్బంది శరత్, రాజకుమారి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నూతన వధూవరులను

ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



గూడూరు నవంబర్ 20(మల్లేష్ మీ వార్తప్రతినిధి) :

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రానికి చెందిన చిదురు వెంకన్న కుమారుడి వివాహ వేడుకకు మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన ఓర్సు సాంబయ్య కుమార్తె వివాహ సందర్భంగా మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, ఎండీ ఖాసీం, అరె వీరన్న, నూకల సురేందర్, జలగం సంపత్ రావు, వాంకుడోత్ కాటర్ సింగ్, వేణుమాధవ రెడ్డి, బెజ్జం రమేష్, బోడ ఎల్లయ్య, ఎండి రహీం, చందర్ నాయక్ ,
బెజ్జం రమేష్ ,నూకల అశోక్ ,బాసిపాక నవీన్ ,రాములు ,పలువురు బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

"సిలకా గోరింక" ఫోక్ సాంగ్ సిడిని ఆవిష్కరించిన సింగిరెడ్డి పద్మారెడ్డి

- విశేష ప్రజాదరణ పొందాలని ఆకాంక్షిస్తూ, బృందం సభ్యులకు అభినందనలు



బోడుప్పల్ సర్కిల్ నవంబర్ 20 (మన మీ వార్త)

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో యాదాద్రి క్రియేషన్స్ ప్రొడక్షన్లో ప్రొడ్యూసర్ మబ్బు మహేష్ నిర్మాణంలో రూపొందిన "సిలకా గోరింక"ఫోక్ సాంగ్ సిడిని బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగరెడ్డి పద్మా రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. మబ్బు మహేష్ నిర్మాతగా, సురేష్ సూర్య నృత్య దర్శకత్వంలో రూపొందిన సిలకా గోరింక ఫోక్ సాంగ్ విశేష ప్రజాధరణ పొందాలని, అందులో పనిచేసిన కళాకారులకు, టెక్నీషియన్స్ కు మంచి పేరు రావాలని ఆకాంక్షిస్తూ బృందం సభ్యులను అభినందించి సింగిరెడ్డి పద్మా రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

అనధికార నిర్మాణంపై బల్దియా కొరడా

- న్యూశా యంపేటలో అక్రమంగా నిర్మించిన ఏసీ రేకుల షెడ్ తొలగింపు

- కమిషనర్ వెంకన్న ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ అధికారుల చర్యలు

మన మీ వార్త నవంబర్ 20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



హనుమకొండ, నవంబర్ 20:
హనుమకొండలోని న్యూశా యంపేట ప్రాంతంలో వివాదాస్పద భూమిలో అనుమతులు లేకుండా నిర్మించిన ఏసీ రేకుల షెడ్డును గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు.
జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ నస్రీన్ బాను ఆధ్వర్యంలో ఈ చర్యలు చేపట్టారు.
సదరు భూమిలో అనధికారికంగా ఏసీ రేకుల షెడ్డును నిర్మించడంపై ఇప్పటికే సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించకపోవడంతో అధికారులు తొలగింపు చర్యలు చేపట్టినట్లు ఏసీపీ తెలిపారు.
నగరంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టరాదని, నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.
ఈ తొలగింపు చర్యల్లో టీపీఎస్ ఖురేషీ, డీఆర్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తాజా మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్

-రూ.5 వేల ఆర్థిక సాయం అందజేత.. గ్రామస్తుల కృతజ్ఞతలు



శివ్వంపేట మీ వార్త ప్రతినిధి నవంబర్ (20):

శివ్వంపేట మండలం నవాబుపేట గ్రామానికి చెందిన చింతల లక్ష్మీనరసయ్య ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న శివ్వంపేట మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ స్పందించి బాధిత కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు.లక్ష్మీనరయ్య మృతి విషయం తెలుసుకున్న పబ్బ మహేష్ గుప్తా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా మానవతా దృక్పథంతో స్పందించి, బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.5 వేల నగదును అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు.

శ్రీ గురు పీఠాన్ని దర్శించనున్న హిమాలయ సంత్ వేదానంద సరస్వతి స్వామీజీ

-భక్తులకు దివ్యదర్శనం.. ఆశీస్సులు అందించనున్న పరమహంస స్వామీజీ

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి నవంబర్ (20):



శ్రీ గురు పీఠం గూడూరు ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా విచ్చేసిన పరమ పూజ్యులు హిమాలయ సంత్ శ్రీశ్రీశ్రీ వేదానంద సరస్వతి స్వామీజీ,శ్రీ గురు పీఠంలోని దత్తాత్రేయ పంచాయతన గురుపరంపర దేవాలయంలోని గురుమూర్తులను, పంచవటితో కూడిన శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయాన్ని దర్శించి దివ్యానుభూతిని పొందారు.
ఈ సందర్భంగా శ్రీ దత్తాత్రేయ స్వామివారి దివ్యదర్శనం పదేపదే కలుగుతున్న అనుభూతి కలిగిందని స్వామీజీ పేర్కొన్నట్లు తెలిపారు. పూర్వజన్మ సుకృతం వల్ల ఎంతో పుణ్యం చేసుకున్న ఈ ప్రాంత ప్రజలకు దివ్యదర్శనం, ఆశీస్సులు అందించేందుకు అతి త్వరలో శ్రీ గురు పీఠాన్ని సందర్శించనున్నట్లు సమాచారం అందించారు.
ఈ నేపథ్యంలో భక్తులందరికీ శ్రీ గురు పీఠం నిర్వాహకులు విజ్ఞప్తి చేస్తూ, పరమహంస శ్రీశ్రీశ్రీ వేదానంద సరస్వతి స్వామీజీ శ్రీ గురు పీఠాన్ని దర్శించే తేదీ, సమయాన్ని ఒక రోజు ముందుగా తెలియజేయనున్నట్లు వెల్లడించారు. కావున భక్తులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పరమ పూజ్యులు శ్రీశ్రీశ్రీ వేదానంద సరస్వతి స్వామీజీ వారి దివ్యదర్శనాన్ని ప్రత్యక్షంగా చేసుకొని,వారి అమూల్యమైన ఆశీస్సులు పొందాలని శ్రీ గురు పీఠం నిర్వాహకులు హైకోర్టు ప్రముఖ న్యాయవాది, సంఘ సేవకులు పెద్ద గౌని శివకుమార్ గౌడ్ కోరారు.

సంత్ సేవాలాల్ మహారాజ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మైపతి అరుణ్ కుమార్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

- లంబాడీ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు బాలు నాయక్

మీ వార్త నవంబర్ 20 సూర్యాపేట జిల్లా ప్రతినిధి

లంబాడీ సమాజాన్ని, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్‌ను ఉద్దేశించి సోషల్ మీడియాలో చేసినట్లు ప్రచారంలో ఉన్న అనుచిత వ్యాఖ్యలపై తగిన విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈరోజు లంబాడీ విద్యార్థి సేన ఆధ్వర్యంలో సూర్యాపేట సబ్ డివిజనల్ పోలీస్ అధికారి (డీఎస్పీ) కార్యాలయంలో డీఎస్పీ గారికి వినతిపత్రం సమర్పించి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయంపై పోలీసులకు వివరంగా తెలియజేశారు.

ఈ సందర్భంగా లంబాడీ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు ధరావత్ బాలు నాయక్ మాట్లాడుతూ, లంబాడీలు రాజ్యాంగబద్ధంగా గుర్తింపు పొందిన గిరిజన సమాజమని, అయినప్పటికీ లంబాడీలను వలసవాదులుగా చిత్రీకరిస్తూ, వారి సంస్కృతి, ఆచారాలు, ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు. ముఖ్యంగా సంత్ సేవాలాల్ మహారాజ్ గురించి చేసినట్లు ప్రచారంలో ఉన్న అనుచిత వ్యాఖ్యలను మైపతి అరుణ్ కుమార్ వెంటనే వెనక్కి తీసుకొని బంజారా సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

రాజకీయ స్వలాభం కోసం గిరిజన సమాజాల మధ్య విభేదాలు సృష్టించడం సరికాదని, నిజంగా ఆదివాసీ



హక్కుల కోసం, ఐటీడీఏ పరిధిలోని సమస్యల పరిష్కారం కోసం పోరాడాలే తప్ప, వ్యక్తిగత రాజకీయ ఆశయాల కోసం గిరిజన ప్రజలనుఉపయోగించుకోవాలని చూడకూడదని బాలు నాయక్ అన్నారు. రాజకీయ పదవుల కోసం గిరిజన సమాజాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు మానుకోవాలనిహెచ్చరించారు.

లంబాడీలు, గోండులు సహా వివిధ గిరిజన సమాజాల ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఒకే గ్రామాల్లో అన్నదమ్ముల్లా కలిసి జీవిస్తున్నారని, ఒకే చోట చదువుకుంటూ, ఒకే హాస్టళ్లలో, ఒకే గదుల్లో ఉంటూ స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తున్నారని గుర్తుచేశారు. వరంగల్‌తో పాటువివిధవిశ్వవిద్యాలయాల్లో కూడా లంబాడీ, గోండు విద్యార్థులు కలిసిమెలిసి విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. అలాంటి సమాజాల మధ్య విద్వేషపూరిత వ్యాఖ్యలతో గొడవలు సృష్టించాలని ప్రయత్నించడంఆందోళనకరమని అన్నారు.మేము ఏ ఆదివాసీ సమాజానికీ వ్యతిరేకం కాదని, అన్ని గిరిజన తెగల హక్కులు, గౌరవం, ఐక్యతను గౌరవిస్తామని స్పష్టం చేశారు. లంబాడీల ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేయకుండా, సమాజాల మధ్య శాంతి సామరస్యాలను కాపాడాలని కోరారు. వివాదాస్పద వీడియోలు, పోస్టులపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి, తప్పు చేసినట్లు నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో లంబాడీ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు ధరావత్ బాలు నాయక్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బానోత్ హరీష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు లకావత్ వీరన్న నాయక్, జిల్లా కోఆర్డినేటర్ సుమన్ నాయక్, జిల్లా నాయకులు చంటి, సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ శివ నాయక్, తదితరులు పాల్గొన్నారు.
లంబాడీ సమాజ ఆత్మగౌరవం కోసం, అన్ని గిరిజన సమాజాల మధ్య ఐక్యత కోసం, రాజ్యాంగబద్ధమైన హక్కుల పరిరక్షణ కోసం శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.

ఘనంగా 7వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ హాకీ టోర్నమెంట్ ప్రారంభం







- క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి

- ప్రారంభోత్సవంలో మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

మన మీ వార్త నవంబర్ 20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

హనుమకొండలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ మైదానంలో 7వ తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎ+ఖీ) హాకీ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు.

తెలంగాణలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 నిర్వహించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల అని, డిసెంబర్ 11 నుంచి 22 వరకు జరిగే ఈ క్రీడా పోటీల్లో సుమారు 7 వేల మందికి పైగా క్రీడాకారులు, 2 వేల మంది సహాయక సిబ్బంది పాల్గొననున్నారని తెలిపారు ఈ సందర్భంగా
ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 గోడ పత్రికను ప్రముఖుల చే ఆవిష్కరించడం జరిగింది.
మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ క్రీడలను కాలక్షేపంగా కాకుండా జీవిత లక్ష్యంగా భావించి అంకితభావంతో సాధన చేయాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో పేద, ధనిక అనే తేడాలు ఉండవని, ప్రతిభ, పట్టుదల, నిరంతర సాధనే విజయానికి పునాదులని అన్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో క్రీడారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, జట్టుగా పనిచేసే లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులకు సరైన అవకాశాలు కల్పిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తారని పేర్కొన్నారు.
గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ ఓటమి ఎదురైనప్పుడు మరింత పట్టుదలతో ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు.
కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి మాట్లాడుతూ చిన్నతనం నుంచే క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం అలవర్చుకోవాలని, బాలికలు కూడా క్రీడల్లో మరింతగా రాణించాలని అన్నారు. వరంగల్‌లో క్రీడా పాఠశాల, స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.
పోలీస్ సమీక్షనర్ శ్వేతా మాట్లాడుతూ క్రీడలను అదనపు కార్యక్రమాలుగా కాకుండా విద్యలో అంతర్భాగంగా గుర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతా రెడ్డి అన్నారు. క్రీడలు మన జీవితంలో ఒక భాగమని, వాటిని రోజువారీ జీవనశైలిలో భాగం చేసుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలకు సమయం కేటాయించడం ద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదుగుతారని పేర్కొన్నారు.
జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్, కంప్యూటర్ గేమ్స్‌కు దూరంగా ఉంటూ మైదాన క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. శారీరక దృఢత్వం, మానసిక బలం, క్రమశిక్షణతోనే జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించగలమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, రాష్ట్ర యువజన అధ్యక్షుడు శివసేనారెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం, వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, ఎనుమాముల మార్కెట్ చైర్మన్ ప్రియాంక అనిల్, వరంగల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సరితారెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నినో పరిస్థితులపై వరి పంట వేయకుండా తీసుకోవలసిన చర్యల గురించి రివ్యూ మీటింగ్ నిర్వహించిన జిల్లా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయనిర్మల.

మన మీ వార్త నవంబర్ 20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

పర్వతగిరి,వర్ధన్నపేట మరియు రాయపర్తి మండలాల వ్యవసాయ అధికారులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులతో జిల్లా ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ విజయనిర్మల గారు మరియు వర్ధన్నపేట డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏ డి ఏ) నర్సింగం గారు రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది.

ఈ రివ్యూ మీటింగ్ లో భాగంగా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ గారు మాట్లాడుతూ..

ఎల్ నినో పరిస్థితుల్లో యాసంగిలో వరి పంట సాగు చేయకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు వివరించారు అదేవిధంగా వరి పంటలకు బదులుగా అరితడి పంటలను వేసుకోవాలి అని రైతులకు గ్రామ గ్రామాన ప్రత్యేక మీటింగులు మరియు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని వారు సూచించడం జరిగింది.

అదేవిధంగా మరి పంట సాగుకు అత్యధికంగా నీటి అవసరం ఉన్నందున వరి పంట సాగుకు బదులుగా ఆరతడి పంటల వైపు రైతులు దృష్టి సారించేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

ఎల్ నినో పరిస్థితుల వల్ల రాబోయే రోజుల్లో వరి పంట సాగుకు సరిపోవు నీటి లభ్యత ఉండదని అదే విధంగా ఈ మండలాలలో భూగర్భ జలాలు సైతం సుమారు 30 అడుగుల కంటే ఎక్కువ లోతులో కి పోవడం, మరియు ఈ సూచి అనేది ప్రతిరోజు పెరుగుతున్నదని, అదేవిదంగా కెనాల్ ద్వారా వచ్చే సాగు నీరు కూడా పూర్తిగా అందుబాటులో లేకపోవడం వంటి విషయాలపై రైతులకు అవగాహన కల్పించి రైతులందరూ వరి పంట సాగు చేయకుండా అవగాహనా కల్పించాలని సూచించడం జరిగింది.

వరి పంట సాగు కు బదులుగా ఆరితడి పంటలైన పెసర్లు,మినుములు,కందులు వంటి పప్పు ధాన్యాలు మరియు జొన్నలు రాగులు వంటి చిరుధాన్యాలు, నూనె గింజలైన నువ్వులు, వేరు శనగ, అదే విధంగా కూరగాయలు మరియు ఇతర తక్కువ నీటి ఆవశ్యకత ఉన్న పంటలవైపు మొగ్గు చూపాలని సూచించడం జరిగింది.

అదేవిధంగా ూణూా గారు మాట్లాడుతూ వానాకాలం పంట వ్యర్థాలను/అవశేషాలను కాల్చడం/ స్టబుల్ బర్నింగ్ వంటివి చేయకూడదని దీని ద్వారా నేల యొక్క భౌతిక స్వరూపం దెబ్బతిని సాగుకు పనికి రాకుండా తయారయ్యే ప్రమాదం ఉందని,

అదేవిధంగా నేల యొక్క సారాన్ని పెంపొందించడానికి ఉపయోగపడే సహజసిద్ధమైన బ్యాక్టీరియా మరియు మిత్ర కీటకాలు వాటితో పాటుగా నేలలో సహజంగా ఉండే పోషకాల నష్టం వాటిల్లి నేల సారం తగ్గడం తో పాటుగా తీవ్ర వాతావరణ కాలుష్యం ఏర్పడే ప్రమాదం ఉంది కావున ఈ అంశం పై రైతులకు పూర్తి స్థాయి లో అవగాహనా కల్పించాలని సూచించడం జరిగింది.

ఈ అంశాలపై విస్తృతంగా వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల్లో మరియు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించాలని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ గారు మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు గారు సూచించడం జరిగింది
ఈ కార్యక్రమం లో వర్ధన్నపేట డివిజన్-ూూ టెక్నికల్ సాగరిక గారు వర్ధన్న పేట, పర్వతగిరి మరియు రాయపర్తి మండలాల వ్యవసాయ అధికారులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొనడం జరిగింది.

తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ లక్ష్యం

- ఖేలో ఇండియా కోసం చేపడుతున్న నిర్మాణాలన్నీ శాశ్వత ప్రాతిపదికన, నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలి

- ఖేలో ఇండియా నిర్వహణకు రూ.203 కోట్లు కేటాయించాం -- క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

మన మీ వార్త నవంబర్ 20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఖేలో ఇండియా క్రీడల నేపథ్యంలో క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హన్మకొండ స్పోర్ట్స్ స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ స్కూల్‌లో నూతనంగా నిర్మిస్తున్న నిర్మాణాలు , క్రీడాకారుల కోసం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. క్రీడాకారులతో మాట్లాడి వారికి అందుతున్న వసతులు, శిక్షణ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.
మెన్స్ జిమ్నాస్టిక్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్న క్రీడాకారుల ప్రతిభను పరిశీలించి వారిని ప్రోత్సహించారు.
అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ...
తెలంగాణకు ఖేలో ఇండియా క్రీడల నిర్వహణ అవకాశం కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.
ఈ అవకాశం రాష్ట్రానికి రావడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. డిసెంబర్ 11 నుంచి 22 వరకు జరిగే ఖేలో ఇండియా క్రీడలను అందరూ సమష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఖేలో ఇండియా క్రీడల నిర్వహణతో పాటు రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం 203 కోట్లు కేటాయించిందని తెలిపారు. తెలంగాణను దేశంలోనే అగ్రగామి స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.
గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారికి తగిన శిక్షణ, ప్రోత్సాహం అందించేందుకు ప్రత్యేక స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చామని వివరించారు.
హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో అత్యాధునిక సౌకర్యాలతో స్టేడియం నిర్మించనున్నట్లు వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి దేశానికి, రాష్ట్రానికి పేరు తీసుకొచ్చే క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలు కూడా కల్పిస్తున్నామని తెలిపారు. క్రీడల సమయంలో గాయపడే క్రీడాకారులకు మెరుగైన వైద్యం అందించేందుకు అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఆసుపత్రిని సైతం నిర్మిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.
ఖేలో ఇండియా క్రీడల్లో పాల్గొనేందుకు దేశంలోని 28 రాష్ట్రాల నుంచి దాదాపు 7 వేల మంది క్రీడాకారులు తెలంగాణకు రానున్నారని, వారికి అవసరమైన అన్ని వసతులు కల్పించామని చెప్పారు. హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ తన ప్రతిభతో దేశానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారని మంత్రి గుర్తుచేశారు. భారతీయ సంప్రదాయ క్రీడ అయిన కర్రసాముని కూడా ఖేలో ఇండియాలో చేర్చడం సంతోషకరమన్నారు. ఖేలో ఇండియా కోసం చేపడుతున్న నిర్మాణాలన్నీ శాశ్వత ప్రాతిపదికన, నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ క్రీడల నిర్వహణ పూర్తయిన తర్వాత కూడా రాష్ట్ర క్రీడాకారులకు ఉపయోగపడేలా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.
తాము క్రీడల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడాకారులు రాణించేలా చర్యలు తీసుకుంటున్నమ్మన్నారు
క్రీడాకారులకు మెరుగైన భవిష్యత్తు కల్పించడం, గ్రామీణ ప్రతిభను ప్రపంచ వేదికపై నిలబెట్టడం, తెలంగాణను క్రీడారంగంలో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దడం తమ ప్రభుత్వ సంకల్పమని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞానం.. వ్యక్తిత్వ వికాసం

- విద్యార్థులు గ్రంథాలయాలను సందర్శించి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలి

- 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

మన మీ వార్త నవంబర్ 20 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





పుస్తకాలు మనకు మంచి స్నేహితులని, పుస్తక పఠనం ద్వారా అపారమైన జ్ఞానాన్ని పొందడంతో పాటు వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.
సరస్వతి మాత చిత్రపటానికి పూలమాల సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
జిల్లా గ్రంథాలయ సంస్థ, వరంగల్ మరియు జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం, బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్ అధ్యక్షత వహించగా, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, నిర్వాహకులను అభినందించారు.
విద్యార్థినులకు పుస్తకమే ఒక మంచి స్నేహితులు అవ్వాలి... పుస్తలకులు చదవటం వలన విద్యార్థులు మేధాశక్తి పెంపొందుతుందని, గ్రంథాలయాల పాఠకుల సంఖ్య పెరిగేలా విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన పెంచాలన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. పుస్తకాలు చదవడం వల్ల జ్ఞానం పెరుగుతుందని, మంచి ఆలోచనా విధానం అలవడుతుందని తెలిపారు.
విద్యార్థులు గ్రంథాలయాలను సందర్శించి అక్కడ అందుబాటులో ఉన్న పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి ప్రేమలత, ఎంఈఓ వెంకటేశ్వరరావు, వ్యాఖ్యాత, ఉపాధ్యాయులు కయ్యాల శ్రీధరాచార్యులు, గ్రంథపాలకులు అమీనా, చిన్నబాబు, రామచంద్రం, ప్రత్యూష, అశోక్, లక్ష్మీనారాయణ, రాంబాబు, రాజమౌళి, సిబ్బంది అరుణ, లలిత, రజిత, లక్ష్మి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వచ్చే 20 ఏళ్ల పెట్టుబడుల్లో 'ఇండియా ఫస్ట్'!

న్యూఢిల్లీ: భారత్‌ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక శక్తిగా, స్వయం సమృద్ధి దేశంగా తీర్చిదిద్దాలంటే పారిశ్రామిక రంగం మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. రాబోయే 20 ఏళ్లలో పరిశ్రమలు తీసుకునే ప్రతి దీర్ఘకాలిక పెట్టుబడి నిర్ణయంలోనూ 'ఇండియా ఫస్ట్' అనే ఆలోచనే ప్రాతిపదికగా ఉండాలని సూచించారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో పెట్టుబడులను గణనీయంగా పెంచాలని, దేశీయ ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని కోరారు. దేశాభివృద్ధికి అవసరమైన సంస్కరణలపై పరిశ్రమల ప్రతినిధులు ఎలాంటి సంకోచం లేకుండా నేరుగా తనకు సూచనలు చేయవచ్చని స్పష్టం చేశారు. దిల్లీలో నిర్వహించిన ఫిక్కీ వార్షిక సర్వసభ్య సమావేశం, వార్షిక సదస్సులో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. 'భారత్ 2047' లక్ష్యంగా దేశ ఆర్థికాభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, అంతర్జాతీయ మార్కెట్లలో భారత స్థానం, స్వదేశీ తయారీ వంటి అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. పరిశ్రమలు, రైతులు, చిన్న వ్యాపారులు, సంపద సృష్టికర్తలు, పన్నులు చెల్లించే వారిని గౌరవించినప్పుడే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

గాంధీజీ స్వదేశీ సందేశాన్ని గుర్తుచేస్తూ..

దేశీయ ఉత్పత్తులు, స్వయం సమృద్ధి గురించి మహాత్మాగాంధీ 1930లో ఇచ్చిన సందేశాన్ని ప్రధాని ఈ సందర్భంగా గుర్తుచేశారు. దాదాపు వందేళ్లు గడిచినా స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలనే సందేశాన్ని మళ్లీ చెప్పాల్సిన పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. భారత పరిశ్రమలు దేశీయంగా తయారయ్యే వస్తువుల నాణ్యతను పెంచి, అంతర్జాతీయ మార్కెట్లలో పోటీపడే స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు.
విదేశీ ఉత్పత్తులపై ఆధారపడటాన్ని తగ్గించి, స్వదేశీ తయారీ సామర్థ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే రెండు దశాబ్దాల్లో దేశ ఆర్థిక భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పరిశ్రమలు పెట్టుబడులు పెట్టాలని కోరారు.

పరిశ్రమలకు మిత్రుడిగా ప్రభుత్వం

గత ప్రభుత్వాల సమయంలో పరిశ్రమలు ఎదుర్కొన్న అనుభవాలు అంత సానుకూలంగా ఉండేవి కావని మోదీ వ్యాఖ్యానించారు. ఆ ప్రభావం ఇప్పటికీ పరిశ్రమలకు, ప్రభుత్వానికి మధ్య సంబంధాల్లో కనిపిస్తోందని అన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం పరిశ్రమలను భాగస్వాములుగా, మిత్రులుగా చూస్తోందని స్పష్టం చేశారు. దేశాభివృద్ధికి ఇంకా ఆధునిక సాంకేతికతతో భారీ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని పరిశ్రమలకు సూచించారు. దిగుమతులపై ఆధారపడటం తగ్గితే ఔషధ రంగంలో భారత్ మరింత బలపడుతుందని చెప్పారు.



ఎలాంటి విధానపరమైన మార్పులు అవసరమో పరిశ్రమల ప్రతినిధులు బహిరంగంగా తెలియజేయాలని కోరారు. భయం, సంకోచం లేకుండా నేరుగా తనకు లేఖలు రాయవచ్చని చెప్పారు. పరిశ్రమల నుంచి వచ్చే నిర్మాణాత్మక సూచనలను ప్రభుత్వం స్వీకరించేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు.

వ్యవసాయ అనుబంధ రంగాల్లో భారీ పెట్టుబడులు

దేశ ఆర్థికాభివృద్ధిలో వ్యవసాయ రంగం కీలకమని, ఈ రంగంలో పరిశ్రమలు మరింత పెట్టుబడులు పెట్టాలని ప్రధాని సూచించారు. అంతర్జాతీయ మార్కెట్లలో భారతీయ వ్యవసాయ ఉత్పత్తులకు ఏయే దేశాల్లో డిమాండ్ ఉందో గుర్తించి, అందుకు అనుగుణంగా ఉత్పత్తి ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. విదేశీ మార్కెట్ల అవసరాలకు అనుగుణంగా రైతుల నుంచి పంటలను సేకరించే పటిష్ఠమైన వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. నిల్వ, ప్రాసెసింగ్, రవాణా, మార్కెటింగ్ రంగాల్లో పెట్టుబడులు పెరిగితే రైతులకు మెరుగైన ఆదాయం లభించడంతో పాటు భారతీయ వ్యవసాయ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు వస్తుందని అభిప్రాయపడ్డారు.

ఔషధ తయారీలో దిగుమతులపై ఆధారమెందుకు?

ఔషధ తయారీ రంగంలో భారత్ మరింత స్వయం సమృద్ధి సాధించాలని మోదీ పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలకు మందులు సరఫరా చేసే స్థాయిలో భారత్ ఎదిగినప్పటికీ, ఔషధ తయారీకి అవసరమైన కీలక ముడి పదార్థాల విషయంలో విదేశాలపై ఆధారపడాల్సి వస్తోందని గుర్తుచేశారు. యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రీడియెంట్స్ బల్క్ డ్రగ్స్, ఔషధ తయారీలో ఉపయోగించే ఇతర మధ్యవర్తి పదార్థాలను భారీగా దిగుమతి చేసుకుంటున్నామని పేర్కొన్నారు. వీటిలో దేశీయంగా తయారు చేయగలిగే ఉత్పత్తులను గుర్తించి, ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ
గత వందేళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొందని మోదీ వివరించారు. లైసెన్స్ కోటా రాజ్, జాతీయీకరణ విధానాల నుంచి ఒక దశలో ప్రపంచంలోని బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా గుర్తింపు పొందిన పరిస్థితులను ప్రస్తావించారు. గత 12--13 ఏళ్లలో ప్రజలు, రైతులు, యువత, కార్మికులు, పారిశ్రామిక రంగం చేసిన కృషితో దేశ ఆర్థిక పరిస్థితి గణనీయంగా మారిందని చెప్పారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగుతోందని, దాదాపు 7 శాతం వృద్ధిని నమోదు చేయవచ్చని అంతర్జాతీయ సంస్థలు అంచనా వేస్తున్నాయని తెలిపారు.
ఏళ్లలో సుమారు 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని ప్రధాని పేర్కొన్నారు.

ఉద్యోగుల జీతాలు పెంచారా?

పన్నుల విధానంలో ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులను ప్రస్తావిస్తూ పరిశ్రమలకు మోదీ కీలక ప్రశ్న సంధించారు. 2014లో 30 శాతంగా ఉన్న ప్రాథమిక కార్పొరేట్ పన్ను రేటును 22 శాతానికి తగ్గించినట్లు తెలిపారు. వ్యక్తిగత ఆదాయపు పన్ను విధానంలోనూ సంస్కరణలు చేపట్టామని, కొత్త పన్ను విధానంలో ఏడాదికి రూ.12 లక్షల వరకు ఆదాయంపై పన్ను భారం లేకుండా చేశామని వివరించారు. పన్ను రిటర్నుల దాఖలు, రిఫండ్ ప్రక్రియలను సులభతరం చేశామని పేర్కొన్నారు. గతంలో పన్ను వాపసు రావడానికి నెలల సమయం పట్టేదని, ఇప్పుడు అనేక సందర్భాల్లో వారంలోపే రిఫండ్ అందుతోందని చెప్పారు. అయితే ప్రభుత్వం కార్పొరేట్ పన్నులను తగ్గించినప్పుడు పరిశ్రమలు తమ ఉద్యోగుల సంఖ్యను పెంచాయా? వారి వేతనాలను కూడా పెంచాయా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం కల్పిస్తున్న పన్ను రాయితీల ప్రయోజనాలు కేవలం సంస్థలకే పరిమితం కాకుండా ఉద్యోగులకు, కార్మికులకు కూడా చేరాలని సూచించారు. పరిశ్రమల అభివృద్ధితో పాటు ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.

ఐదేళ్లుగా మరమ్మతులకు నోచుకోని 11 కేవీ విద్యుత్ లైన్

-పంట పొలాల్లో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు.. రైతుల్లో ఆందోళన

-అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని రైతుల విజ్ఞప్తి

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి నవంబర్ (20):

పంట పొలాల మీదుగా వెళ్తున్న 11 కేవీ త్రీ ఫేజ్ విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ రైతులకు ప్రాణసంకటంగా మారుతున్నాయని బిజిలిపూర్ గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా ఈ సమస్యను విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టకపోవడంపై వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి చెందిన రైతులు ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్,కృష్ణ యాదవ్ వ్యవసాయ పొలాల మీదుగా వెళ్లే 11 కేవీ త్రీ ఫేజ్ విద్యుత్ లైన్‌తో పాటు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద సమస్యలు నెలకొన్నాయని తెలిపారు.విద్యుత్ తీగలు ప్రమాదకరంగా కిందకు వేలాడుతుండటంతో వ్యవసాయ పనులు నిర్వహించే సమయంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నామని పేర్కొన్నారు.ముఖ్యంగా పంట కోతల సమయంలో హార్వెస్టర్లను పొలాల్లోకి తీసుకెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వేలాడుతున్న విద్యుత్ తీగల వల్ల ప్రాణాపాయం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని గత ఐదేళ్లుగా సంబంధిత విద్యుత్ శాఖ ఏఈకి పలుమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆరోపించారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేసి, ట్రాన్స్‌ఫార్మర్ సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.





సైనిక చర్యపై రాజకీయ రగడ

సిమ్లా: హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో రెవెన్యూ మంత్రి జగత్ సింగ్ నేగి చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారానికి దారితీశాయి. రాఫెల్ ఫైటర్ జెట్ల కొనుగోలు ధరపై అవినీతి ఆరోపణలు చేస్తూ..'ఆపరేషన్ సిందూర్' సమయంలో సైన్యం, రాఫెల్ పనితీరుపై ఆయన చేసిన వ్యాఖ్యలపై గురువారం సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. మంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష బీజేపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. అసెంబ్లీ చర్చ సందర్భంగా మంత్రి జగత్ సింగ్ నేగి మాట్లాడుతూ.. రూ. 700 కోట్ల విలువైన రాఫెల్ యుద్ధ విమానాన్ని రూ. 2,300 కోట్లకు కొనుగోలు చేశారని, ఆ కొనుగోళ్లలో అవినీతి జరిగిందని ఆరోపించారు. అదేమైనా బంగారు, వెండి జెట్టా? అని ప్రశ్నిస్తూ.. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌పై అనుకున్న స్థాయిలో ఒత్తిడి తీసుకురాలేకపోయామని, పైగా మనకే కఠిన పరిస్థితులు ఎదురయ్యాయనే అర్థంలో వ్యాఖ్యానించారు.

అసెంబ్లీలో రగడ.. బీజేపీ వాకౌట్

మంత్రి వ్యాఖ్యలపై గురువారం అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష బీజేపీ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్, భారత సైన్యంపై చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని, మంత్రి బహిరంగ క్షమాపణ చెప్పాలని పట్టుబట్టారు. దీనిపై స్పందించిన మంత్రి జగత్ సింగ్ నేగి క్షమాపణ చెప్పేందుకు నిరాకరించారు. నవంబర్ 18 నాటి అసెంబ్లీ చర్చల రికార్డు కాపీని సభ ముందు ఉంచుతూ.. తాను తప్పుగా ఏమీ మాట్లాడలేదని, అప్పట్లోనే అభ్యంతరం చెప్పకుండా ఇప్పుడు క్షమాపణ ఎందుకు కోరుతున్నారని ప్రశ్నించారు. మంత్రి సమాధానంతో అసంతృప్తి వ్యక్తం చేసిన బీజేపీ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. సభ బయట, సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ తీవ్రంగా స్పందించారు. సైన్యం శౌర్యాన్ని, ఆపరేషన్ సిందూర్‌ను కించపరిచేలా మాట్లాడటం శోచనీయమని పేర్కొంటూ, ఈ వ్యాఖ్యలను ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు సమర్థిస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. బీజేపీ రాజ్యసభ సభ్యుడు హర్ష్ మహాజన్ కూడా మంత్రి వ్యాఖ్యలను ఖండిస్తూ, జాతీయ భద్రత, రక్షణ అంశాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

పహల్గామ్ దాడి

గతేడాది (2025) ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ సమీపంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు. మతపరమైన ఉద్రిక్తతలు రేకెత్తించడం, కాశ్మీర్ పర్యాటక రంగం ద్వారా నెలకొన్న ప్రశాంతతను దెబ్బతీయడం లక్ష్యంగా ఈ దాడి జరిగిందని అధికారులు పేర్కొన్నారు. దీనికి లష్కర్-ఎ-తొయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ బాధ్యత వహించింది. ఈ ఘటనకు ప్రతిస్పందనగా భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై దాడులు నిర్వహించడంతో పాటు, సరిహద్దుల్లో నిఘా, భద్రతా చర్యలను ముమ్మరం చేసింది. సింధు జల ఒప్పందం నిలిపివేత వంటి కఠిన దౌత్య నిర్ణయాలకు దారితీసిన ఈ పరిణామాలు, కాశ్మీర్ పర్యాటకంపై తాత్కాలిక ప్రభావం చూపినప్పటికీ, ఉగ్రవాదంపై దేశవ్యాప్తంగా ఐక్యతను, కఠిన వైఖరిని చాటిచెప్పాయి.

భారత ప్రజాస్వామ్యం పవిత్రమైనది..

న్యూఢిల్లీ: భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని, ఎన్నికల్లో ఎదురయ్యే సవాళ్లు, ఓటములు ఉన్నప్పటికీ పోరాటాన్ని కొనసాగిస్తామని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవస్థలో లోపాలు ఉన్నాయనే కారణంతో ప్రతిపక్షాలు ఎన్నికలను బహిష్కరిస్తే దేశ ప్రజాస్వామ్యానికి ముగింపు పలికినట్లేనని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సమస్యలున్నాయని ఆరోపిస్తూ ఎన్నికలకు దూరంగా ఉండటం తమ పార్టీ విధానం కాదని తేల్చిచెప్పారు. రెండు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా చికాగో విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియపై తమకు ఉన్న అభ్యంతరాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, ప్రజాస్వామ్య వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనకుండా ఉంటే ప్రజలకు తమ గొంతు వినిపించే అవకాశం కోల్పోతామని అభిప్రాయపడ్డారు.

ఎన్నికల బహిష్కరణకు కాంగ్రెస్ వ్యతిరేకం

ఎన్నికల వ్యవస్థలో లోపాలు ఉన్నాయన్న ఆరోపణలతో ఎన్నికలను బహిష్కరిస్తే భారత ప్రజాస్వామ్యం అంతమవుతుందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఎన్నికల వ్యవస్థపై తీవ్ర ఆరోపణలు చేయాలంటే తమ వద్ద 100, 200, 300 శాతం కచ్చితమైన ఆధారాలు ఉండాలని వ్యాఖ్యానించారు. పార్టీ కార్యకర్తలకు ఎన్నికల్లో పాల్గొనవద్దని పిలుపునిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించుకున్న క్షణమే ప్రజాస్వామ్య ప్రక్రియకు నష్టం జరుగుతుందని అన్నారు. భారత ప్రజాస్వామ్యాన్ని అంతం చేయడం కాంగ్రెస్ లక్ష్యం కాదని స్పష్టం చేశారు.
ప్రస్తుతం ఎన్నికల వ్యవస్థలో ఏం జరుగుతోందో ప్రజలకు వివరించడం, ఎదురయ్యే రాజకీయ ఓటములను భరిస్తూనే పోరాటం కొనసాగించడం తమ వ్యూహమని వెల్లడించారు. ప్రజలు వ్యవస్థలోని సమస్యలను పూర్తిగా గుర్తించే వరకు తమ పోరాటం ఆగదని పేర్కొన్నారు.

గ్రూప్ రిజర్వేషన్లపై బెర్త్‌ల పరిమితి తొలగింపు..

సమూహాలుగా ప్రయాణించే ప్రయాణికుల కోసం సౌత్ వెస్ట్రన్ రైల్వే (ఎస్‌డబ్ల్యూఆర్) కీలక నిర్ణయం తీసుకుంది. వివాహాలు, విద్యా విహారయాత్రలు, తీర్థయాత్రలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల కోసం ప్రయాణించే వారి సౌకర్యార్థం బల్క్ (గ్రూప్) టికెట్ బుకింగ్ నిబంధనలను సవరించింది. పాత నిబంధనల స్థానంలో కొత్త మార్గదర్శకాలను అమల్లోకి తెచ్చినట్లు ఎస్‌డబ్ల్యూఆర్ చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ మంజునాథ్ కనమడి వెల్లడించారు.

యుద్ధాల వేళ భారత్ శాంతి సందేశం!

ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ చూసినా యుద్ధాలు, ఉద్రిక్తతలు, అశాంతిపైనే చర్చలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో భారత్ మాత్రం సాంస్కృతిక, నాగరికత సంబంధాలపై సంభాషణలు జరుపుతోందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచ శాంతికి ఈ సాంస్కృతిక అనుబంధాలే బలమైన భరోసాగా నిలుస్తాయని ఉద్ఘాటించారు. శుక్రవారం సాయంత్రం దిల్లీలోని చారిత్రాత్మక పురానా ఖిలా వేదికగా తొలి షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సివిలైజేషన్ డైలాగ్ ఫోరంను ప్రధాని ప్రారంభించి ప్రసంగించారు.

పురానా ఖిలా వేదికగా ఆధ్యాత్మిక, సాంస్కృతిక సందేశం

మహాభారత కాలం నాటి విశేష చరిత్ర కలిగిన పురానా ఖిలా ఈ నాగరికత సంభాషణలకు సరైన వేదిక అని మోదీ కొనియాడారు. ప్రారంభోత్సవంలో ప్రదర్శించిన వేద మంత్రోచ్ఛారణలు, బౌద్ధ శాస్త్రం, హనుమంతుడి ప్రయాణ ఘట్టాలు వంటివి భారత సంస్కృతిని ప్రతిబింబించడమే కాకుండా యావత్ మానవాళికి ప్రేమ, ఐక్యత సందేశాన్ని అందించాయని ప్రధాని అన్నారు. 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ఎస్సీఓ కూటమి ఇప్పటివరకు భద్రత, ఆర్థిక, కనెక్టివిటీ రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసిందని, ఇప్పుడు సాంస్కృతిక సహకారం సభ్య దేశాల మధ్య బంధాల్ని మరింత దృఢంగా మారుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2025లో చైనాలోని టియాంజిన్‌లో జరిగిన ఎస్సీఓ సదస్సులో ప్రధాని మోదీ చేసిన ప్రతిపాదన మేరకు, కేంద్ర సాంస్కృతిక, విదేశాంగ శాఖల ఆధ్వర్యంలో నవంబర్ 20 నుంచి 22 వరకు ఈ 3 రోజుల సదస్సు జరుగుతోంది.

ఎస్సీఓ దేశాలకు మోదీ కీలక ప్రతిపాదనలు

సభ్య దేశాల మధ్య సాంస్కృతిక వారసత్వాన్ని కొత్త తరానికి అందించడానికి ప్రధాని మోదీ పలు కీలక సూచనలు చేశారు.



ప్రాచీన గ్రంథాల డిజిటలీకరణ, ఏఐ ట్రాన్స్‌లేషన్- మ్యూజియంలు, గ్రంథాలయాల్లోని వేలాది ఏళ్ల నాటి తాళపత్ర గ్రంథాలు, అరుదైన చారిత్రక పత్రాల్ని డిజిటలైజ్ చేయాలని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) సాయంతో గొప్ప గొప్ప సాహిత్య గ్రంథాలను ఇతర భాషల్లోకి వేగంగా అనువదించి ప్రపంచానికి అందుబాటులోకి తీసుకురావాలి. ఈ అమూల్యమైన సంపదను డిజిటలైజేషన్ చేయడం, ప్రాచీన గ్రంథాలను వివిధ భాషల్లోకి అనువదించడం కోసం ఎస్సీఓ దేశాలన్నీ కలిసిగట్టుగా పనిచేయాలని సూచించారు.

ఉమ్మడిగా పరిశోధనలు- విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థల సంయుక్తంగా పరిశోధనలు నిర్వహించాలి. దీని ద్వారా ఉమ్మడి చరిత్రకు సంబంధించిన కొత్త విషయాల్ని వెలుగులోకి తీసుకురావొచ్చని అన్నారు. దీని వల్ల ప్రపంచంలోని ఏ ప్రాంతానికి చెందిన యువత అయినా మరో దేశ సాంస్కృతిక వారసత్వాన్ని మరింత లోతుగా తెలుసుకోగలుగుతారని వివరించారు. బౌద్ధ వారసత్వ, సిల్క్ రూట్ సర్క్యూట్లు- ఎస్సీఓ దేశాల్లో ఉన్న సిల్క్ రూట్స్, బౌద్ధ వారసత్వంతో ముడిపడిన ఎన్నో చారిత్రక ప్రదేశాలు ఉన్నాయని మోదీ గుర్తుచేశారు. ఈ ప్రాంతాల్ని అనుసంధానం చేస్తూ హెరిటేజ్ సర్క్యూట్లు, సాంస్కృతిక పర్యటక మార్గాల్ని అభివృద్ధి చేసే అవకాశాల్ని పరిశీలించాలని సూచించారు. ఉమ్మడి ప్రదర్శనలు, సాంస్కృతిక ఉత్సవాలు- సంయుక్త సాంస్కృతిక ఉత్సవాలు, కళాకారుల మార్పిడి కార్యక్రమాల ద్వారా వివిధ దేశాల కళలు, సంప్రదాయాలను కొత్త ప్రేక్షకులకు పరిచయం చేయవచ్చని చెప్పారు. తొలుత ఇక్కడ 'వసుధైవ కుటుంబకం- ప్రపంచమంతా ఒకే కుటుంబం' థీమ్‌తో సివిలైజేషన్స్ అన్ కన్వర్జేషన్ పేరుతో నృత్య, సంగీత ప్రదర్శన నిర్వహించారు. 'అస్తిత్వ- ది ఎసెన్స్ ఆఫ్ అవర్ ఎగ్జిస్టెన్స్' పేరుతో భారత పురావస్తు, సాహిత్య వారసత్వాన్ని తెలిపే ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇక్కడ క్రీస్తుపూర్వం 1200 నుంచి క్రీస్తుశకం 1200 వరకు దిల్లీ చరిత్రకు సంబంధించిన తవ్వకాల్లో లభించిన వస్తువులు, ఇతర నిర్మాణ అవశేషాలు, కళాఖండాలు ఇందులో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కూడా పాల్గొన్నారు. నాగరికతలు ఒంటరిగా కాకుండా సంభాషణల ద్వారానే అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. ఈ ఫోరమ్ సహకారంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తుందని వ్యాఖ్యానించారు. ఉమ్మడి వారసత్వాన్ని ఉమ్మడి కార్యచరణ ప్రణాళికగా మార్చుకోవాలని అన్నారు. నవంబర్ 20-22 వరకు భారత్ 3 రోజుల ఈ ఫోరంను నిర్వహిస్తోంది. నవంబర్ 21, 22 తేదీల్లో నాలుగు ప్రధాన అంశాలపై చర్చలు జరగనున్నాయి.

పట్టాలెక్కనున్న తొలి స్వదేశీ బుల్లెట్ ట్రైన్!

భారత రైల్వే చరిత్రలో మరో కీలక ఘట్టానికి రంగం సిద్ధమవుతోంది. దేశీయ పరిజ్ఞానంతో రూపొందుతున్న తొలి స్వదేశీ బుల్లెట్ రైలు త్వరలో పట్టాలెక్కనుంది. 'దీ28' పేరుతో తయారవుతున్న ఈ హైస్పీడ్ రైలుకు సంబంధించి 2027 మధ్య నాటికి ట్రాక్ ట్రయల్స్ ప్రారంభించాలని రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. అదే ఏడాది చివరి త్రైమాసికంలో తొలి వాణిజ్య సర్వీసును ప్రారంభించే అవకాశం ఉందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. తొలుత సూరత్--వాపి మధ్య సేవలు ప్రారంభించి, అనంతరం దశలవారీగా ముంబయి వరకు విస్తరించనున్నారు.

280 కి.మీ. వేగంతో పరుగులు

భారత్‌లో తయారవుతున్న తొలి స్వదేశీ బుల్లెట్ రైలుకు దీ28గా పేరు పెట్టారు. ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (×జఖీ), భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ (దీజుమీ) సంయుక్తంగా ఈ రైలును రూపొందిస్తున్నాయి. బెంగళూరులోని బీఈఎంఎల్ తయారీ కేంద్రంలో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. గంటకు 280 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా రైలును తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే తొలి బాడీ ఫ్రేమ్ నిర్మాణం పూర్తికాగా, ప్రస్తుతం నిర్మాణ నాణ్యత, సామర్థ్యాన్ని పరీక్షించే ప్రక్రియ కొనసాగుతోంది. 2027 మధ్యలో ట్రాక్ ట్రయల్స్ చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తదుపరి దశలో గంటకు 350 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే దీ35 రైలును అభివృద్ధి చేయాలని రైల్వే శాఖ భావిస్తోంది.

8 కోచ్‌లు.. 557 మంది ప్రయాణం

ఈ బుల్లెట్ రైలు సుమారు 202 మీటర్ల పొడవుతో ఎనిమిది కోచ్‌లను కలిగి ఉంటుంది. నాలుగు మోటార్ కార్లు, నాలుగు ట్రైలర్ కార్లతో నిర్మిస్తున్నారు. మొత్తం 557 మంది ప్రయాణించే సామర్థ్యం ఉంటుంది. ఇందులో ఏడు స్టాండర్డ్ క్లాస్ కోచ్‌లు, ఒక ఎగ్జిక్యూటివ్ క్లాస్ కోచ్ ఉంటాయి. స్టాండర్డ్ క్లాస్‌లో 3ఐ2 సీటింగ్, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లో 2ఐ2 సీటింగ్ ఏర్పాటు చేస్తున్నారు. రెండు వైపులా డ్రైవర్ క్యాబిన్లు, ఆపరేషన్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానమయ్యే ఆధునిక నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. అవసరాన్ని బట్టి



రెండు ఎనిమిది కోచ్‌ల రైళ్లను కలిపి 16 కోచ్‌లుగా కూడా నడిపే అవకాశం ఉంటుంది.

ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలు

భారతీయ ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా రైలు అంతర్గత నిర్మాణాన్ని రూపొందిస్తున్నారు. సౌకర్యవంతమైన సీట్లు, కాళ్లు చాపుకునేందుకు తగినంత స్థలం, ఎల్ఈడీ లైటింగ్, లగేజీ ర్యాకులు, మొబైల్, ల్యాప్‌టాప్ ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నారు. అత్యాధునిక బయో డైజెస్టర్ టాయిలెట్లు, విశాలమైన కిటికీలు, ఒక కోచ్ నుంచి మరో కోచ్‌లోకి సులభంగా వెళ్లేందుకు సీల్డ్ గ్యాంగ్‌వే సదుపాయం కల్పిస్తున్నారు.

ముంబయి-అహ్మదాబాద్ మధ్య ప్రయాణం వేగవంతం

ముంబయి--అహ్మదాబాద్ హైస్పీడ్ రైలు కారిడార్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది. ప్రస్తుతం రోడ్డు మార్గంలో 8 నుంచి 9 గంటలు పడుతుండగా, బుల్లెట్ రైలు ద్వారా సుమారు గంటా 58 నిమిషాల్లోనే చేరుకోవచ్చని రైల్వే మంత్రి వెల్లడించారు. తొలుత సూరత్--వాపి మధ్య సర్వీసులు ప్రారంభించి, అనంతరం మిగిలిన మార్గాన్ని దశలవారీగా అందుబాటులోకి తీసుకురానున్నారు.

2017లో ప్రాజెక్టుకు శ్రీకారం

ముంబయి--అహ్మదాబాద్ హైస్పీడ్ రైలు ప్రాజెక్టుకు 2017 సెప్టెంబరులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జపాన్ ప్రధాని షింజో అబే సమక్షంలో పునాది పడింది. ఈ ప్రాజెక్టుకు జపాన్ తన హైస్పీడ్ రైలు సాంకేతికతను అందిస్తోంది. స్వదేశీ రైలు తయారీతో పాటు ఆధునిక రైల్వే సాంకేతికతలో భారత్ సామర్థ్యాన్ని పెంచుకునే దిశగా ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది.

భారత్‌తో వాణిజ్య ఒప్పందాలకు ప్రపంచ దేశాల ఆసక్తి

భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్‌టీఏ) కుదుర్చుకునేందుకు ప్రపంచంలోని పలు దేశాలు ఆసక్తి చూపుతున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. అంతర్జాతీయ భాగస్వాములు భారత మార్కెట్‌లోకి ప్రవేశాన్ని విస్తరించుకోవడంతో పాటు, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. తాను ఏ దేశానికి వెళ్లినా భారత్‌తో ఎఫ్‌టీఏ కుదుర్చుకోవాలనే అభ్యర్థనలు వస్తున్నాయని చెప్పారు. దిల్లీలో జరిగిన ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) వార్షిక సర్వసభ్య సమావేశం ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ఈజిప్ట్, ఇటలీ నుంచి ఆసక్తి

తాను ఇటీవల ఈజిప్టులో పర్యటించినప్పుడు ఇరు దేశాల అధికార బృందాలు సమావేశమయ్యాయని గోయల్ వెల్లడించారు. ఎఫ్‌టీఏ అవకాశాలను పరిశీలించి, తదుపరి విధివిధానాలను ఖరారు చేయాలని ఇరు దేశాలు తమ అధికారులను కోరినట్లు తెలిపారు. ఇటలీ కూడా భారత్‌తో వాణిజ్య ఒప్పందానికి ఆసక్తి చూపుతోందన్నారు. భారత్--యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య కుదిరే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు, అమలు కోసం అక్కడి వ్యాపార వర్గాలు ఎదురుచూస్తున్నాయని పేర్కొన్నారు. పెరుగుతున్న వాణిజ్య ఒప్పందాల నెట్‌వర్క్ భారతీయ సంస్థలకు అంతర్జాతీయ మార్కెట్లలో కొత్త అవకాశాలను కల్పిస్తోందని వివరించారు.

85 ట్రిలియన్ డాలర్ల మార్కెట్లకు చేరువ

ప్రపంచ మార్కెట్లలో భారతదేశ ప్రాధాన్యతను పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పీయూష్ గోయల్ తెలిపారు.

ప్రస్తుతం భారత్ కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాల పరిధిలో సుమారు 70 ట్రిలియన్ డాలర్ల విలువైన ప్రపంచ మార్కెట్లు ఉన్నాయని చెప్పారు. 2014కు ముందు ఈ విలువ 10 ట్రిలియన్ డాలర్లుగా ఉండేదని పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుంచి ఏడాదిన్నర కాలంలో మరో 8--9 ద్వైపాక్షిక ఒప్పందాలు కుదిరితే అదనంగా 15 ట్రిలియన్ డాలర్ల మార్కెట్లకు అవకాశం ఏర్పడుతుందని అంచనా వేశారు. దీంతో మొత్తం 85 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ల పరిధిలోకి భారత్ చేరుతుందని, ఇది ప్రపంచ జీడీపీలో సుమారు 76 శాతానికి సమానమని వివరించారు. ఇతర ఆర్థిక వ్యవస్థలపై భారత్ ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని, అదే సమయంలో ప్రపంచ దేశాలు భారత్‌పై ఆధారపడేలా దేశ ఆర్థిక, వాణిజ్య విధానాలను అభివృద్ధి చేసుకోవాలని గోయల్ అభిప్రాయపడ్డారు.

చిన్న వ్యాపారులు, రైతులకూ ప్రయోజనాలు

వాణిజ్య ఒప్పందాల ప్రయోజనాలు కేవలం పెద్ద కంపెనీలకే పరిమితం కాకుండా చిరు వ్యాపారులు, రైతులు, చేతివృత్తులవారు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు కూడా అందాలని గోయల్ స్పష్టం చేశారు. ఈ ఒప్పందాలు భారతీయ వ్యాపారాలకు కొత్త అవకాశాలను తెరుస్తాయని చెప్పారు. విదేశీ మార్కెట్లతో భారతీయ సంస్థలకు అనుసంధానం కల్పించేలా ఫిక్కీ తన అంతర్జాతీయ పరిధిని మరింత విస్తరించాలని సూచించారు. దేశీయ వ్యాపారాలకు, అంతర్జాతీయ అవకాశాలకు మధ్య పారిశ్రామిక మండలి వారధిగా నిలవాలని పిలుపునిచ్చారు. అమెరికాకు చెందిన పలు కంపెనీలు భారత్‌లో డిజైన్, పరిశోధన కార్యకలాపాలను విస్తరించాలని యోచిస్తున్నాయని పీయూష్ గోయల్ తెలిపారు. దేశంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) ఏర్పాటుపైనా ఆసక్తి చూపుతున్నాయని వెల్లడించారు. దిల్లీలో గురువారం జరిగిన 23వ ఇండో--యూఎస్ ఎకనామిక్ సమ్మిట్ ముగింపు సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో అందుబాటులో ఉన్న నైపుణ్యం కలిగిన మానవ వనరులను వినియోగించుకుని తమ వ్యాపార ప్రక్రియల నిర్వహణ కార్యకలాపాలను కూడా విస్తరించాలని కొన్ని అమెరికా కంపెనీలు భావిస్తున్నాయని చెప్పారు.

2027లో క్వాడ్ బిజినెస్ లీడర్స్ ఫోరమ్

మొట్టమొదటి క్వాడ్ బిజినెస్ లీడర్స్ ఫోరమ్ నిర్వహణకు భారతీయ వ్యాపార ప్రతినిధులను ఒకచోట చేర్చడంలో ఇండో-అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇతర పారిశ్రామిక సంస్థలు సహకరిస్తాయని ఆశిస్తున్నట్లు గోయల్ తెలిపారు. వ్యాపారవేత్తలు, ప్రభుత్వ అధికారులు, విధాన నిపుణులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి వాణిజ్య భాగస్వామ్యాలను ప్రోత్సహించడమే ఈ ఫోరమ్ లక్ష్యమని పేర్కొన్నారు. 2027 ప్రారంభంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నాలుగు క్వాడ్ దేశాలు నవంబర్ 17న మనీలాలో ప్రకటించాయని వివరించారు.

ఎవరి ఆకలి తీరడం లేదో దేశానికి తెలుసు!

ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. పారిశ్రామికవేత్తలకు పన్ను రాయితీలు కల్పించినప్పటికీ ఉద్యోగుల జీతాలు పెంచడం, కొత్త ఉద్యోగాల కల్పనలో ఆశించిన స్థాయిలో ఫలితాలు కనిపించడం లేదన్న ప్రధాని వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. అసలు ఎవరి ఆకలి తీరడం లేదో దేశ ప్రజలకు తెలుసంటూ ఎక్స్ వేదికగా ఘాటు విమర్శలు చేశారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలు, కార్పొరేట్ రంగానికి కల్పిస్తున్న ప్రయోజనాలపై ప్రశ్నలు సంధించారు.

మోదీ వ్యాఖ్యలకు రాహుల్ కౌంటర్

దిల్లీలో జరిగిన ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) శతాబ్ది సదస్సులో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పందించారు. పారిశ్రామికవేత్తలపై ప్రధాని చేసిన వ్యాఖ్యలు వారి తప్పులను ఎత్తిచూపడం కాదని, ప్రభుత్వ వైఫల్యాలను బయటపెట్టినట్లుగా ఉన్నాయని విమర్శించారు. విమానాశ్రయాలు, ఓడరేవులు, గనులు, అడవులు, విద్యుత్, బొగ్గు, రహదారులు వంటి కీలక రంగాలు కొందరి చేతుల్లో కేంద్రీకృతమయ్యాయని ఆరోపించారు. ఇంతటి ప్రయోజనాలు పొందుతున్న సంస్థలు ఎన్ని ఉద్యోగాలు కల్పించాయని ప్రశ్నించారు.

చిన్న పరిశ్రమలకు ఇబ్బందులు: రాహుల్

ఉపాధి కల్పనలో కీలక పాత్ర పోషించే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ విధానాల వల్ల తీవ్రంగా దెబ్బతిన్నాయని రాహుల్ ఆరోపించారు. గుత్తాధిపత్య ధోరణుల వల్ల మార్కెట్‌లో పోటీ తగ్గి, ధరలు పెరిగే పరిస్థితి ఏర్పడుతోందని అభిప్రాయపడ్డారు. ద్రవ్యోల్బణంతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత ప్రభుత్వ విధానాల పట్ల అసంతృప్తితో ఉన్నారని విమర్శించారు.

ప్రతిపక్ష నేతలా మాట్లాడారు: ఖర్గే

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సైతం ప్రధాని వ్యాఖ్యలపై విమర్శలు గుప్పించారు. 12 ఏళ్ల పాలన తర్వాత తన ప్రభుత్వ వైఫల్యాలకు వ్యాపార వర్గాలను బాధ్యులను చేస్తూ మోదీ ప్రతిపక్ష నేతలా మాట్లాడారని ఎక్స్‌లో పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో అధిక వృద్ధి నమోదైందని చెబుతూ, ప్రస్తుత ప్రభుత్వం కొందరు పెట్టుబడిదారులకు దేశ వనరులను అప్పగిస్తోందని ఆరోపించారు. ఆరోగ్యకరమైన పోటీ లేకపోవడం వల్ల భారత ఉత్పత్తుల నాణ్యత, అంతర్జాతీయ బ్రాండ్ విలువ దెబ్బతింటున్నాయని విమర్శించారు.

మేక్ ఇన్ ఇండియాపై కాంగ్రెస్ విమర్శలు

దేశంలో ఉద్యోగావకాశాలు తగ్గడం, పొదుపులు క్షీణించడం, ద్రవ్యోల్బణం పెరగడం వంటి సమస్యలను ఖర్గే ప్రస్తావించారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిస్థితిపైనా ఆందోళన వ్యక్తం చేశారు. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదని, దిగుమతులపై ఆధారపడే పరిస్థితి పెరుగుతోందని విమర్శించారు. ఆర్థిక వ్యవస్థ కొందరి చేతుల్లో కేంద్రీకృతం కావడం దేశానికి నష్టదాయకమని వ్యాఖ్యానించారు.

పన్ను రాయితీలిచ్చినా ఉద్యోగాలేవి?

అంతకుముందు ఫిక్కీ సదస్సులో ప్రధాని మోదీ మాట్లాడుతూ, వ్యాపార అనుకూల వాతావరణాన్ని కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టిందని వివరించారు. 2014లో 30 శాతంగా ఉన్న ప్రాథమిక కార్పొరేట్ పన్ను రేటును 22 శాతానికి తగ్గించామని, వ్యక్తిగత ఆదాయపు పన్నులోనూ రాయితీలు కల్పించామని గుర్తుచేశారు. అయినప్పటికీ పారిశ్రామికవేత్తలు ఉద్యోగుల వేతనాలను పెంచడం, కొత్త ఉద్యోగాలను సృష్టించడంలో మరింత చొరవ చూపాలని సూచించారు.

కేంద్ర విధానాలపై జైరాం రమేశ్ విమర్శలు

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కూడా ప్రధాని వ్యాఖ్యలపై స్పందించారు. ద్రవ్యోల్బణం, ఉపాధి కల్పన, ప్రైవేటు పెట్టుబడుల అంశాల్లో ప్రభుత్వం ఆశించిన ఫలితాలు సాధించలేదని విమర్శించారు. సంపద సృష్టించే పారిశ్రామికవేత్తలపై ప్రధాని అసహనం వ్యక్తం చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. దర్యాప్తు సంస్థల చర్యలతో పరిశ్రమల్లో ఆందోళనకర వాతావరణం నెలకొందని, చిన్న వ్యాపారాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆరోపించారు.

దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగొద్దు

మరోవైపు నియోజకవర్గాల పునర్విభజన అంశంపైనా జైరాం రమేశ్ స్పందించారు. ఈ ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ కోరుతోందని తెలిపారు. లోక్‌సభ స్థానాల సంఖ్య 543గానే కొనసాగించాలని, రాష్ట్రాలవారీగా సీట్ల పంపిణీలో మార్పులు చేయకూడదని, మహిళలకు మూడో వంతు స్థానాలు కేటాయించాలని, ఈ ఏర్పాట్లపై 25 ఏళ్లపాటు ఎలాంటి మార్పులు ఉండకూడదని కాంగ్రెస్ ప్రతిపాదిస్తున్నట్లు వివరించారు. జనగణన అనంతరం రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యపరంగా నష్టం జరిగే అవకాశం ఉందని కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేస్తోందన్నారు. ఈ అంశంపై ఇండియా కూటమి పార్టీల మధ్య ఏకాభిప్రాయం ఉందని పేర్కొన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ముగింపు, శీతాకాల సమావేశాల నిర్వహణపై కూడా జైరాం రమేశ్ పలు ప్రశ్నలు లేవనెత్తారు

సీఈసీ, ఈసీ నియామక చట్టంపై రీకాల్ పిటిషన్ తిరస్కరణ!

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ల (ఈసీ) నియామక చట్టం చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్ల విచారణలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశాన్ని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం విచారిస్తుందని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. గతంలో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన భిన్నాభిప్రాయాల తీర్పును వెనక్కి తీసుకోవాలని కోరుతూ దాఖలైన రీకాల్ పిటిషన్‌ను విడిగా విచారించేందుకు నిరాకరించారు.

ఐదుగురు సభ్యుల ధర్మాసనం ముందుకే..

న్యాయవాది ప్రశాంత్ భూషణ్ దాఖలు చేసిన రీకాల్ పిటిషన్ సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు వచ్చింది. రీకాల్ దరఖాస్తు, రిఫరెన్స్ ఉత్తర్వులపై అభ్యంతరాలు, 2023 నాటి సీఈసీ, ఈసీల నియామక చట్టం రాజ్యాంగబద్ధత వంటి అంశాలన్నింటినీ ఐదుగురు సభ్యుల ధర్మాసనమే పరిశీలిస్తుందని సీజేఐ తెలిపారు. ఈ పిటిషన్‌ను తిరిగి పాత ధర్మాసనం ముందుకు పంపాలన్న ప్రశాంత్ భూషణ్ అభ్యర్థనను అంగీకరించలేదు.

న్యాయమూర్తి పదవీ విరమణ చేసినా విచారణ

గతంలో భిన్నాభిప్రాయం వ్యక్తం చేసిన న్యాయమూర్తుల్లో ఒకరు త్వరలో పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో రీకాల్ పిటిషన్‌ను వచ్చే వారంలోనే విచారించాలని ప్రశాంత్ భూషణ్ కోరారు. దీనిపై స్పందించిన సీజేఐ.. ధర్మాసనంలోని న్యాయమూర్తుల్లో ఒకరు పదవీ విరమణ చేసినా రాజ్యాంగ ధర్మాసనం ఈ అంశాన్ని విచారించవచ్చని స్పష్టం చేశారు. ఈ అంశాన్ని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ముందే లేవనెత్తాలని సూచించారు.

ద్విసభ్య ధర్మాసనంలో భిన్నాభిప్రాయాలు

సీఈసీ, ఈసీల నియామక ప్రక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను గతంలో జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. అయితే ఈ కేసును విస్తృత ధర్మాసనానికి నివేదించాలా? లేదా? అనే అంశంపై ఇద్దరు న్యాయమూర్తుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. జస్టిస్ దత్తా ఈ పిటిషన్లను ద్విసభ్య ధర్మాసనమే విచారించవచ్చని అభిప్రాయపడగా, రాజ్యాంగపరమైన కీలక అంశాలు ముడిపడి ఉన్నందున ఐదుగురు సభ్యుల ధర్మాసనం పరిశీలించాలని జస్టిస్ శర్మ పేర్కొన్నారు. 2023 నాటి చట్టం ప్రకారం సీఈసీ, ఈసీల ఎంపిక కమిటీలో ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ప్రధానమంత్రి నామినేట్ చేసిన కేంద్ర మంత్రి సభ్యులుగా ఉంటారు. గతంలో ఈ ఎంపిక ప్రక్రియలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఉన్న పాత్రను తొలగించడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్నికల సంఘం స్వతంత్రత, తటస్థతకు ఈ చట్టం విఘాతం కలిగిస్తోందని పిటిషనర్లు వాదిస్తున్నారు.

ఎన్నికల సంఘం స్వతంత్రతపై ప్రశ్నలు

జస్టిస్ దీపాంకర్ దత్తా తన అభిప్రాయంలో ఎన్నికల సంఘం స్వతంత్రత, తటస్థతపై ఆందోళనలు వ్యక్తం చేశారు. స్వేచ్ఛాయుత ఎన్నికలు నిర్వహించేందుకు 2023 చట్టం రాజ్యాంగ ప్రమాణాలకు అనుగుణంగా ఉందా? అనే ప్రశ్నను లేవనెత్తారు. మరోవైపు జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ ఈ అంశంలో కీలకమైన న్యాయపరమైన ప్రశ్నలు ఉన్నందున విస్తృత ధర్మాసనం పరిశీలన అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ భిన్నాభిప్రాయాల నేపథ్యంలోనే కేసు సీజేఐ ముందుకు వచ్చింది.

తెలంగాణలో బీజేపీ దూకుడు మొదలైంది

-మొదటిపేజీ తరువాయి

మారిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ దాదాపు 60 ఏళ్ల పాలనలో దేశాన్ని అభివృద్ధి పరంగా వెనక్కి నెట్టిందని, అనేక రంగాల్లో అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబం వ్యవహారాల గురించి దేశ ప్రజలకు పూర్తిగా తెలుసని వ్యాఖ్యానించారు.

తెలంగాణలో బీజేపీ అధికారమే లక్ష్యం

తెలంగాణలో బీజేపీకి ప్రజాదరణ పెరుగుతోందని కిషన్‌రెడ్డి అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ ఎనిమిది స్థానాలు ఎలా గెలుచుకుందో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అడగాలని వ్యాఖ్యానించారు. రానున్న రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తోందని, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై ప్రజల్లో అసంతృప్తి

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ రాజకీయ వ్యవహారాలతో ప్రజల ముందు తమ వైఖరిని బయటపెట్టుకుంటున్నాయని కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆ రెండు పార్టీలకు ఎందుకు ఓటు వేశామా అని ప్రజలు ఆలోచిస్తున్నారని వ్యాఖ్యానించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలోనూ, ప్రస్తుతం కాంగ్రెస్



పాలనలోనూ రాష్ట్రం అప్పుల భారాన్ని ఎదుర్కొంటోందని ఆరోపించారు. అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని దోపిడీకి గురిచేశాయని విమర్శించారు.

ప్రజా సమస్యలే బీజేపీ అజెండా

తెలంగాణలో ప్రజా సమస్యలను ప్రధానంగా తీసుకుని బీజేపీ ప్రజల్లోకి వెళ్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో చోటుచేసుకున్న పరిణామాలను ప్రజలకు వివరిస్తామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, అవినీతి అంశాలపై ప్రభుత్వాలను నిలదీస్తామని వెల్లడించారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ తెలంగాణను దోపిడీ చేశాయని, ప్రజలు వారి అవినీతి పాలనను అసహ్యించుకుంటున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాతే తెలంగాణలో బీజేపీ 8 పార్లమెంట్ స్థానాలను గెలుచుకుందని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనను నిశితంగా గమనిస్తున్నారని, ఆ రెండు పార్టీలపై విసుగు చెందారని పేర్కొన్నారు.

'మీలాగా మాకు మసిపూసి మారేడుకాయ చేసి మాట్లాడే శక్తి లేకపోవచ్చు.. కానీ ప్రజలకు సుపరిపాలన అందించే శక్తి ఉంది' అంటూ కాంగ్రెస్ నేతలపై వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణను దోపిడీ చేశాయని విమర్శించారు.

ఈ క్రమంలో బీజేపీ ఇక తన రాజకీయ ఆట మొదలుపెడుతుందని, రెండు పార్టీల సంగతి తేలుస్తామని కిషన్ రెడ్డి హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల మద్దతుతో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు

హైదరాబాద్ అంతటా నీటి కష్టాలు.. ఈ కాలనీలో మాత్రం నో టెన్షన్!

28 ఏళ్లుగా భూగర్భ జలాలకు భరోసా
ఇంటింటా ఇంకుడు గుంతలతో వర్షపు నీటి సంరక్షణ
60 అడుగుల లోపే పుష్కలంగా నీరు
ఇతర కాలనీలకు ఆదర్శంగా పద్మశాలి కాలనీ

హైదరాబాద్: నగరంలో వేసవి వచ్చిందంటే చాలు.. తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటారు. వర్షాలు తగ్గినా, ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితులు ప్రభావం చూపినా నీటి సమస్య మరింత తీవ్రమవుతుంది. అయితే ముషీరాబాద్ నియోజకవర్గం భోలక్‌పూర్ డివిజన్‌లోని పద్మశాలి కాలనీ వాసులు మాత్రం ఈ సమస్యను చాలావరకు అధిగమించారు. వర్షపు ప్రతి బొట్టును ఒడిసిపట్టి భూగర్భ జలాలను కాపాడుకుంటున్నారు. ఇంటింటా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడంతో ఇక్కడ బోర్లలో నీరు అందుబాటులో ఉంటోందని స్థానికులు చెబుతున్నారు.

ఎల్‌నినో ప్రభావాన్నీ తట్టుకునేలా..

పద్మశాలి కాలనీలోని దాదాపు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకున్నారు. భవనాలపై పడే వర్షపు నీటిని ప్రత్యేక పైపుల ద్వారా నేరుగా ఇంకుడు గుంతల్లోకి మళ్లిస్తున్నారు. దీంతో వర్షపు నీరు వృథాగా బయటకు వెళ్లకుండా భూమిలోకి ఇంకుతోంది. ఫలితంగా భూగర్భ జలమట్టం నిలకడగా ఉంటోందని కాలనీవాసులు వివరిస్తున్నారు. ప్రస్తుతం నగరంలోని పలు ప్రాంతాల్లో నీటి కొరత సమస్య ఎదురవుతున్నా, తమ కాలనీలో మాత్రం బోర్ల ద్వారా నీరు అందుబాటులో ఉంటోందని చెబుతున్నారు. ఇక్కడ 60 అడుగుల లోపే బోర్లకు నీరు పడుతుండటం విశేషం.

28 ఏళ్ల క్రితమే మొదలైన ప్రయత్నం

పద్మశాలి కాలనీలో మొత్తం 144 ఇళ్లు, సుమారు 600 కుటుంబాలు నివసిస్తున్నాయి. రెండు వేలకు పైగా జనాభా ఉన్న ఈ ప్రాంతంలో ఒకప్పుడు నీటి ఇబ్బందులు తీవ్రంగా ఉండేవని స్థానికులు గుర్తుచేసుకుంటున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కాలనీ సంక్షేమ సంఘం కార్యదర్శి ఆంజనేయులు అప్పట్లో ఇంకుడు గుంతల ప్రాముఖ్యతను



ప్రజలకు వివరించారు. ఆయన చొరవతో 1998 జులై 31న తొలిసారిగా ఐదు ఇళ్లలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేశారు. వాటి ద్వారా మంచి ఫలితాలు రావడంతో ఇతర కుటుంబాలూ ముందుకొచ్చాయి. 2006 నాటికి కాలనీలోని 70 శాతం ఇళ్లలో ఇంకుడు గుంతలు నిర్మించారు.

నేటికీ తగ్గని భూగర్భ జలమట్టం

ఇంకుడు గుంతల ఏర్పాటు తర్వాత కాలనీలో భూగర్భ జలాల పరిస్థితి మెరుగుపడిందని స్థానికులు చెబుతున్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు తమ ప్రాంతంలో బోర్లు ఎండిపోవడం వంటి పరిస్థితులు ఎదురుకాలేదని పేర్కొంటున్నారు. ప్రతి వర్షాకాలానికి ముందు ఇంకుడు గుంతలను శుభ్రం చేసి, అవసరమైన మరమ్మతులు చేపడుతున్నారు. వర్షపు నీరు సక్రమంగా భూమిలోకి ఇంకేలా వాటిని పునరుద్ధరిస్తున్నారు.

నీటి పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత

నీటి సంరక్షణను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని పద్మశాలి కాలనీ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు సూచించారు. నీటిని పొదుపుగా వినియోగిస్తూ వృథాను అరికట్టాలని కోరారు. ఇళ్లు, వాహనాలను శుభ్రం చేసేందుకు పైపుల ద్వారా నీటిని వృథా చేయకుండా బకెట్లను ఉపయోగించడం మంచిదని తెలిపారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుంటే భూగర్భ జలాలను సంరక్షించుకోవచ్చని పేర్కొన్నారు. నీటి సంరక్షణకు పెద్ద పెద్ద ప్రాజెక్టులే అవసరం లేదని.. ప్రతి ఇంటి నుంచి చిన్న ప్రయత్నం మొదలైతే కాలనీల నీటి సమస్యను తగ్గించుకోవచ్చని పద్మశాలి కాలనీ అనుభవం చెబుతోంది.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ సిద్ధం!

రాష్ట్రవ్యాప్తంగా 20 వేదికలు.. 27 క్రీడాంశాల్లో పోటీలు
హైదరాబాద్‌తో పాటు ఐదు జిల్లాల్లో నిర్వహణ
రూ.220 కోట్లతో ఏర్పాట్లు
డిసెంబరు 11 నుంచి 22 వరకు ఎనిమిదో ఎడిషన్

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ పోటీల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 20 వేదికలను ఖరారు చేశారు. మొత్తం 27 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. హైదరాబాద్‌తో పాటు హన్మకొండ, ఖమ్మం, నిజామాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్ జిల్లాల్లో క్రీడా వేదికలను సిద్ధం చేస్తున్నారు. ఈ పోటీల నిర్వహణ కోసం ప్రభుత్వం సుమారు రూ.220 కోట్లు ఖర్చు చేయనున్నట్లు సమాచారం.

హైదరాబాద్‌లో ప్రధాన క్రీడా వేదికలు

ఖేలో ఇండియా పోటీల కోసం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియం, ఉస్మానియా యూనివర్సిటీ, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియం, పీజేఆర్ స్టేడియం, ఆరాస్కిలో తదితర క్రీడా ప్రాంగణాలను సిద్ధం చేస్తున్నారు. క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వసతి, రవాణా, భద్రత వంటి ఏర్పాట్లపై ప్రభుత్వం దృష్టి సారించింది. రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లోనూ పోటీల నిర్వహణకు అనువైన వేదికలను గుర్తించింది.

ప్రధాని మోదీకి సీఎం ఆహ్వానం

డిసెంబరులో నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ప్రారంభ, ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను అందజేయడంతో పాటు, యూత్ గేమ్స్ లోగో, మస్కట్ వివరాలను ప్రధానికి వివరించారు.



అంతర్జాతీయ క్రీడలకు యువతకు వేదిక

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ యువ క్రీడాకారులకు గొప్ప అవకాశమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆసియా క్రీడలు, ఒలింపిక్స్ వంటి అంతర్జాతీయ పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించే క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ఈ పోటీలు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. 2002లో జాతీయ క్రీడలు, 2007లో ప్రపంచ మిలిటరీ క్రీడలను విజయవంతంగా నిర్వహించిన అనుభవం తెలంగాణకు ఉందని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను కూడా విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

2,400 మందికి పైగా అథ్లెట్ల రాక

డిసెంబరు 11 నుంచి 22 వరకు తెలంగాణలో జరగనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ఎనిమిదో ఎడిషన్‌లో 2,400 మందికి పైగా అథ్లెట్లు పాల్గొననున్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా ప్రతిభావంతులైన యువ క్రీడాకారులు ఈ పోటీల్లో తమ సత్తా చాటనున్నారు. ఈ క్రీడా సంబరాల ద్వారా తెలంగాణకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడంతో పాటు, రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

సొంత ఆదాయమే పంచాయతీల అభివృద్ధికి కీలకం

-మొదటిపేజీ తరువాయి

గ్రామ పంచాయతీలకు గాను 11,025 పంచాయతీల గణాంకాలను పరిగణనలోకి తీసుకుంది. సొంత ఆదాయాన్ని సమకూర్చుకోవడంలో, స్థానిక పన్నుల వాటాను పెంచుకోవడంలో తెలంగాణ పంచాయతీలు సానుకూల పనితీరు కనబరుస్తున్నాయని నివేదిక పేర్కొంది. అయితే ప్రభుత్వ గ్రాంట్లపై ఆధారపడే పరిస్థితిని తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని సూచించింది. దేశవ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు సమకూరుతున్న మొత్తం ఆదాయంలో దాదాపు 90 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే గ్రాంట్ల రూపంలోనే ఉంటోందని నివేదిక వెల్లడించింది. స్థానిక సంస్థలు సొంత ఆదాయ వనరులను విస్తరించుకోవడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించాలని పేర్కొంది.

మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

గ్రామీణ ప్రాంతాల్లో మహిళల యాజమాన్యంలోని సంస్థల వాటా 40 శాతానికి మించి ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఒకటిగా నిలిచిందని నివేదిక తెలిపింది. మహిళా స్వయం సహాయక సంఘాలు, ఆర్థిక సహకారం, మెరుగైన మౌలిక సదుపాయాలు మహిళా పారిశ్రామికవేత్తల ఎదుగుదలకు దోహదపడుతున్నాయని విశ్లేషించింది. ఉపాధి హామీ పథకం నిధుల వినియోగంలోనూ గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొంది.

పట్టణ పంచాయతీలుగా మార్పుపై జాగ్రత్తలు

వేగంగా అభివృద్ధి చెందుతున్న గ్రామ పంచాయతీలను టౌన్ పంచాయతీలు లేదా పట్టణ స్థానిక సంస్థలుగా మార్చే అంశంపైనా ఆర్బీఐ కీలక సూచనలు చేసింది. పట్టణ స్థానిక సంస్థలుగా మారినప్పుడు ఆస్తి పన్ను వంటి ఆదాయ వనరులు పెరిగే అవకాశం ఉన్నప్పటికీ, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, రహదారులు, సిబ్బంది నిర్వహణ వంటి ఖర్చులు కూడా పెరుగుతాయని తెలిపింది. గ్రామీణ పథకాల ద్వారా లభించే ప్రయోజనాలు తగ్గే అవకాశం ఉన్నందున, మార్పునకు ముందు ఆర్థిక, పరిపాలనా సన్నద్ధతను అంచనా వేయాలని సూచించింది.

ఏపీలో 60.4 శాతం.. తెలంగాణలో 53.6 శాతం

గ్రామ పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం కావాలంటే సొంత ఆదాయ వనరులను పెంచుకోవడంతో పాటు పన్నుల వసూళ్ల సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవాలని ఆర్బీఐ సూచించింది. తెలంగాణ గ్రామ పంచాయతీలు సమకూర్చుకుంటున్న సొంత ఆదాయంలో 53.6 శాతం స్థానిక పన్నుల ద్వారా వస్తోందని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ వాటా 60.4 శాతంగా ఉందని పేర్కొంది. రెండు రాష్ట్రాల్లోనూ పంచాయతీల సొంత ఆదాయంలో స్థానిక పన్నులే ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని తెలిపింది.

నిధుల వినియోగంలో పారదర్శకత అవసరం

పంచాయతీల ఆస్తుల వివరాలను డిజిటలైజ్ చేయడం, పన్నుల విధింపు, వసూళ్లలో పారదర్శకత పెంచడం, నిధుల వినియోగంపై జవాబుదారీతనం కల్పించడం కీలకమని ఆర్బీఐ సూచించింది. రాష్ట్ర ఆర్థిక సంఘాలను సకాలంలో ఏర్పాటు చేసి, వాటి సిఫార్సుల మేరకు నిధుల కేటాయింపులు జరగాలని స్పష్టం చేసింది. స్థానిక సంస్థలకు తగిన ఆర్థిక వనరులు, పరిపాలనా వ్యవస్థ అందుబాటులో ఉన్నప్పుడే గ్రామీణాభివృద్ధి లక్ష్యాలను సమర్థంగా సాధించగలమని నివేదిక పేర్కొంది.

తెలంగాణ ఉద్యమంలో చుక్కా రామయ్య సేవలు మరువలేనివి

-మొదటిపేజీ తరువాయి

ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రజా ప్రభుత్వం ఆయన సూచనలు, సలహాలతో ముందుకు సాగుతుందని తెలిపారు.

స్వాతంత్ర్య పోరాటం నుంచి తెలంగాణ ఉద్యమం వరకు..

చుక్కా రామయ్య శతజయంతి తెలంగాణ ప్రజలందరూ గర్వించదగిన రోజని రేవంత్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య పోరాట కాలంలోనూ, తెలంగాణ ఉద్యమ సమయంలోనూ పేదలకు విద్యను అందించేందుకు ఆయన కృషి చేశారని గుర్తుచేశారు. ఐఐటీ విద్యను రాష్ట్రంలోని విద్యార్థులకు పరిచయం చేయడంతో పాటు, విద్య ద్వారా సామాజిక పరివర్తనకు కృషి చేశారని ప్రశంసించారు. విద్యావేత్తగా, శాసనమండలి సభ్యుడిగా సమాజంపై తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు.

'మన చుక్కా రామయ్య వందేళ్ల పండుగ' పుస్తకావిష్కరణ

చుక్కా రామయ్య శతజయంతిని పురస్కరించుకుని 'మన చుక్కా రామయ్య వందేళ్ల పండుగ' పుస్తకాన్ని ప్రముఖులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈనాడు ఎడిటర్ ఎం. నాగేశ్వరరావు మాట్లాడుతూ.. చుక్కా రామయ్యతో తనకు దాదాపు 30 ఏళ్లుగా ఆత్మీయ అనుబంధం ఉందని తెలిపారు. ఈనాడు జర్నలిజం స్కూల్‌లో ప్రిన్సిపల్‌గా పనిచేసిన సమయంలో సుమారు 10--12 ఏళ్లపాటు ప్రతి సంవత్సరం యువ జర్నలిస్టులు రామయ్య మాస్టారుతో ఒక రోజంతా గడిపేవారని గుర్తుచేశారు.

చుక్కా రామయ్య ఎంతో స్వచ్ఛమైన వ్యక్తిత్వం కలిగిన విద్యావేత్త అని కొనియాడారు. ఆయన జీవిత విశేషాలు, సేవలను తెలిపే ఈ పుస్తకాన్ని కేవలం సావనీరుగా పరిమితం చేయకుండా, ప్రత్యేక కార్యక్రమం ద్వారా తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి ఉపాధ్యాయుడికి అందించాలని ఆకాంక్షించారు. ఆయన వద్ద శిక్షణ పొంది ఐఐటీల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు సుమారు 1,500 మంది ఉన్నారని తెలిపారు.

పలువురు ప్రముఖుల శుభాకాంక్షలు

చుక్కా రామయ్య శతజయంతి వేడుకల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్సీ కోదండరాం, హరియాణ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, విద్యారంగానికి అందించిన సేవలను కొనియాడారు.

తెలంగాణలో భూముల రీసర్వేపై కొత్త మార్గదర్శకాలు

-మొదటిపేజీ తరువాయి

తుది రికార్డుల ఖరారు కోసం ఆరు దశల్లో సర్వే ప్రక్రియను చేపట్టాలని ఆదేశించారు. సర్వేకు ముందస్తు ఏర్పాట్లు చేయడం, కొలతలు పూర్తయిన వెంటనే రైతులకు విస్తీర్ణం తెలియజేయడం, తహసీల్దార్ స్థాయిలో రికార్డుల పరిశీలన, గ్రామస్థాయి క్యాంపుల నిర్వహణ, భూ వివాదాల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం వంటి అంశాలకు మార్గదర్శకాల్లో ప్రాధాన్యత ఇచ్చారు.

నాలుగు రోజుల ముందే నోటీసులు

భూముల సర్వే నిర్వహించడానికి కనీసం నాలుగు రోజుల ముందే రైతులకు నోటీసులు జారీ చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. సర్వేకు రెండు రోజుల ముందుగా పట్టాదారులకు సర్వేకు సంబంధించిన ఫ్లాగ్స్ అందించాలని సూచించింది. సర్వే పూర్తయిన వెంటనే కొలిచిన భూమి విస్తీర్ణాన్ని రైతులకు తెలియజేయాలని ఆదేశించింది. పహాణీలో నమోదైన విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో కొలిచిన విస్తీర్ణానికి తేడా ఉంటే ఆ విషయాన్ని వెంటనే పట్టాదారుల దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొంది. భూ రికార్డుల్లో తేడాలు ఉన్నట్లయితే వాటికి గల కారణాలను ఫీల్డ్ రిజిస్టర్‌లో స్పష్టంగా నమోదు చేయాలని అధికారులకు సూచించింది. తహసీల్దార్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి క్యాంపులు నిర్వహించిన అనంతరం మూడు, నాలుగు రోజుల్లో సంబంధిత కేసులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. గ్రామ పెద్దలు, బాధిత రైతులు, పక్క భూముల పట్టాదారులతో చర్చించి వివాదాలను పరిష్కరించేందుకు ప్రయత్నించాలని పేర్కొంది.

ఆర్డీవో, అదనపు కలెక్టర్ల క్షేత్రస్థాయి తనిఖీలు

ఉమ్మడి భూముల విభజనకు సంబంధించి పరస్పర అంగీకారం, చట్టబద్ధత ఉన్నప్పుడు మాత్రమే ప్రోత్సహించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. సెక్షన్ 9(2) నోటీసుల అనంతరం అప్పీల్ దశలో అదనపు కలెక్టర్, ఆర్డీవోలు క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని సూచించింది.

అప్పీళ్ల పరిష్కారం తర్వాతే తుది గెజిట్

అప్పీళ్లు, అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాతే సెక్షన్ 13 కింద తుది గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలని సీసీఎల్ఏ ఆదేశించారు. గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన తర్వాతే భూభారతి ఆర్ఓఆర్ (రికార్డ్స్ ఆఫ్ రైట్స్) రికార్డుల్లో సవరణలు చేపట్టాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ జిల్లా మినహా మిగిలిన అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు ఈ మార్గదర్శకాలను తప్పనిసరిగా అమలు చేయాలని లోకేశ్ కుమార్ ఆదేశించారు.

బిజినెస్

దిగ్గజ సంస్థలకు సైబర్ సెగ..

వీసా, మాస్టర్‌కార్డ్ కస్టమర్ల డేటా లీక్

వీసా, మాస్టర్‌కార్డ్, జేపీ మోర్గాన్ కస్టమర్ల డేటాపై సైబర్ దాడి

థర్డ్-పార్టీ సర్వీస్ ప్రొవైడర్ల నుంచే వివరాలు లీక్ అయినట్లు వెల్లడి

కార్డు నంబర్లు కాకుండా ఈమెయిళ్లు, పేర్లు వంటివి మాత్రమే బహిర్గతం

'అ0అ' అనే హ్యాకర్ల ముఠా పనేనని వెల్లడి, ఆన్‌లైన్‌లో డేటా విడుదల

ఈ వివరాలతో ఫిషింగ్ దాడులు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరిక



ప్రపంచ ప్రఖ్యాత ఆర్థిక సేవల సంస్థలు వీసా, మాస్టర్‌కార్డ్, జేపీ మోర్గాన్ చేజ్‌కు సైబర్ దాడి సెగ తగిలింది. తమ కస్టమర్లకు సంబంధించిన కొంత సమాచారం బయటకు పొక్కినట్లు ఈ సంస్థలు ధ్రువీకరించాయి. అయితే, ఈ దాడి తమ సొంత సిస్టమ్స్‌పై జరగలేదని, తమకు సేవలు అందించే థర్డ్-పార్టీ సంస్థలే లక్ష్యంగా జరిగిందని స్పష్టం చేశాయి. ఈ ఘటనల వల్ల తమ కోర్ పేమెంట్ నెట్‌వర్క్‌లకు గానీ, చెల్లింపుల వ్యవస్థలకు గానీ ఎలాంటి ముప్పు వాటిల్లలేదని భరోసా ఇచ్చాయి. 'అ0అ' అనే రాన్సమ్‌వేర్, దోపిడీ ముఠా ఈ సైబర్ దాడులకు బాధ్యత వహించింది. డబ్బులు చెల్లించేందుకు తాము విధించిన గడువు ముగియడంతో నిన్న కస్టమర్ల డేటాను ఆన్‌లైన్‌లో విడుదల చేసినట్లు ఈ గ్రూప్ ప్రకటించింది. లీకైన డేటాలో కస్టమర్ల కార్డు నంబర్లు, లావాదేవీల వివరాలు వంటి అత్యంత కీలకమైన సమాచారం లేదని, కేవలం ఈమెయిల్ చిరునామాలు, పేర్లు, మార్కెటింగ్ లేదా లాయల్టీ ప్రోగ్రామ్‌లకు సంబంధించిన రికార్డులు మాత్రమే ఉన్నాయని తెలిసింది. ఆసియా-పసిఫిక్ రీజియన్‌లోని తమ థర్డ్-పార్టీ సర్వీస్ ప్రొవైడర్‌పై ఈ దాడి జరిగిందని వీసా పేర్కొంది. ప్రీమియం డైనింగ్, లాయల్టీ ప్రోగ్రామ్‌లకు సంబంధించిన వేలాది మంది కార్డుదారుల వివరాలు ఇందులో ఉన్నట్లు సమాచారం. తమ పేమెంట్ సిస్టమ్స్‌కు ఎలాంటి నష్టం వాటిల్లలేదని, కార్డు వివరాలు సురక్షితంగా ఉన్నాయని వీసా తెలిపింది. అదేవిధంగా ఒక నిర్దిష్ట బెనిఫిట్ ప్రోగ్రామ్‌లో ఉన్న కొద్దిమంది కస్టమర్ల ఈమెయిల్ వివరాలు మాత్రమే లీక్ అయ్యాయని, పేమెంట్ నెట్‌వర్క్‌పై దీని ప్రభావం లేదని మాస్టర్‌కార్డ్ వివరించింది. తమ బయటి వెండర్లపై దాడి జరిగిందని, కస్టమర్ల పేర్లు, ఈమెయిల్స్ వంటి మార్కెటింగ్ డేటా హ్యాకర్ల చేతికి చిక్కినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని జేపీ మోర్గాన్ చేజ్ వెల్లడించింది. కార్డు నంబర్లు లీక్ కాకపోయినప్పటికీ, బహిర్గతమైన ఈమెయిల్స్, పేర్లతో కస్టమర్లను లక్ష్యంగా చేసుకుని మోసపూరిత 'ఫిషింగ్' దాడులు జరిగే ప్రమాదం ఉందని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూడు సంస్థలు దర్యాప్తు కొనసాగిస్తుండగా, ప్రభావితమైన కస్టమర్లకు అవసరమైన మద్దతు అందిస్తామని హామీ ఇచ్చాయి.

టాటా గ్రూప్‌లో అధికార పోరు..

లిస్టింగ్‌పై చర్చకు సిద్ధమైన అతిపెద్ద వాటాదారు

టాటా సన్స్ పబ్లిక్ లిస్టింగ్‌పై గ్రూప్‌లో తీవ్రమైన విభేదాలు

నేడు టాటా ట్రస్టుల సమావేశం, వచ్చే వారం టాటా సన్స్ బోర్డు భేటీ

లిస్టింగ్‌ను వ్యతిరేకిస్తున్న ట్రస్టుల ఛైర్మన్ నోయెల్ టాటా, మద్దతిస్తున్న బోర్డు సభ్యులు

ఛైర్మన్ చంద్రశేఖరన్ పదవీకాల పొడిగింపుపైనా రాజుకున్న వివాదం

ఆర్బీఐ నిబంధనల ప్రకారం లిస్టింగ్ తప్పనిసరి కావడంతో ముదిరిన సంక్షోభం



దేశంలోని అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యాల్లో ఒకటైన టాటా గ్రూప్‌లో అంతర్గత వివాదం తీవ్ర రూపం దాల్చింది. హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌ను పబ్లిక్ లిస్టింగ్ చేయాలా వద్దా అనే అంశంపై గ్రూప్‌లో భిన్నాభిప్రాయాలు భగ్గుమన్నాయి. ఈ పరిణామాల మధ్య, టాటా గ్రూప్‌లో కీలకమైన రెండు వారాలు మొదలయ్యాయి. శుక్రవారం నాడు టాటా ట్రస్టుల బోర్డు సమావేశం జరగనుండగా, వచ్చే వారం టాటా సన్స్ బోర్డు భేటీ కానుంది. ఈ సమావేశాల ఫలితాలు గ్రూప్ భవిష్యత్తును నిర్దేశించనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ వివాదానికి ప్రధాన కారణం ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయమే. టాటా సన్స్‌ను 'అప్పర్ లేయర్' నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీగా (ఎన్‌బీఎఫ్‌సీ) వర్గీకరించడంతో నిబంధనల ప్రకారం కంపెనీని స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ చేయడం తప్పనిసరి అయింది. అయితే, టాటా సన్స్‌లో 66% వాటాతో మెజారిటీ వాటాదారుగా ఉన్న టాటా ట్రస్టుల ఛైర్మన్ నోయెల్ టాటా, ఈ లిస్టింగ్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. లిస్టింగ్ వల్ల గ్రూప్ నియంత్రణను కోల్పోవడమే కాకుండా, లాభార్జనే ధ్యేయంగా మారి, దాతృత్వం అనే 'టాటా వే' దెబ్బతింటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్, ఇతర బోర్డు సభ్యులు మాత్రం ఆర్బీఐ నిబంధనలను పాటించాల్సిందేనని, లిస్టింగ్ ద్వారా కంపెనీలో పారదర్శకత పెరుగుతుందని వాదిస్తున్నారు. గత సెప్టెంబర్‌లో జరిగిన టాటా సన్స్ బోర్డు సమావేశంలో ఈ విభేదాలు తొలిసారి బయటపడ్డాయి. లిస్టింగ్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలనే ప్రతిపాదనను, చంద్రశేఖరన్ పదవీకాలాన్ని మరో ఐదేళ్లు పొడిగించాలనే నిర్ణయాన్ని నోయెల్ టాటా వ్యతిరేకించినప్పటికీ, బోర్డు ఆయన అభ్యంతరాలను తోసిపుచ్చింది. అప్పటి నుంచి ఈ వివాదం బోర్డు గదుల నుంచి ట్రస్టుల స్థాయికి పాకింది. ట్రస్టుల్లోని సభ్యులైన వేణు శ్రీనివాసన్, విజయ్ సింగ్ వంటి వారు పాలనాపరమైన అంశాలపై నోయెల్ టాటాను ప్రశ్నిస్తూ, లిస్టింగ్‌కు మద్దతు పలుకుతున్నారు. మరోవైపు, నోయెల్ సవతి సోదరుడైన జిమ్మీ టాటా కూడా చంద్రశేఖరన్ నియామకాన్ని, లిస్టింగ్‌ను సమర్థించడం గమనార్హం. ఈ నేపథ్యంలో నేడు జరగనున్న టాటా ట్రస్టుల సమావేశం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో ఆర్బీఐ నిబంధనలు, మహారాష్ట్ర ఛారిటీ కమిషనర్ విధించిన ఆంక్షలు, దాతృత్వ కార్యక్రమాల బడ్జెట్లపై చర్చించే అవకాశం ఉంది. అయితే, ఎలాంటి ఓటింగ్ జరగకపోవచ్చని, కేవలం ఇరు వర్గాలు తమ వాదనలను వినిపించుకునే వేదికగా ఇది మారుతుందని సమాచారం. లిస్టింగ్‌ను నివారించేందుకు నోయెల్ టాటా రెండు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. మొదటిది.. టాటా ఎలక్ట్రానిక్స్, టాటా కన్సల్టింగ్ ఇంజనీర్స్‌ను టాటా సన్స్‌లో విలీనం చేసి, దానిని కేవలం హోల్డింగ్ కంపెనీగా కాకుండా "హోల్డింగ్-ఆపరేటింగ్ కంపెనీ"గా మార్చడం. దీనివల్ల లిస్టింగ్ నిబంధనల నుంచి మినహాయింపు లభించే అవకాశం ఉంది. రెండవది.. మైనారిటీ వాటాదారులైన షాపూర్‌జీ పల్లోంజీ గ్రూప్ తమ వాటాను దశలవారీగా విక్రయించేందుకు అనుమతించడం. అయితే, ఈ ప్రతిపాదనలకు బోర్డు, ఆర్బీఐ ఆమోదం తప్పనిసరి. ఈ అంతర్గత పోరు కారణంగా 185 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించే టాటా గ్రూప్‌లోని కొన్ని కీలక వ్యాపార కార్యకలాపాలు స్తంభించిపోయాయి. ఛారిటీ కమిషనర్ ఆంక్షలతో వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం) నిర్వహణ, డివిడెండ్ల చెల్లింపు వంటివి కూడా సంక్లిష్టంగా మారాయి. రాబోయే సమావేశాల్లో ఈ ప్రతిష్టంభనకు తెరపడుతుందో లేదోనని కార్పొరేట్ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

భారీ లాభాలతో ముగిసిన మార్కెట్లు..

25,800 దాటిన నిఫ్టీ



బ్యాంకింగ్, ఫైనాన్షియల్ షేర్లలో వెల్లువెత్తిన కొనుగోళ్ల మద్దతుతో దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాలతో ముగిశాయి. సెన్సెక్స్ ఏకంగా 897.96 పాయింట్లు (1.08 శాతం) ఎగబాకి 83,919.71 వద్ద స్థిరపడగా, నిఫ్టీ 286.30 పాయింట్లు (1.12 శాతం) పెరిగి కీలకమైన 25,800 మైలురాయిని అధిగమించి 25,800.60 వద్ద ముగిసింది. ప్రధానంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 3.47 శాతం లాభపడి మార్కెట్ ర్యాలీకి నాయకత్వం వహించింది. కోటక్ మహీంద్రా బ్యాంక్ 2.59 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్ 2.16 శాతం, యాక్సిస్ బ్యాంక్ 2.12 శాతం చొప్పున రాణించాయి. దీంతో నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ సూచీ 3.01 శాతం, నిఫ్టీ బ్యాంక్ 2.49 శాతం లాభపడ్డాయి. బజాజ్ ఫైనాన్స్, మారుతీ సుజుకీ, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు కూడా సూచీల జోరుకు తోడయ్యాయి. మరోవైపు టైటాన్ (1.71 శాతం), టాటా స్టీల్ (1.69 శాతం), ఎన్‌టీపీసీ, హెచ్‌యూఎల్ షేర్లు నష్టాలతో ముగిశాయి. ప్రపంచ మార్కెట్ల బలహీన సంకేతాలు ఉన్నప్పటికీ, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల (ఎఫ్ఐఐ) నిధుల ప్రవాహం, రూపాయి విలువ బలోపేతం కావడం, అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గడం మార్కెట్లకు కలిసొచ్చాయి. నవంబరు నెలలోనే ఎఫ్ఐఐలు ఏకంగా 12 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులను భారత ఈక్విటీలలోకి తీసుకొచ్చారు.

స్పోర్ట్స్

ముగిసిన రెండో రోజు ఆట..
యశస్వి, కేఎల్ హాఫ్ సెంచరీలు.. భారత్ 159/1

ఇంటర్నెట్ డెస్క్: వెలింగ్టన్ వేదికగా జరుగుతోన్న తొలి టెస్టు రెండో రోజు ఆట ముగిసింది. కివీస్ బౌలింగ్‌కు భారత బ్యాటర్లు గట్టిగానే సమాధానం ఇస్తున్నారు. ఆట ముగిసే సమయానికి టీమ్ఇండియా 39 ఓవర్లలో వికెట్ నష్టానికి 159 పరుగులు చేసింది. క్రీజ్‌లో కేఎల్ రాహుల్ (52లి), దేవదత్ పడిక్కల్ (16లి) ఉన్నారు. అంతకుముందు యశస్వి జైస్వాల్ (85) కూడా అర్ధ శతకంతో జట్టుకు మంచి పునాది వేశాడు. కివీస్ బౌలర్ మ్యాట్ హెన్రీ ఒక వికెట్ పడగొట్టాడు. దీంతో భారత్ ఇంకా 209 పరుగుల వెనుకంజలో ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 368 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

సేనా దేశాల (సౌతాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా)పై ఓపెనర్‌గా వచ్చి 50+ స్కోర్లు చేసిన తొలి భారత ఆటగాడిగా కేఎల్ రాహుల్ నిలిచాడు. ఆసియాలో ఆరో బ్యాటర్. ఈ మ్యాచ్‌లో అతడు హాఫ్ సెంచరీ సాధించాడు. కివీస్‌పై అతడికిదే తొలి అర్ధ శతకం కావడం గమనార్హం.

న్యూజిలాండ్‌పై తొలి వికెట్‌కు యశస్వి - కేఎల్ రాహుల్ 130 పరుగులు జోడించారు. ఇది రెండో అత్యధిక భాగస్వామ్యం. కివీస్ గడ్డపై 32 ఏళ్ల తర్వాత ఓపెనింగ్‌లో శతకం పార్టనర్‌షిప్ వచ్చింది.

కివీస్ గడ్డపై 2016 తర్వాత ఆతిథ్య జట్టు ఓపెనర్లు హాఫ్ సెంచరీలు చేయడం ఇదే తొలిసారి.

టీ బ్రేక్ తర్వాత.. మూడో సెషన్‌లో కివీస్ బౌలర్లు ఆరు నోబాల్స్ విసిరారు. 2009లో నుంచి ఒక సెషన్‌లో అత్యధిక నోబాల్స్ వేయడం ఇది రెండోసారి. గతేడాది ఇంగ్లాండ్‌పైనా సరిగ్గా ఆరు వేశారు.

న్యూజిలాండ్‌తో తొలి టెస్టులో టీమ్ఇండియా ఓపెనర్ కేఎల్ రాహుల్ (50లి) హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. 99 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేశాడు. కెరీర్‌లో అతడికిది 22వ హాఫ్ సెంచరీ. యశస్వి జైస్వాల్ ఔటైన తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన దేవదత్ పడిక్కల్ (5లి)తో కలిసి కేఎల్ నెమ్మదిగా ఆడుతున్నాడు. మ్యాట్ హెన్రీ, జేమీసన్ కట్టుదిట్టంగా బంతులేయడంతో భారత బ్యాటర్లు ఆచితూచి ఆడారు. ప్రస్తుతం టీమ్ఇండియా స్కోరు 34 ఓవర్లకు 143/1. కివీస్ కంటే భారత్ ఇంకా 225 పరుగులు వెనుకబడి ఉంది.

భారత్ తొలి వికెట్‌ను కోల్పోయింది. యశస్వి జైస్వాల్ (85: 89 బంతుల్లో 16 ఫోర్లు) పెవిలియన్‌కు చేరాడు. మ్యాట్ హెన్రీ బౌలింగ్‌లో (27.5వ ఓవర్) వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చాడు. తొలుత అంపైర్ నాటౌట్ ఇవ్వగా.. కివీస్ డీఆర్ఎస్ తీసుకుంది. సమీక్షలో బ్యాట్‌ను బంతి తాకినట్లు తేలడంతో యశస్వి నిరాశగా డగౌట్ బాట పట్టాడు. దీంతో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. ప్రస్తుతం భారత్ 28 ఓవర్లకు 130/1 స్కోరు చేసింది. క్రీజ్‌లో కేఎల్ రాహుల్ (42లి), దేవదత్ పడిక్కల్ ఉన్నారు. టీమ్ఇండియా ఇంకా 238 పరుగులు వెనుకబడి ఉంది. కివీస్ తొలి ఇన్నింగ్స్‌లో 368 రన్స్ చేసిన సంగతి తెలిసిందే.



యశస్వి హాఫ్ సెంచరీ

యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ హాఫ్ సెంచరీ సాధించాడు. 66 బంతుల్లో అర్ధ శతకం నమోదు చేశాడు. జాకబ్ డఫీ (22.1వ ఓవర్) బంతిని స్ట్రెయిట్ డ్రైవ్‌తో ఫోర్‌గా మలిచి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ ఓవర్‌లో మూడు ఫోర్లను కొట్టాడు. ఆరంభంలో ఆచితూచి ఆడిన అతడు బ్యాట్‌ను ఝుళిపించాడు. ప్రస్తుతం టీమ్ఇండియా స్కోరు 23 ఓవర్లకు 97/0. క్రీజ్‌లో యశస్వి (58లి), కేఎల్ రాహుల్ (36లి) ఉన్నారు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో కివీస్ 368 పరుగులు చేసింది.

భారత ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (28లి), కేఎల్ రాహుల్ (25లి) శుభారంభం అందించారు. తొలి వికెట్‌కు అర్ధ శతక భాగస్వామ్యం నిర్మించారు. కివీస్ పేస్‌ను సమర్థంగా అడ్డుకుంటూ పరుగులు రాబడుతున్నారు. ప్రస్తుతం భారత్ స్కోరు 15 ఓవర్లకు 53/0.

వెలింగ్టన్ వేదికగా జరుగుతోన్న తొలి టెస్టులో భారత్ మొదటి ఇన్నింగ్స్‌ను మొదలుపెట్టింది. రెండో రోజు టీ బ్రేక్ సమయానికి వికెట్ నష్టపోకుండా 8 ఓవర్లలో 16 పరుగులు చేసింది. క్రీజ్‌లో యశస్వి జైస్వాల్ (11లి), కేఎల్ రాహుల్ (5లి) ఉన్నారు. పిచ్ నుంచి పేసర్లకు కాస్త సహకారం లభించడంతో కివీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. టీమ్ఇండియా ఓపెనర్లు మాత్రం ఎలాంటి రిస్క్ తీసుకోకుండా నిలకడగా ఆడుతున్నారు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 368 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే.

స్పోర్ట్స్

పంజాబ్ కింగ్స్‌లోకి హార్దిక్ పాండ్యా ఎంట్రీ..

అసలు వ్యూహం బయటపెట్టిన రికీ పాంటింగ్!

భారీ ట్రేడ్ ద్వారా హార్దిక్ పాండ్యాను సొంతం చేసుకున్న పంజాబ్ కింగ్స్

హార్దిక్‌కు బదులుగా పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను బదిలీ చేసిన పంజాబ్ ఫ్రాంచైజీ

హార్దిక్ చేరికతో జట్టు సమతూకంగా మారిందన్న పంజాబ్ కోచ్ రికీ పాంటింగ్

అవసరమైన అన్ని స్థానాలను పటిష్ఠం చేసుకున్నామని వ్యాఖ్య



ఐపీఎల్ 2027 కోసం 19 మందిని రీటైన్ చేసుకుని, ఆరుగురిని రిలీజ్ చేసిన పంజాబ్ భారత స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా రాకతో ఐపీఎల్ 2027 సీజన్ కోసం పంజాబ్ కింగ్స్ జట్టు సమతూకంగా మారిందని ఆ జట్టు ప్రధాన కోచ్ రికీ పాంటింగ్ అభిప్రాయపడ్డాడు. వేలానికి ముందే ఎడమచేతి వాటం పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను ఇచ్చి, భారీ ట్రేడింగ్ ద్వారా హార్దిక్‌ను పంజాబ్ తమ గూటికి చేర్చుకుంది. పేస్, స్పిన్ విభాగాల్లో నాణ్యమైన ఆల్‌రౌండర్ల బలం తమకు కలిసొచ్చే అంశమని పాంటింగ్ తెలిపాడు. రాబోయే సీజన్ కోసం తాము కేవలం ఆరుగురు ఆటగాళ్లను మాత్రమే విడుదల చేసి, 19 మందిని రీటైన్ చేసుకున్నట్లు పాంటింగ్ వెల్లడించాడు. "హార్దిక్ రాకతో పాటు ఇప్పటికే జట్టులో ఉన్న మార్కో జాన్సెన్, మార్కస్ స్టోయినిస్, అజ్మతుల్లా, శశాంక్, సూర్యాంశ్ షెడ్గే, కూపర్ కానోలీ వంటి ఆల్‌రౌండర్లు ఉన్నారు. ఫాస్ట్ బౌలింగ్, స్పిన్ బౌలింగ్ విభాగాల్లో అవసరమైన అన్ని స్థానాలను భర్తీ చేసుకున్నాం. డిసెంబరు 16న గోవాలో జరిగే వేలంలో మా ప్రధాన లక్ష్యం తుది జట్టును మరింత పటిష్ఠం చేసుకోవడమే. ఆ తర్వాత భవిష్యత్తు కోసం ప్రతిభావంతులైన యువ భారత ఆటగాళ్లను ఎంపిక చేయడంపై దృష్టి పెడతాం" అని పాంటింగ్ తెలిపాడు. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్ నుంచి వెటరన్ పేసర్ మహమ్మద్ షమీని రాజస్థాన్ రాయల్స్ ట్రేడ్ ద్వారా దక్కించుకుంది. సంజూ శాంసన్ జట్టును వీడిన తర్వాత ఏర్పడిన లోటును భర్తీ చేసేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నామని రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ కుమార్ సంగక్కర చెప్పాడు. ఇప్పటికే రవీంద్ర జడేజా, సామ్ కరన్, డొనొవన్ ఫెరీరా వంటి ఆటగాళ్లను ట్రేడ్ ద్వారా తీసుకున్నామని, జట్టు ప్రధాన బలం అలాగే ఉందని ఆయన పేర్కొన్నాడు. ఇక వెస్టిండీస్ హిట్టర్ షిమ్రాన్ హెట్‌మయర్ భిన్నమైన బ్యాటింగ్ స్థానాన్ని కోరుకోవడంతో పాటు, వేలంలో పర్స్ వాల్యూ పెంచుకునేందుకే అతడిని విడుదల చేయాల్సి వచ్చిందని సంగక్కర వివరించాడు.



మెగాస్టార్ విశ్వంభర.. అదొక్కటే బ్యాలెన్స్..!

మెగాస్టార్ ఫ్యాన్స్ ఎన్నో రోజులుగా ఎదురు చూస్తోన్న చిత్రాల్లో విశ్వంభర ఒకటి. ఇప్పటికే రిలీజ్ కావాల్సినా ఈ సినిమా పలు కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. ఇప్పటికీ ఈ సినిమా రిలీజ్ తేదీని ఇంకా ప్రకటించలేదు మేకర్స్. ఈ చిత్రానికి బింబిసార ఫేమ్ వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నారు. మరోవైపు మెగాస్టార్ అభిమానులు కాకా మూవీ కోసం వెయిట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే విశ్వంభరకు సంబంధించి క్రేజీ టాక్ వినిపిస్తోంది. ఎట్టకేలకు ఈ సినిమా మళ్లీ ట్రాక్‌లోకి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సినిమా ట్రైలర్ కట్ సహా డబ్బింగ్ వర్క్ శరవేగంగా జరుగుతోందని లేటెస్ట్ టాక్. ఇప్పటికే ట్రైలర్ కూడా సిద్ధమైనట్లు సమాచారం. మరోవైపు డబ్బింగ్ పనులు సైతం త్వరగా పూర్తి చేయాలని మేకర్స్ టార్గెట్‌గా పెట్టుకున్నారట. ఇదంతా చూస్తుంటే విశ్వంభర మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుందని అర్థమవుతోంది. అయితే ఈ మూవీ రిలీజ్ తేదీని రివీల్ చేయాల్సి ఉంది. దీనిపై కూడా త్వరలోనే క్లారిటీ వచ్చేలా కనిపిస్తోంది. ఇదంతా చూస్తుంటే విశ్వంభరకు లైన్ క్లియర్ అయినట్లేనని మెగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇక రిలీజ్ తేదీనిఎప్పుడు రివీల్ చేస్తారో తెలియాల్సి ఉంది. కాగా.. ఈ చిత్రంలో త్రిష, ఆషిక రంగనాథ్ హీరోయిన్స్‌గా నటించారు. ఈ మూవీకి కీరవాణి, గౌర హరి సంగీతమదించగా.. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో నిర్మించారు.

అది నాన్న-కూతురు బంధం..

మిస్కిన్ వివాదంపై స్పందించిన కీర్తి సురేష్!



చెన్నైలో జరిగిన 'సత్యవాన్ సావిత్రి' చిత్ర ప్రెస్ కాన్ఫరెన్స్‌లో దర్శకుడు మిస్కిన్ తనను ప్రశంసిస్తూ తొడ భాగం వైపు స్వల్పంగా తాకిన వీడియో వైరల్ అయిన నేపథ్యంలో నటి కీర్తి సురేష్ సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించారు. ఈ వీడియోపై నెట్టింట పలువురు భిన్నంగా వ్యాఖ్యానించగా, ఒక యూజర్ ఆమె అసౌకర్యంగా ఉన్నట్లు కనిపించారని పేర్కొంటూ, సినిమాల్లో సన్నివేశాల కోసం తాకినప్పుడు బయట అలాంటి వాటికి ఎందుకు అంగీకరించరని ప్రశ్నించారు. దీనిపై సోషల్ మీడియా వేదికగా కీర్తి సురేష్ స్పందిస్తూ, తన ముఖంలో అసౌకర్యం ఎక్కడ కనిపించిందని ప్రశ్నించారు. తమ మధ్య తండ్రీకూతుళ్ల తరహా బంధం ఉందని తాము చెప్పిన మాటలు వినిపించలేదా అని నిలదీశారు. ఒకవేళ తాను అసౌకర్యంగా ఉన్నా, సినిమాల్లో తాకుతారు కాబట్టి బయట కూడా అలాగే ఉండాలని చెప్పడం సరికాదని హితవు పలికారు. కొన్ని విషయాలను సరిగ్గా అర్థం చేసుకోవాలని ఆ నెటిజన్‌కి చురకలంటించారు. కీర్తి సురేష్ స్పందన తర్వాత ఆ నెటిజన్ తన పోస్ట్‌ను తొలగించి, తనకు ఎలాంటి చెడు ఉద్దేశం లేదని క్షమాపణ కోరారు. మరోవైపు, ఈ వ్యవహారంలో ఎలాంటి అసౌకర్యం గానీ, దురుద్దేశం గానీ లేదని కీర్తి స్పష్టం చేశారని మరికొందరు నెటిజన్లు కూడా పేర్కొన్నారు.

బాక్సాఫీస్ వద్ద 'ఈఎన్ఈ రిపీట్' దూకుడు..

తొలి రోజే రూ.15 కోట్ల వసూళ్లు!

తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో వచ్చిన 'ఈఎన్ఈ రిపీట్' బాక్సాఫీస్ దగ్గర తొలి రోజే మంచి వసూళ్లను రాబట్టింది. 2018లో వచ్చి కల్ట్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న ఈ నగరానికి ఏమైంది సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం, మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.15.27 కోట్లకు పైగా వసూళ్లు సాధించిందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అంతేకాకుండా, తొలి రోజే పార్ట్-1 లైఫ్‌టైమ్ కలెక్షన్లను దాటేసిందని చిత్రబృందం తెలిపింది. తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో వివేక్ సాగర్ సంగీతంతో వచ్చిన ఈ సినిమాను ఎస్ ఒరిజినల్స్, రూట్ నోడ్ సినిమా సంస్థలు నిర్మించాయి. విశ్వక్ సేన్, అభినవ్ గోమటం, శ్రీనాథ్ మాగంటి, వెంకటేష్ కాకుమాను, అనీషా అంబ్రోస్, శివాత్మిక రాజశేఖర్ ఈ గ్యాంగ్‌తో కలిసి మరోసారి సందడి చేశారు. మరోవైపు ఈ సినిమా పార్ట్1కి ఉన్న క్రేజ్ వలన ఓవర్సీస్‌లో కూడా దూసుకుపోతుంది.



తల్లిదండ్రులైన సమంత - రాజ్ నిడిమోరు..

కొడుకుకు 'దేవ్ నిడిమోరు' అని నామకరణం!



టాలీవుడ్ నటి సమంత రూత్ ప్రభు, రాజ్ నిడిమోరు తల్లిదండ్రులయ్యారు. ఈ జంటకు పండంటి మగబిడ్డ జన్మించగా, తమ చిన్నారికి 'దేవ్ నిడిమోరు' అని పేరు పెట్టినట్లు తెలుస్తోంది. ఇంటికి కొత్త సభ్యుడి రాకతో ఇరు కుటుంబాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సంతోషకర విషయాన్ని పంచుకుంటూ సమంత సోషల్ మీడియాలో ఒక ఎమోషనల్ ఫోటోను పోస్ట్ చేసింది. తమ ముద్దుల కొడుకు చిట్టి వేళ్లను పట్టుకుని ఉన్న ఆ చిత్రం నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఇక తల్లిదండ్రులుగా కొత్త బాధ్యతల్లోకి అడుగుపెట్టిన సమంత, రాజ్ నిడిమోరులకు సినీ పరిశ్రమలోని సహచరులు, స్నేహితులు, అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు. చిన్నారి దేవ్ నిడిమోరుకు ఆయురారోగ్యాలు, సకల సంతోషాలు కలగాలంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512